నవతెలంగాణ
వరంగల్
1
శనివారం ఫిబ్రవరి 15, 2025

సొసైటీ పదవీకాలం పొడగింపు

ధన్యవాదాలు తెలిపిన టెస్కాబ్ చైర్మన్

నవతెలంగాణ-వర్ధన్నపేట



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌తో పాటు జిల్లా సహకార సంఘం డిస్కబ్ పదవీకాలం ప్రభుత్వం ఆరు నెలలు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో టెస్కాబ్ చైర్మన్ ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మన్ మార్నింగ్ రవీందర్రావుతో పాటు పలువురు రాష్ట్ర జిల్లా స్థాయి చైర్మన్లు పేట సొసైటీ చైర్మన్ కౌడాకాని రాజేష్ ఖన్నా పలువురు చైర్మన్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. రైతులకు తక్కువ వడ్డీకే రుణాలు అందించరుతో పాటు మహిళలకు వివిధ వ్యాపార వర్గాలకు అనేక సేవలు అందిస్తున్న సొసైటీలను అభివృద్ధి దిశలో ముందంజలో ఉంచిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సొసైటీల పదవీకాలం పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆరు నెలల పాటు తొలగించినట్లు ఉత్తర్వులు జారీ చేసింది.కార్యక్రమంలో వర్ధన్నపేట పిఏసిఎస్ చైర్మన్ రాజేష్ ఖన్నా, పాలక వర్గం సభ్యులు పాల్గొన్నారు.

ఈ పాపం ఎవరిది..?



బలైంది మార్కెటింగ్ అధికారులు..
వ్యవసాయ, మార్కెటింగ్, సిసిఐ అధికారులతో మిల్లర్ల కుమ్మక్కు
ప్రజాధనానికి తూట్లు..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

మార్కెట్‌లలో పత్తి కొనుగోళ్లలో తాత్కాలిక రిజిస్ట్రేషన్‌ల పేరిట జరిగిన అవకతవకలతో ప్రజాధనానికి అధికారులు తూట్లు పొడిచారు. వరంగల్ మార్కెటింగ్ రీజియన్ వ్యాప్తంగా ఈ గోల్‌మాల్ జరిగింది. మార్కెట్‌లకు చేరిన పత్తిని కొనుగోలు చేయడానికి సిసిఐ అధికారులు కొర్రీలు పెడతుండడంతో రైతులు తక్కువ ధరలకు ప్రైవేటు వ్యాపారులకు విక్రయిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో క్షేత్రస్థాయిలో వ్యవసాయ విస్తీర్ణాధికారులు పత్తి తీసుకొచ్చిన రైతు ఎంత విస్తీర్ణంలో సాగు చేసిండో ఇచ్చే ధృవీకరణ పత్రాలకు భిన్నంగా వ్యవసాయ మార్కెట్ కార్యాలయాల్లో టెంపరరీ రిజిస్ట్రేషన్ (టిఆర్)ల పేరిట డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఎక్కువ మొత్తంలో పత్తి తీసుకువచ్చినట్లు బినామి రైతుల పేరిట డేటాను ఎంట్రీ చేసి ఎక్కువ ధరకు వ్యాపారులే ఆ పత్తిని సిసిఐకి విక్రయించి పెద్ద ఎత్తున లబ్ధి పొందారు. ఈ వ్యవహారంపై మార్కెటింగ్ ఉన్నతాధికారులకు ఫిర్యా దులందిన నేపథ్యంలో అంతర్గతంగా విజిలెన్స్ విచారణ చేయడంతో వాస్తవాలు బహిర్గతమయ్యాయి. వ్యవసాయ మార్కెట్‌లలోని డేటా ఎంట్రీ ఆపరేటర్లు బినామీ రైతుల పేరిట ఎక్కువ మొత్తంలో పత్తిని తీసుకువచ్చినట్లు టెంపరరీ రిజిస్ట్రేషన్లు (టిఆర్) ఇచ్చారు. ఈ టిఆర్‌లతో సిసిఐ పర్చేసింగ్ అధికారులు మిల్లర్ల నుండి భారీగా పత్తిని కొనుగోలు చేశారు. రైతుల నుండి తక్కువ ధరలకు పత్తిని కొనుగోలు చేసిన మిల్లర్లు అదే పత్తిని వ్యవసాయ మార్కెట్‌లలోని డేటా ఎంట్రీ ఆపరేటర్ల సహకారంతో బినామీ రైతుల పేరిట పెద్ద మొత్తంలో పత్తిని చూపించి మిల్లర్లకు సహకరించారు. దీంతో కోట్లాది రూపాయలను మిల్లర్లు ఆర్జించారు. వ్యవసాయ మార్కెట్‌లలో జరిగే అవకతవకలు, అక్రమాలు, దోపిడీలో సిసిఐ అధికారుల పాత్ర పెద్ద ఎత్తున వున్నా, వారిపై చర్యలు తీసుకోవడమనేది అరుదనే చెప్పాలి. దీంతో ప్రతిసారి వ్యవసాయ మార్కెట్ అధికారులే ఇందులో బలి అవుతున్న సందర్భాలున్నాయి. ఈసారి జరిగిన ఈ టిఆర్‌ల అక్రమాలపై సమగ్ర దర్యాప్తు జరగాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

అజమాయిషీ ఏదీ..?

వ్యవసాయ మార్కెట్ కార్యాలయాల్లో జరిగిన టిఆర్‌లలోని అక్రమాలను గుర్తించడంలో వ్యవసాయ మార్కెట్ కార్యదర్శులు విఫలమయ్యారు. దీంతో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. వరంగల్ మార్కెటింగ్ రీజియన్ పరిధిలో 19 కొత్త జిల్లాల్లో 67 మార్కెట్లున్నాయి. 2024-25 అక్టోబర్ నుండి ఇప్పటి వరకు 1.59 కోట్ల క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేయగా, ఇందులో 1.39 కోట్ల క్వింటాళ్ల పత్తిని సిసిఐ అధికారులు కొనుగోలు చేయడం గమనార్హం. కేవలం 20.43 లక్షల క్వింటాళ్లను మాత్రమే ప్రైవేటు వ్యాపారులు కొనుగోలు చేశారు. తిలా పాపం తలా పిడికెడు' అన్నట్లు సిసిఐ అధికారులు, మార్కెటింగ్ డేటా ఎంట్రీ ఆపరేటర్లు, వ్యవసాయాధికారులు, మిల్లర్లు మిలాఖతై దోచుకున్న కాడికి దోచుకున్నారు.

సమగ్ర దర్యాప్తు చేయాలి..



వ్యవసాయ మార్కెట్‌లే కేంద్రంగా బినామీ రైతుల పేర్లను నమోదు చేసి టీఆర్‌లను సృష్టించి కోట్లాది రూపాయల లబ్ధిని పొందిన వ్యవహారంలో సిసిఐ, వ్యవసాయ శాఖ, వ్యవసాయ మార్కెట్‌ల అధికారుల పాత్ర ఎవరిది ఎంత ? అనేది తేల్చడానికి సమగ్ర దర్యాప్తు చేయాలి. కేవలం వ్యవసాయ మార్కెట్ కార్యదర్శులనే బలి చేయడం కాదు. ఇందులో ఏ శాఖ అధికారులు పాత్ర ఏంటో సమగ్రంగా విచారణ చేసి తేల్చి వారిపై చర్యలు తీసుకోవాలి. పెద్ద ఎత్తున ప్రజాధనాన్ని కొల్లగొట్టిన మిల్లర్ల నుండి ఆ డబ్బును కూడా రికవరీ చేయాలి.

ఎం. చుక్కయ్య, రైతు సంఘం, హన్మకొండ జిల్లా

బలైంది కార్యదర్శులే..

సిసిఐ పర్చేసింగ్ అధికారులు ప్రమేయం లేకుండా ఈ భారీ అక్రమాలు జరిగే అవకాశం లేదు. అదేవిధంగా వ్యవసాయ విస్తీర్ణాధికారుల సంతకాలతో బినామి రైతుల పేరిట పత్తిని కొనుగోలు చేసినట్లు టిఆర్‌లు సృష్టించినట్లు ప్రచారం జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఈ కుంభకోణంలో వ్యవసాయ శాఖ అధికారులు పాత్రను తేల్చాల్సి వుంది. వ్యవసాయ శాఖ, వ్యవసాయ మార్కెట్, సిసిఐ అధికారులు మిల్లర్లతో కుమ్మక్కు కావడం వల్లే ఈ దందా భారీ ఎత్తున జరిగింది. ఈ అక్రమాలకు వ్యవసాయ మార్కెట్ కార్యదర్శులే కారణమని 7గురు కార్యదర్శులను బలి చేశారు. ఈ దందాలో భాగస్వాములైన డేటా ఎంట్రీ ఆపరేటర్లు, వ్యవసాయ విస్తీర్ణాధికారులు, సిసిఐ పర్చేసింగ్ అధికారులు మాటేమిటీ ? అన్న ప్రశ్నలు ఎదురవుతున్నాయి.

ఉపాధ్యాయ ఉద్యమ గొంతుక నర్సిరెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించండి

టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి

నవతెలంగాణ-వరంగల్



టీఎస్ యూటీఎఫ్ వరంగల్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు చావ రవి మాట్లాడుతూ ఉపాధ్యాయ, అధ్యాపకుల సమస్యల పరిష్కా రానికి నికరంగా పోరాడుతున్న వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ, ప్రస్తుత ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయ, అధ్యాపకులను విజ్ఞప్తి చేశారు. పెండింగ్‌లో ఉన్న జీపీఎఫ్ పార్ట్ ఫైనల్, టీఎస్ జీఎల్ఐ, మెడికల్ రీయింబర్స్మెంట్, సరెండర్ తదితర బిల్లులను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కేజీబీవి ఉపాధ్యాయులకు మినిమం టైమ్ స్కేల్, గురుకులాల పనివేళల మార్పు, డిప్యూటీ వార్డెన్, కేర్ టేకర్ నియామకం, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలని, ఈ సమస్యల పరిష్కారం నర్సిరెడ్డి కృషి చేస్తారని గుర్తు చేశారు , మరోసారి నర్సిరెడ్డిని గెలిపించుకోవడం ద్వారా సుగమ మవుతుందని విజ్ఞప్తి చేశారు. ఎన్ సీటీఇ నుండి టెట్ వివాదం పై క్లారిఫై చేసి పదోన్నతులు, బదిలీలకు ఉన్న అడ్డంకిని తొలగించి ఆటంకం లేకుండా చేసిన ఘనత నర్సిరెడ్డికి దక్కుతుందన్నారు. రాబోయే కాలంలో అన్ని యాజమాన్యాల ఉపాధ్యాయులు, అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి ముం దుంటారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వెంకటప్ప, టీఎస్ యూటీఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తాటికాయల కుమార్, సుజన్ ప్రసాదరావు, ఉపాధ్యక్షులు మేకిరి దామోదర్, జిల్లా కార్యదర్శులు భగవంత రావు, పాక శ్రీనివాస్, గుండు కరుణాకర్ పాల్గొన్నారు.

సమస్య వుంటే శ్రేయోభిలాషులకు చెప్పుకోవాలి

వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝూ

నవతెలంగాణ-వరంగల్



విధి నిర్వహణలో గానీ, లేదా ఏదైనా వ్యక్తిగత సమస్యలతో ఒత్తిళ్లకు గురైతే శ్రేయోభిలాషులకు, స్నేహితులకు చెప్పుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ అన్నారు. విధినిర్వహణతో పాటు వ్యక్తిగతంగా ఎదురయ్యే మానసిక ఒత్తిళ్లను నియంత్రించడం ఎలా అనే అంశంపై అవగాహన సదస్సు శుక్రవారం పోలీస్ కమిషనరేట్ రుద్రమదేవి ప్రాంగణంలో నిర్వహించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయం లో వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న అధికారులు, పరిపాలన విభాగం అధికారులు సిబ్బంది పాల్గొన్న ఈ సదస్సుకు వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా హాజరైనారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ నిరంతరం విధులు నిర్వహించే పోలీస్ ఉద్యోగులకు విధి నిర్వహణలో భాగంగా ఎన్నో పని ఒత్తిళ్లను ఎదుర్కోనాల్సి వుంటుందని తెలిపారు. క్రమశిక్షణ, ప్రణాళికబద్ధంగా విధులు నిర్వహించడం ద్వారా ఈ ఒత్తిళ్లను అధిగమించవచ్చు, కానీ వ్యక్తిగత కారణాలతో ఎదురయ్యే మానసి ఒత్తిళ్ల చాలా ప్రమాదకరమని అన్నారు. కొన్ని సందర్భాల్లో ఈ ఒత్తిళ్ల కారణంగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కోనాల్సి వుంటుందని, కొన్ని సందర్భాల్లో ఒత్తిళ్లు తట్టుకోలేక క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలతో కుటుంబం రోడ్డున పడుతుందన్నారు. అంతకుముందుగా నగరానికి చెందిన మనస్తత్వవేత్తలు డాక్టర్ జ్యోతి, స్వరూప, బెన్‌సన్‌లు మానసిక ఒత్తిళ్లను ఏవిధంగా నియంత్రించుకోవాలని పోలీస్ సిబ్బంది, అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు షేక్ సలీమా, రవీందర్, అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్, ఏసీపీ జితేందర్, మధసూధన్, నాగయ్య, అనంతయ్య, ఏట రామకష్ణతో పాల్గొన్నారు.

నిబంధనలు బేఖాతర్..



అనుమతి ఒకలా..నిర్మాణం మరోలా..
అనుమతి విరుద్ధంగా భవన సముదాయ నిర్మాణం..
పై ఫ్లోర్ హోటల్‌కు..
కింది ఫ్లోర్ బ్యాంకు అద్దెకు..
పార్కింగ్ స్థలం లేక ఇబ్బందులు..
పొంచిన ఉన్న అగ్నిప్రమాదాలు..
నోటీసులు జారీ.. ఆపై చేతివాటంతో సరి
పట్టణ ప్రణాళిక అధికారుల ఇష్టారాజ్యం..

నవతెలంగాణ-నర్సంపేట

నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో అనుమతికి విరుద్ధంగా వ్యాపార భవన నిర్మాణాలు యధేచ్ఛగా సాగుతున్నాయి.. పలువురు నిబంధనలను బేఖాతర్ చేస్తూ నిర్మాణాలు చేపడుతున్నా..పట్టణ ప్రణాళిక అధికారులు చర్యలు చేపట్టక పోవడంలో మతలబు దాగి ఉన్నట్లు తెలుస్తుంది.. అనుమతికి విరుద్ధంగా చేపట్టిన నిర్మాణాలకు నోటీసులు జారీ చేసి ఆపై చేతివాటంతో సరిపుచ్చుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఫలితంగా పట్టణంలో కొందరు పెద్దలు అడ్డదారిలో అడ్డగిడ్డంగా నిబంధనలను అతిక్రమించి చేపట్టిన వ్యాపార సముదాలు ట్రాఫిక్ సమస్యలను తెచ్చిపెడుతుంది. పట్టణంలో దాదాపు 45వేల జనాభా ఉండగా ప్రతి రోజు వివిధ వ్యాపార, ఇతర అవసరాలకై 10వేల మంది పైగా ఇతర ప్రాంతాల నుంచి వచ్చి వెళ్తున్నారనే అంచనా. రోజంటికీ విస్తరిస్తున్న పట్టణంలో పెరుగుతున్న వాహనాల రద్దీ తగినట్లు పట్టణంలో ప్రధాన రహదారులు లేకుండా పోయాయి. మేయిన్ రోడ్డు వెంట ఉన్న వ్యాపార సముదాయలలో పార్కింగ్ స్థలాలు లేక వాహనదారులు రోడ్లపై పార్కింగ్ చేయాల్సి వస్తుంది. రోడ్ల పక్కనే పార్కింగ్ చేయడం వల్ల నిత్యం ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమౌతుంది. పోలీసులు విధిస్తున్న పార్కింగ్ చలానా జరిమానాలు చెల్లించాల్సిన పరిస్థితి ఎదుర్కొవాల్సి వస్తుందని వాహనదారులు వాపోతున్నారు.

అనుమతి ఒకలా..నిర్మాణం మరోలా..
పార్కింగ్ ఫ్లోర్ బ్యాంకు అద్దెకు

పట్టణంలోని వరంగల్ రోడ్డులో ఇటీవల నిర్మాణం చేపట్టిన వ్యాపార సముదాయం అనుమతి ఒకలా నిర్మాణం మరోలా ఉంది. సదరు యజమాని జీప్లస్ త్రీ అనుమతి తీసుకున్నాడు. నిబంధనల ప్రకారం గ్రౌండ్ ఫ్లోర్ పార్కింగ్‌కు వొదిలేయాల్సి ఉంది. అనుమతికై ఇచ్చి మ్యాప్‌లో పార్కింగ్ ఫ్లోర్‌గా చూపించాకే మున్సిపాలిటీ అధికారులు అనుమతి ఇచ్చారు. ఇందుకు విరుద్ధంగా జీప్లస్ ఫోర్ నిర్మాణం చేశాడు. నిబంధనల విరుద్ధంగా నిర్మాణాలు చేస్తుండగా కొద్ది మాసాల క్రితం పట్టణ ప్రణాళిక అధికారులు కొలతలు వేసి జరిమానా విధించారు. తీరా భవన సముదాయం పూర్తి అయ్యాక పార్కింగ్‌గా చూపించిన గ్రౌండ్ ఫ్లోర్‌ను కాస్తా ఇటీవల బ్యాంక్ ఆఫ్ ఇండియా అనే నేషనల్ బ్యాంకుకు అద్దె ఇచ్చాడు. ఇంటి నెంబర్, అనుమతి పత్రాలు సృష్టించి అడ్డదారిలో బ్యాంకుకు అద్దె ఇచ్చినట్లు తెల్సింది. ఇక ఈ భవన సముదాయంలోని పై అంతస్తులను హోటల్‌కు కూడా అద్దె ఇచ్చాడు. ఇక్కడికొచ్చే బ్యాంకు ఖాతాదారులకు, హోటల్‌కు వచ్చే వినియోగదారులు వాహనాల పార్కింగ్ స్థలం లేకపోవడం వల్ల రహదారి పక్కనే పార్కింగ్ చేయడం కన్పించింది. ఇదిలా ఉంటే ఇట్టి వ్యాపార సముదాయానికి అగ్నిమాపక అధికారుల అనుమతులు లేవని తెల్సింది.నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన ఈ భవన సముదాయాన్ని ఈ శాఖ అధికారులు సందర్శించి తగు చర్యలు చేపట్టక పోవడం కూడా అనుమానాలకు తావునిస్తుంది. ఇప్పటికైనా పట్టణంలో నిబంధనలను కాలరాసి చేపట్టిన వ్యాపార సముదాయాలపై మున్సిపల్ ప్రత్యేకాధికారి, అదనపు కలెక్టర్ దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. అనుమతులను అతిక్రమించి ఉన్న వ్యాపార భవనాలపై తగు చర్యలు చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

గురిజాల, ఇటికాలపెల్లి స్థానాలను రెండేసి ఎంపీటీసీలుగా చేయాలి

నవతెలంగాణ-నర్సంపేట



మండలంలోని గురిజాల, ఇటికాలపెల్లి స్థానాలను రెండేసి ఎంపీటీసీలగా చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షులు నామాల సత్యనారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సత్యనారాయణ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన ఓటరు లిస్టు ప్రకారంగా గురిజాల ఎంపీటీసీ స్థానంలో 6,029 ఓటర్లు ఉండగా ఇటికాలపెల్లి స్థానంలో 4904 ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఎంపీటీసీ స్థానానికి మించి ఓటర్లు కలిగి ఉన్నందున ఈ రెండు స్థానాలలో రెండేసి చొప్పున ఎంపీటీసీలుగా విభజన చేయాల్సిన అవసరం ఉందన్నారు. భాంజీపేట ఎంపీటీసీ స్థానంలో 1796, చంద్రయ్యపల్లి స్థానంలో 1909, రాజుపేటలో 2025, కమ్మపెల్లి స్థానంలో 2813 ఓటర్లు ఉన్నారన్నారు. గురిజాల, ఇటుకాలపెల్లి పెద్ద ఎంపీటీసీ స్థానాలుగా ఉండడం వల్ల అభివృద్ధి నిధుల కేటాయింపులు తక్కువగా చేయనున్నారని తెలిపారు. ఈ రెండు ప్రాదేశిక నియోజకవర్గ స్థానం పరిధిలో అభివృద్ధికి ఆటంక కానుందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు ఎంపీటీసీ స్థానాలను పున పరిశీలన చేసి విభజన చేయాలని కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహారాములు, నాయకులు మోతె పద్మనాభ రెడ్డి, మోటూరి రవి, కందుల రాజిరెడ్డి, పుప్పాల బీమయ్య, దార రాజేందర్, పాశికంటి శంకర్‌లింగం తదితరులు పాల్గొన్నారు.

మానవ అభివృద్ధి సూచికలపై మహిళలకు అవగాహన

నవతెలంగాణ-నర్సంపేట



మానవ అభివృద్ధి సూచికలపై మహిళలకు అవగాహన పెంచుకోవాలని ఉమెన్, చైల్డ్ వెల్ఫర్ డిపార్టమెంట్ బొజ్జ కల్పన అన్నారు. ఆదర్శ మండల సమాఖ్యలో హెచ్‌డీ మానవ అభివృద్ధి సూచికలపై నాలుగు రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగ కల్పన ఆరోగ్యమే మహా భాగ్యం, ఆహారంతో ఆరోగ్యం, పోషకాలు నష్ట పోకుండా వంట చేసే పద్ధతులు, పిల్లల పోషణ, రక్త హీనత, వెయ్యి రోజుల ప్రాముఖ్యత, పౌష్టికాహారం, హెల్త్ అండ్ వాష్ తదితర అంశాలపై ఈ నాలుగు రోజుల పాటు శిక్షణ ఇచ్చారు. చైల్డ్‌లైన్ 1098, ఉమెన్ హెల్ప్‌లైన్ 181, సీనియర్ సిటిజన్ హెల్ప్ లైన్ 14567, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫర్ డిపార్టుమెంట్, చైల్డ్ మ్యారేజ్ యాక్టు-2006, చైల్డ్ లేబర్ 1986, ఫోక్స్ యాక్టు-2012లపై ఈ శిక్షణలో మహిళలకు అవగాహన కల్పించారు. ఉమెన్, చైల్డ్ డిపార్టుమెంట్ బొజ్జ కల్పన సఖీ కేంద్రాలు, అత్తమామల తగదాలు, చిన్న పిల్లల జాగ్రత్తలు, హెల్ప్‌లైన్ నెంబర్‌లపై వివరించారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షురాలు వీణ కవిత, శ్వేత, ఏపీఎం మహేందర్, సీసీలు యాకూబ్, శోభ, వనమా, మహేందర్, వీవోఏ తండదాని శ్రీను, లక్ష్మణ్, బాలాజీ, మండల సమాఖ్య అకౌంటెంట్ రవి తదతరులు పాల్గొన్నారు.

ఎస్సీ బాలికల హాస్టల్ భవన నిర్మాణ పనులు చేపట్టాలి

నవతెలంగాణ-నర్సంపేట



ఎస్సీ బాలికల హాస్టల్ భవన నిర్మాణ పనులు చేపట్టాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల పవన్, డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి గడ్డమీది బాలకృష్ణ కోరారు. శుక్రవారం ఆర్డీవో కార్యాలయంలో ఏబీఎస్ఎఫ్, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్వారకపేట రోడ్డులోని ఎస్సీ హాస్టల్ భవనం శిథిలావస్థకు చేరుకోగా యేడాది కాలంగా సాంఘీక సంక్షేమ హాస్టల్ విద్యార్థులు అద్దె భవనాలలో ఉంటున్నారన్నారు. ఇరుకైన అద్దె భవనంలో విద్యార్థులు ఇక్కట్ల పాలౌతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే శాశ్వత భవనం నిర్మాణం చేపట్టి విద్యార్థులకు మౌళిక వసతులు మెరుగుపర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో వినయ్, ప్రశాంత్, వినీత్, ప్రమోద్, రఘు, విష్ణు, వెంకటేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

దస్తావేజులేఖరి రుద్ర లింగమూర్తి చిత్ర పటానికి పలువురు నివాళి

నవతెలంగాణ-నర్సంపేట



సీనియర్ దస్తావేజులేఖరి రుద్ర లింగమూర్తి చిత్ర పటానికి పలువురు నివాళ్లర్పించారు. శుక్రవారం పట్టణంలోని పద్మశాలి గార్డెన్‌లో లింగమూర్తి పెద్దఖర్మ నిర్వహిచారు. మాజీ మున్సిపల్ చైర్మన్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, ప్రముఖ గైనకాలిస్టు డాక్టర్ మోతె నవత, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్ రెడ్డి, బీఆర్టీయు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, ప్రముఖ వాపారులు, పద్మశాలి సంఘం ప్రతినిధులు, ధస్తావేజులేఖరులు తదితర పార్టీల నాయకులు లింగమూర్తి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. దస్తావేజులేఖరిగా సుధీర్ఘ కాలం పాటు రుద్ర లింగమూర్తి ఈ ప్రాంత ప్రజలకు విలువైన సేవలందించారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో లింగమూర్తి అల్లుడు మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్, సోదరుడు మాజీ ఎంపీపీ రుద్ర ఓంప్రకాష్, రుద్ర రాజేష్, కూతురులు, అల్లుండ్లు తదితర రుద్ర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

లింగమంతులస్వామికి దొంతి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-నెక్కొండ



నెక్కొండ మండలం రెడ్లవాడ గ్రామంలో జరుగుతున్న లింగమంతుల స్వామి జాతరకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. లింగమంతులస్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు రంజిత్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులకు ఆవుల శ్రీనివాస్, కుసుమ చెన్నకేశవులు, చల్లా శ్రీపాల్‌రెడ్డి, ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, ఓటీసీఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘు, డైరెక్టర్లు రావుల మహిపాల్‌రెడ్డి, దూదిమెట్ల కొమురయ్య, ఈదునూరి సాయికష్ణ, మాజీ ఎంపీటీసీ రవి, మాజీ ఉపసర్పంచ్ బర్ల వీరభద్రం, రావుల రాజు, దూదిమెట్ల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నిస్వార్థ నాయకుడు ఈగ మల్లేశం

ఆయన జన్మదినం సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-వర్ధన్నపేట



పేద ప్రజలకు అండగా నిలిచే నాయకుడు ఈగ మల్లేశం అని పలువురు కొనియాడారు. శుక్ర వారం మండలంలోని ఇల్లంద రాజరాజేశ్వర ఆలయంలో కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వపు డైరెక్టర్ పద్మశాలి జాతీయ నాయకులు ఈగ మల్లేశం జన్మదినం సందర్భంగా ఇల్లంద రాజరాజేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్ధన్నపేట ఏరియా ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేసి మల్లేశం కూతురు ఈగ చరిత చేతుల మీదుగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్ధన్నపేట మండల అధ్యక్షులు తూల్ల కుమారస్వామి, సీనియర్ నాయకులు సిలివేరు కుమారస్వామి మాట్లాడారు. నిస్వార్థ నాయకుడు ఈగ మల్లేశం అని పలువురు ప్రజాప్రతినిధులు కొనియాడారు. ఆపదలో ఆదుకునే మనస్తత్వం గల ప్రజా నాయకుడు ఈగ మల్లేశం అని పలువురు ప్రజాప్రతిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఈగ దామోదర్, పెంచాలా కుమారస్వామి, తుమ్మల యాకయ్య,ఏరుకొండ వేణుగోపాల్ కంకర శ్రీనివాస్,కొండేటి శ్రీనివాస్,పిట్టల, ఐత ప్రవీణ్ రాజు భాస్కర్, అనిల్ పలువురు పాల్గొన్నారు.

ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

నవతెలంగాణ-నెక్కొండ



ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు నెక్కొండ ఎస్సై మహేందర్ తెలిపారు. మండలంలోని సాయిరెడ్డిపల్లిలో పెట్రోలింగ్ చేస్తుండగా ప్రభుత్వం నిషేధించిన అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న పర్వతగిరి మండలం కల్లెడకు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ దాసరి సాంయ్య ల్యాబర్తి వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తీసుకువస్తుండగా అతని పట్టుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ట్రాక్టర్ ను సీజ్ చేసి కోర్టు లో హాజరు పరిచామన్నారు.

గుడుంబా తయారీ కేంద్రాలపై దాడులు

ఇద్దరిపై కేసు నమోదు

నవతెలంగాణ-నెక్కొండ



మండలంలోని మహబూబ్ నాయక్ తండాలో గుడుంబా తయారీ, విక్రయ కేంద్రాలపై పోలీసులు దాడులు చేసి సామాగ్రిని ధ్వంసం చేసి ఇద్దరిపై కేసు నమోదు చేశారు. మహబూబ్‌నాయక్ తండాకు చెందిన భూక్య సరోజ, భూక్య వాలి ఇళ్ల వద్ద గుడుంబా తయారు కేంద్రాలను గుర్తించినట్లు ఎస్ఐ చెప్పారు. 1500 లీటర్ల బెల్లం పానకం, 25 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని పానకం ధ్వంసం చేసి ఇద్దరిపై కేసు నమోదు చేశామన్నారు. గుడుంబా విలువ రూ.10వేలు ఉంటుందని తెలిపారు.

జాతీయస్థాయి క్రీడలో విజేతగా రుచిత

నవతెలంగాణ-పర్వతగిరి



పర్వతగిరి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలకు చెందిన ఎం. రుచిత, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ, జాతీయ స్థాయి ఫెన్సింగ్ గేమ్‌లో గెలు పొంది రజత పతకం సాధించినట్లు ప్రిన్సి పల్ పి.అపర్ణ తెలిపారు. బీహార్‌లోని పాట్నాలో పాటలీపుత్ర స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో 10,11,12,13తేదీల్లో నిర్వహించనున్న క్రీడల్లో ఆమె పాల్గొననున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా రుచితను పాఠశాల ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

నవతెలంగాణ-పర్వతగిరి



విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.సాంబయ్య ఆకాంక్షించారు. మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ టిటి డబ్ల్యూ ఏహెచ్ఎస్ (ఆశ్రమ) పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠాలను బోధించి పలువురిని ఆకట్టుకున్నారు. ఈ స్వయం పరిపాలన దినోత్సవంలో ప్రధానోపాధ్యాయులుగా సందీప్, మరికొంత మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి హెడ్మాస్టర్ సాంబయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, కన్న తల్లిదండ్రులు కళలను నెరవేర్చాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సైగా పదోన్నతి పొందిన యాదగిరికి సన్మానం

నవతెలంగాణ-పర్వతగిరి



పర్వతగిరి పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న యాద గిరికి సెంట్రల్ క్రైమ్ స్టేషన్‌లో ఎస్సైగా పదోన్నతి పొందారు. ఈ క్రమంలో శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో స్థానిక ఎస్సై ప్రవీణ్‌కుమార్, సిబ్బంది కలిసి శాలు వాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. అనంతరం యాదగిరి మాట్లాడారు.ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న ప్రతీ ఒక్కరూ ఏ ప్రాంతంలో పని చేసినా అందరి మన్ననలు పొందాలని అన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

నవతెలంగాణ-కమలాపూర్



పౌష్టికాహారంతోనే ప్రతి ఒక్కరు ఆరోగ్యకరంగా ఉంటారని ప్ర తి ఒక్కరు తప్పని సరిగా పౌష్టికాహారం తీసుకోవాలని ఏపీఎం నారాయణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలోని వీవోఏలకు, వివో అధ్యక్ష, కార్యదర్శులకు, వివో హెల్త్సబ్ కమిటీ సభ్యులకు ఆహారం, పౌష్టికాహారం, ఆరోగ్యం, వాష్ కార్యక్రమాలపై శిక్షణ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు, పురుషులు, చిన్నారులు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ప్రతీఒక్కరు తప్పని సరిగా పాలు,గుడ్లు,ఆకుకూరలు, పప్పు దినుసులు తీసుకోవాలన్నారు. ప్రతి ఈ కార్యక్రమంలో సీసీలు, మహేందర్, కుమారస్వామి, మౌనికలు పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-ఎల్కతుర్తి



మండలంలోని సూరారం లో పీడీఎస్ బియ్యం అక్రమంగా నిలువ ఉంచారనే సమాచారంతో తనిఖీలు నిర్వహించి 31 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ అక్కినేనిపల్లి ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం మధ్యాహ్నం సూరారం గ్రామంలో పీడీఎస్ బియ్యం అక్రమంగా నిల్వ ఉన్నాయనే సమాచారం మేరకు వెంటనే ఎస్సై ప్రవీణ్‌కుమార్, హెడ్‌కానిస్టేబుల్ విటల్, కానిస్టేబుల్ రాజు, హెూంగార్డ్ వీరస్వామితో కలసి అక్కడికి వెళ్లి తనిఖీ చేపట్టగా సూరారం గ్రామ చర్చి పక్కకు దాదాపు 31 క్వింటాల ప్రజా పంపిణీ బియ్యం బస్తాలు ఉన్నాయని తెలిపారు. బస్తాల ప్రక్కనే ఉన్న భీమదేవరపల్లి మండలం కొప్పూరు గ్రామానికి చెందిన నర్రావుల ఆంజనేయులును పట్టుకుని విచారించగా ప్రజల వద్ద నుండి రూ.10లకు కిలో చొప్పున పిడిఎస్ బియ్యం కొనుగోలు చేసి వాటిని తిరిగి కిలో రూ.16లకు కోళ్ల ఫారాలకు విక్రయిస్తానని తెలపడంతో వెంటనే ఆంజనేయులుపై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కలెక్టర్‌చే డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-సుబేదారి



2025 సంవత్సరం జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ డిప్యూటీ సీఈవోల నూతన డైరీని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆ విష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ ఎం.విద్యాలత, డిఆర్డిఓ మేన శీను, డిప్యూటీ సీఈవో భూక్యరవి, అడిషనల్ డిఆర్డిఓ ఎం.శ్రీనివాసరావు, ఎంపిడీఓల సంఘం అధ్యక్షుడు పెద్ది ఆంజనేయులు పాల్గొన్నారు.

విద్యారంగాన్ని విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరన్నర కాలం గడుస్తున్నప్పటికీ విద్యారంగానికి కనీసం మంత్రిని నియమించకుండా జాప్యంచేస్తూ విద్యారంగాన్ని గాలికి వదిలేసి, కేసిఆర్ అడుగుజాడల్లోనే రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నాడని పిడియస్‌యు రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నర్సింహారావులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. పీడీఎస్‌యూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం కేయూలో విద్యార్థులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగం పరిస్థితి అస్తవ్యస్తంగా మారిపోయిందని ఎటువంటి పట్టింపులులేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నామమాత్రంగా వ్యవహరిస్తూ చేతులుదులుపుకుంటుందనిప్రభుత్వంపై ధ్వజమెత్తారు.

ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు కావ్య, పి.అనూష, కేయూ కన్వీనర్ బాలు, శ్రీజ, సాధన, గణేష్, చారి, వంశీ, వినయ్, పవన్ కళ్యాణ్, గని, యాదగిరి, హరికష్ణ, రాజశేఖర్, సాయి, నాగరాజు, వెంకటేష్, రాకేష్, పథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

17 నుండి జిల్లాస్థాయి యువజన క్రీడోత్సవాలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఈనెల17, 18న ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల క్రీడా మైదానంలో హనుమకొండ జిల్లాస్థాయి యువజన క్రీడోత్సవాలను నిర్వహిస్తున్నట్లు నెహ్రూ యువ కేంద్ర వరంగల్ జిల్లా అధికారి చింతల అన్వేష్ తెలిపారు. హనుమకొండ జిల్లాలో తాలుక స్థాయిలో ఎన్‌వైకే నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులు ఈ క్రీడల్లో పాల్గొనడానికి అర్హులన్నారు. యువకులకు వాలీబాల్, రన్నింగ్, షెటిల్, సింగిల్స్ పోటీలను, యువతులకు కబడ్డీ, షటిల్ సింగిల్స్, రన్నింగ్ పోటీలను నిర్వహిన్నామన్నారు. 15 నుండి 29 ఏళు గల యువతీ యువకులు అర్హులన్నారు. గెలుపొందిన విజేతలకు సర్టిఫికెట్, మెడల్, మెమోంటో అందించడంతోపాటు జిల్లా స్థాయిలో గెలిచిన విజేతలకు రాష్ట్రస్థాయిలో పాల్గొనే అవకాశం కల్పించబడుతుందన్నారు. మరిన్ని వివరాలకు 9390831502 గల నెంబర్ ను సంప్రదించగలరు.

పుల్వామ అమరవీరులకు ఘన నివాళి

నవతెలంగాణ-నయీంనగర్



పుల్వామా దాడికి వ్యతిరేకంగా జవాన్ త్యాగాన్ని మరచిపోమంటూ నినాదాలు చేస్తూ వడ్డేపల్లిలోని స్థానిక పింగిళి మహిళా కళాశాల ఎన్‌సిసి కాండేట్లు ర్యాలీ నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రొఫసర్ ప్రిన్సిపాల్ చంద్రమౌళి మాట్లాడుతూ జమ్మూకాశ్మీర్‌లో 2019ఫిబ్రవరి 14 పుల్వామాలో భారత పారామిలటరీ సిబ్బంది కాన్వాయ్‌ను లక్ష్యంగా చేసుకుని జరిగిన దాడిలో 40 మంది జవాన్‌లు అమరులయ్యారని అన్నారు. ఫిబ్రవరి 14 భారత దేశ చరిత్ర పుటల్లో ఒక బ్లాక్ డే గా నిలిచిపోతుందన్నారు. ఈ సందర్భంగా ప్రాణాలను అర్పించిన అమరవీరులకు పింగిళి కళాశాల ప్రిన్సిపల్ ,ఎన్సిసి కేర్ టేకర్ ఆఫీసర్ డాక్టర్ సువర్ణ,ఎన్సిసి క్యాడేట్లు, అధ్యాపకులు రెండునిమిషాలు మౌనంపాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్‌సీసీ కంపెనీ సీనియర్ అండర్ ఆఫీసర్ అవంతి, జూనియర్ అండర్ ఆఫీసర్ దివ్యశ్రీ, ఎన్‌సీసీ క్యాడెట్లు, విద్యార్థులు పాల్గొన్నారు.


యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

నవతెలంగాణ-దామెర

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని దామెర ఎస్సై కొంక అశోక్ అన్నారు. శుక్రవారం దామెర మండలం ఓగ్లాపూర్ లోని కేర్‌ఫార్మసీ కాలేజీలో పోలీస్ కళా బృందంచే ప్రదర్శన నిర్వహించి యువత గంజాయి, డ్రగ్స్, గుట్కా తదితర మత్తుపదార్థాలకు దూరంగా ఉం డాలని ప్రదర్శనలో వివరించారు. విద్య ప్రాముఖ్యతను తెలుపుచూ రోడ్డు ప్ర మాదాలు, డయల్ 100, హెల్మెట్ ధరించడం వల్ల జాగ్రత్తలు, షీ టీమ్స్, సై బర్ క్రైమ్‌పై వివరించారు. సైబర్ నేరాలు జరిగినచో సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు ఫోన్ చేయాలని తెలిపారు. గంజాయి అమ్మిన సేవించిన 8712584473 మొబైల్ నెంబర్‌కు సమాచారం అందించాలని కోరుతూ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కేర్ ఫార్మసీ కాలేజ్ ప్రిన్సి పాల్ సుధీర్‌కుమార్, అధ్యాపకబృందం, కళాబందం ఇన్చార్జ్ శ్రీమతి నాగమ ణి, సభ్యులు హెచ్‌సీ విలియం, వెంకటేశ్వర్లు, రత్నయ్య హోంగార్డ్స్ శ్రీనివాస్, నారాయణ, విక్రమ్ రాజ్, చిరంజీవి, విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఎల్కతుర్తి



మండలంలోని దామెరలో నూతనంగా ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి అన్నిఏర్పాట్లు పూర్తి చేసినట్లు విగ్రహకమిటీ అధ్య క్షుడు మోరె బాపురావు తెలిపారు. ఆదివారం ఉదయం 11.35గంటలకు ప్రజా ప్రతినిధులు ఆరెకుల సంఘాల నాయకుల ఆధ్వర్యంలో విగ్రహావిష్కరణ నిర్వహించనున్నామని తెలిపారు. ఈకార్యక్రమానికి ము ఖ్యఅతిథిగా విచ్చేయాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజ య్, రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్, జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి, రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్‌నాగూర్ల వెంకన్న, ఆరెసంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టుపల్లి శివాజీలను ప్రత్యేకంగా ఆహ్వానించామని పేర్కొ న్నారు. ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల ని కోరారు.

ఈ సమావేశంలో విగ్రహ కమిటీ సభ్యులు వరికిల రాజేశ్వరరావు, వరికిల కృష్ణ, వారికేలా దామోదర్, ఇరువాలా మల్లయ్య, మోరే రవీందర్, మూరాల శ్రీనివాస్, బాబురావు, బిక్షపతి, కదం రాజు తదితరులు ఉన్నారు.

సమిష్టితత్వం, సమన్వయంతో జాతీయస్థాయి సదస్సుల నిర్వహణ

- కాకతీయ యూనివర్శిటీ వీసీ ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



సమిష్టితత్వం, సమన్వయంతో పెద్ద పెద్ద జాతీయ స్థాయి సదస్సుల నిర్వహణ సాధ్యం అని నిరూపించిన కాకతీయ యూనివర్సిటీ అని విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్స్‌లర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ చరిత్ర, టూరిజం మేనేజ్‌మెంట్ విభాగ ఆచార్యులు ఆచార్య టి.మనోహర్ సారథ్యంలో నిర్వహించిన 82వ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్, 49వ ఎపిగ్రాఫికల్ సొసైటీ వార్షిక సమావేశం, 43ప్లేస్ నేమ్స్ సొసైటీ వార్షిక సమావేశం కు సంబంధించిన దృశ్యమాలికను సమర్పించిన సందర్భంగా విభాగ అధ్యాపకులతో మాట్లాడారు. ఎంత పెద్ద సదస్సునైనా నిర్వహించగల సమర్థత విశ్వవిద్యాలయంకు ఉందని గుర్తుచేసారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, విభాగ అధిపతి డాక్టర్ రాజ్ కుమార్, డాక్టర్ ఎం. కష్ణ సుమంత్, డాక్టర్ కే.నాగేశ్వర్‌రావు, డాక్టర్ కేవిఎస్.నరేందర్, డాక్టర్ బి.శ్రీధర్, డాక్టర్ ఆకులపెల్లి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో వసతుల కల్పనకు నిధులను వినియోగించాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య



నవతెలంగాణ-సుబేదారి

పీఎంశ్రీ పథకం కింద ఎంపికైన పాఠశాలలకు మంజూరైన నిధులను పాఠశాలల్లో వివిధ వసతుల కల్పనకు సత్వరమే వినియోగించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఎంపిక చేసిన పాఠశాలల్లో పీఎంశ్రీ పథకం నిధుల వినియోగం, అమ్మఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై వివిధశాఖల జిల్లాఅధికారులు, ఎంపీడీవోలు, ఎంఈఓలు, ఏఈలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలోచేపట్టిన అభివృద్ధిపనుల పురోగతిని ఎంపీడీవోలు, ఎంఈఓ, ఏఈలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను ఉదయం, సాయంత్రం తప్పనిసరిగా ఒక గంటపాటు నిర్వహించాలన్నారు. ప్రతి విద్యార్థికి అల్పాహారాన్ని అందించాలని, విద్యాశాఖ రూపొందించిన అభ్యాస దీపికలను తప్పనిసరిగా వినియోగించాలన్నారు. ప్రతి పాఠశాల కూడా వందశాతం ఫలితాలు సాధించేలా, విద్యార్థుల జీపీఏ పెరుగుదలకు కృషి చేయాలన్నారు.

జిల్లాలో ఎంపిక చేసిన 19 ప్రైమ్ మినిస్టర్ స్కూల్స్ ఫర్‌రైసింగ్ ఇండియా (పీఎంశ్రీ)పాఠశాలల్లో వాటికి కేటాయించిన నిధులను సకాలంలో వినియోగించాలన్నారు. పీఎంశ్రీ పాఠశాలల్లో గ్రంథాలయాలు ఏర్పాటుచేసి విద్యార్థులకు వివిధ స్ఫూర్తిదాయకమైన, విజ్ఞాన, కథలపుస్తకాలను కొనుగోలు చేసి అందుబాటులో ఉంచాలన్నారు. పీఎంశ్రీ పథకం కింద ఎంపిక చేసిన ప్రతీ పాఠశాలలో మ్యూజికల్ బ్యాండ్ ఏర్పాటు చేయాలన్నారు. వివిధ రంగులతో కూడిన డస్ట్ బిన్లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ పాఠశాలల్లో క్రీడోత్సవం, వార్షికోత్సవం తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ఈ పాఠశాలల్లోని విద్యార్థులను విజ్ఞాన యాత్రలో భాగంగా చారిత్రక ప్రదేశాలు, ప్రతిష్టాత్మక విద్యాసంస్థలు దర్శించేలా కార్యక్రమం చేపట్టాలన్నారు. పాఠశాలల్లో స్కూల్ లీడర్, క్లాస్ లీడర్, తరగతిలో ప్రథమస్థానం పొందిన విద్యార్థులకు బ్యాడ్జీలను అందించాలన్నారు.

జిల్లాలోని కేజీబీవీ పాఠశాల విద్యార్థులను తెలంగాణ దర్శినిలో భాగంగా చారిత్రక ప్రదేశాలను దర్శించేలా చేయాలన్నారు. విద్యార్థులు తయారుచేసిన సృజనాత్మక కృత్యాలను పాఠశాలలో ప్రదర్శించే విధంగా డిస్ప్లే బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాలల్లో గ్రీన్‌ఫండ్ కింద కిచెన్‌గార్డెన్‌లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన పనులలో మిగిలిన వివిధ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు.

ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, సమగ్ర శిక్షగుణాత్మక విద్య సమన్వయ అధికారి ఎ.శ్రీనివాస్‌రెడ్డి, కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ బద్దం సుదర్శన్‌రెడ్డి, జిసిడిఓ సునీత, ప్రణాళిక అధికారి బోయినపల్లి మహేష్, సహాయ గణాంక సమన్వయకులు రఘు చందర్‌రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

'ప్రైవేట్'కు కొమ్ముకాస్తున్న అధికారులను సస్పెండ్ చేయాలి

- ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్

నవతెలంగాణ నయీంనగర్



హనుమకొండ జిల్లాకేంద్రంలో ప్రైవేట్ కార్పొరేటు విద్యాసంస్థలకు కొమ్ముకాస్తున్న జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖఅధికారి, జిల్లా విద్యాశాఖఅధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ డిమాండ్ చేశారు. శుక్రవారం రాంనగర్ లోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ముఖ్యకార్యకర్తల సమావేశంలో శ్రీకాంత్ మాట్లాడుతూ హనుమకొండ నగరంలో ప్రభుత్వ నియమనిబంధనలు పాటించకుండా ప్రైవేట్ కార్పొరేట్ విద్య సంస్థలు జూనియర్ కళాశాలలు, పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర లక్షలాది రూపాయలు అధికఫీజులు వసూలు చేస్తూ ప్రభుత్వ నియమ నిబంధనలు తుంగలో తొక్కుతున్నారన్నారన్నారు. ఒక్క కళాశాలకు అనుమతి తీసుకుని నాలుగైదు బ్రాంచ్‌లు ఏర్పాటు చేసుకుని నడిపిస్తున్నా ఇప్పటి వరకు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి, డీఈవో ఏ ఒక్క కళాశాల, పాఠశాలను సందర్శించిన దాఖలాలు లేవనిదుయ్యబట్టారు. నగరంలో ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు. సీబీఎస్ఈ పర్మిషన్ లేకున్న కూడా బోర్డ్స్ పెట్టి నడిపిస్తున్నారన్నారు. గతంలో ఈ సమస్యలపై డిఐఈఓకి, డీఈఓకి ఎన్ని వినతి పత్రాలు ఇచ్చినా కూడా వారిపై చర్యలు తీసుకోలేదన్నారు. ఇలాంటి అధికారులు ఉండడం వల్లనే హనుమకొండ నగరంలో జిల్లా కేంద్రంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్య సంస్థలు విచ్చలవిడిగా రెచ్చి పోయి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారన్నారని వెంటనే ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌స్పందించి ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా నడుపుతున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్య సంస్థల గుర్తింపును రద్దు చేయాలని, అలాగే వారికి కొమ్ముకాస్తున్న హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారులను వెంటనే సస్పెండ్‌చేయాలని లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, జిల్లా సహాయ కార్యదర్శి బిరెడ్డి జశ్వంత్ సాయి,కుమార్, మల్లేష్, అజయ్, పవన్, నాగరాజ్, సాయి,హర్షలు పాల్గొన్నారు.

ప్రతీ గ్రామంలో కూలీలకు ఉపాధి పనులు కల్పించాలి : ఏపీడీ



నవతెలంగాణ-కమలాపూర్

ప్రతి గ్రామంలో 30 మంది కూలీలకు తగ్గకుండా ఉపాధి పనులు కల్పించాలని అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందికి ఎంపీడీవో గుండెబాబు ఆధ్వర్యంలో ఉపాధిహామీ పనులపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో కనీసం 30 మంది కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించాలని అదేవిధంగా ఉపాధి భరోసా కింద అనుమతి పొందిన క్యాటిల్ షెడ్లు, నాడేం కంపోస్ట్ పిట్స్, పొలం బాటలు, సిసి రోడ్లు, గ్రామపంచాయతీ నిర్మాణాలు, పండ్ల తోటల పెంపకం పనులన్నింటినీ మార్చి 25 లోగా పూర్తి చేసి, వాటికి సంబంధించిన చెల్లింపులు అన్నీ కూడా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆ గ్రామంలో వన మహోత్సవం కింద నాటిన మొక్కల్లో తప్పనిసరిగా 85శాతం మొక్కలు బతికి ఉండే విధంగా చూసుకోవాలని, గ్రామాలలో రోడ్లకు ఇరువైపున నాటిన మొక్కలన్నిటికీ ప్రతి శుక్రవారం విధిగా అన్ని మొక్కలకు నీరుఅందించాలని కోరారు. సాంకేతిక సహాయకులు తమకు సంబంధించిన గ్రామాల్లో రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలకు పంచాయతీ కార్యదర్శుల ద్వారా నీరు పోయించిన వెంటనే అ ఫోటోలు, లాగ్ బుక్కులు సేకరించుకొని ప్రతీనెలాఖరులో వాటికి సంబంధించిన చెల్లింపులు పూర్తి చేయాలన్నారు. ప్రతి గ్రామంలో ఉపాధి హామీ కింద నిర్దేశించినటువంటి పని దినాలను తప్పనిసరిగా ఈ ఆర్థిక సంవత్సరము మార్చి 31 వరకు విధిగా పూర్తి చేయాలని, లేని వారిపై కఠిన చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. మండలంలో మంజూరైన వ్యక్తిగత మరుగుదొడ్లన్నీ వారం రోజుల లోపల పూర్తి చేయించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.

ఈ సమావేశంలో ఎంపీవో సిహెచ్.రవి, ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా టెక్నికల్ ఆఫీసర్ శ్రీధర్, ఎస్‌బీఎం అధికారి సంపత్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కుల, మతాంతర వివాహితులకు రక్షణచట్టం ఏర్పాటు చేయాలి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్

నవతెలంగాణ-నయీంనగర్



కుల, మతాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ప్రభుత్వం రక్షణ చట్టం ఏర్పాటు చేసి దాడులకు పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ అన్నారు. ఫిబ్రవరి 14 ప్రేమికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కేవీపీఎస్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కుల మతాంతర వివాహాల ఆత్మీయ సమ్మేళన సభను కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన రాంనగర్‌లోని జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన సంపత్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ లేని కుల వ్యవస్థ భారత దేశంలో మాత్రమే ఉందని, ఈ దేశంలో ఏ దిక్కు నిలబడి చూసినా మన కంటికి కనబడేది కులం అన్నారు. కులం పునాదులపై ఒక జాతిని గాని, ఒక నీతిని గాని నిర్మించలేరని డాక్టర్ బీఆర్.అంబేద్కర్ అప్పుడే చెప్పారని గుర్తు చేశారు. అందుకే కులాంతర, మతాంతర వివాహాలను ప్రోత్సహించి స్వయంగా తాను కూడా కుల మతాంతర వివాహం చేసుకున్నారన్నారు. నేడు కులవ్యవస్థ జడలు విప్పుకొని తన వికృత ఆనందం కోసం చిన్నకులాలపై దాడులు దౌర్జన్యాలు చేస్తుందని, మహిళలపై అత్యాచారాలు, హత్యలు అనేక రెట్లు పెరిగిపోయాయని, ముఖ్యంగా కుల మతాంతర వివాహాలు చేసుకున్న జంటలను అంగీకరించని కుటుంబాలు, వారిని వెంటాడి దారుణంగా హతమారుస్తున్నారన్నారు. కుల మతాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ప్రభుత్వం రక్షణ చట్టం ఏర్పాటు చేసి అలాంటి దాడులకు పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలని, ప్రేమ వివాహం చేసుకున్న ఇరు కుటుంబాల వారికి కౌన్సెలింగ్ సెంటర్ల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.

ప్రతి నెల చివరి రోజున అన్ని గ్రామాల్లో కుల వ్యవస్థ అంతమందించడానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేయాలని, కుల మతాంతర వివాహితులకు ప్రోత్సాహకంగా రూ.2.50 లక్షలు వెంటనే మంజూరు చేయాలని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తు దారులకు వెంటనే నిధులు విడుదల చేసి వారికి నగదు ప్రోత్సాహకాలు అందించి వారిని ఆదుకోవాలని అన్నారు. విద్య, ఉద్యోగాల్లో వారికి రిజర్వేషన్లు కల్పించాలని, ప్రభుత్వం ద్వారా వచ్చేటువంటి అన్నిరకాల సౌకర్యాలు సంక్షేమ పథకాలు మొదటిగా కుల మతాంతర వివాహాలు చేసుకున్న వారికే కేటాయించాలని డిమాండ్ చేశారు. కుల మతాంతర వివాహితుల సంక్షేమం కోసం ఈ దేశంలో కుల మత అంతరాలు లేని సమసమాజ స్థాపన కోసం కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.

ఈ ఆత్మీయ సమ్మేళనంలో కుల మతాంతర వివాహితుల సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి ముడుసు నారాయణ, అధ్యక్షులు ఇస్లావత్ రవీందర్, కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గబ్బెట రామ్ కుమార్, జిల్లా నాయకులు రేణుకుంట్ల చందర్, ఆలకుంట మల్లయ్య, ఎనగందుల మనోహర్, కులమతార వివాహితులు గుర్రం రోజా రమేష్, బొక్కల ప్రదీప భువన్ కుమార్, తుపాకుల మమతసుధాకర్, మేకల ఉదయ రేఖ అరవింద్, బచ్చలి నవనీత నవీన్, సుంచు సంపూర్ణ సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధలు తాళలేక వాటర్ ట్యాంక్ ఎక్కిన మాజీ సర్పంచ్

నవతెలంగాణ-నడికూడ



మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ ఊర రవీందర్‌రావు 2018 నుండి 2024 వరకు గ్రామాభివృద్ధిలో భాగంగా చేసిన పనులకు సంబంధించిన పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించాలని నడికూడ గ్రామ పంచాయతీ కార్యాలయానికి తాళం వేశారు. అప్పులబాధ తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుంటానని మంచినీటి వాటర్ ట్యాంక్‌ఎక్కారు. గ్రామస్తులంతా చేరుకొని గ్రామఅభివృద్ధి కోసం కృషిచేసిన మీకు న్యాయం జరి గే వరకు మీ వెంట మేముంటామని సర్పంచ్‌కి నచ్చచెప్పి వాటర్ ట్యాంక్ నుండి కిందికి దింపారు. అనంతరం రవీందర్‌రావు మాట్లాడుతూ రూ.51.50 లక్షలు అప్పులు తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేసామని ప్రభుత్వం 14 నెలలు గడిచినా పెండింగ్ బిల్లులు చెల్లించక పోవడంతో వడ్డీలు చెల్లించలేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితిదాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు.

సూర్జిత్ నగర్ కాలనీవాసులకు పట్టాలివ్వాలి

- రోడ్లు, డ్రైనేజీలు నిర్మించి కాలనీని అభివృద్ధి చేయాలి
- సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం.చుక్కయ్య



నవతెలంగాణ-నక్కలగుట్ట

జీడబ్ల్యుఎంసీ 31 డివిజన్ న్యూశాయంపేట సూర్జిత్ నగర్ కాలనీవాసులకు పట్టాలిచ్చి, పక్కా గృహాలు నిర్మించాలని, రోడ్డు డ్రైనేజీ ఏర్పాటు చేసి కాలనీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం.చుక్కయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుర్జిత్ నగర్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన సీపీఐ(ఎం) సర్వసభ్య సమావేశానికి కారు ఉపేందర్ అధ్యక్షత వహించగా ఎం.చుక్కయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సూర్జిత్ నగర్ అభివృద్ధికి నోచుకోకపోవడం సిగ్గుచేటని, అనేకసార్లు అధికారుల చుట్టూ తిరిగిన ఫలితం లేకుండా పోయిందన్నారు. 20 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసుకున్న సూర్జిత్‌నగర్‌ను అభివృద్ధి చేయడంలో పాలకవర్గాలు, మున్సిపాలిటీ అధికారులు నిమ్మకునీరెత్తినట్టుగా వ్యవరిస్తున్నారని ఆవేదనవ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేముందు 420హామీలిచ్చి ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయకపోవడం దురదృష్టకరమని ఆర్టీసీ బస్సులు తప్ప ఏ ఒక్కటి అమలు చేయకుండా ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇచ్చి పక్క గహాలు నిర్మిస్తామని, ఇందిరమ్మ గృహాలు నిర్మిస్తామని చెప్పినప్పటికీ అమలు చేయకపోవడం దురష్టకరమన్నారు. రాబోయేరోజుల్లో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాట ఉద్యమాలు నిర్మిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సుర్జిత్ నగర్ వాసులు 58 జీవో ప్రకారంగా అనేకసార్లు దరఖాస్తు చేసుకున్నప్పటికీ వాటిని పరిశీలించకపోవడం, అలాగే అనేక మౌలికసమస్యలు పరిష్కరించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి అవుతుందే తప్ప మరొకటి కాదన్నారు.

ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అధికారులు స్పందించి సూర్జిత్ నగర్ పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చి మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ కమిటీ సభ్యులు వంగ సదానందం, ధర్నా ప్రభాకర్, గజవెల్లి మొగిలి, పెండ్యాల లక్ష్మణ్, కావటి కేతమ్మ, కోర్ర కష్ణ, ఇనుముల వనమాల, కే.రజిత, సమ్మయ్య, రవీందర్, కుంచాల అంకయ్య, తొగరి చిన్నయ్య, మూడవ శ్రీనులు పాల్గొన్నారు.

బ్యాంకులో ఉద్యోగుల నియామకాలు చేపట్టాలి

యూనిటెడ్ ఫోరం బ్యాంక్ ఆఫ్ యూనియన్‌ల ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



వరంగల్ జిల్లా యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూని యన్స్ ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ఇండియా శుక్రవారం హనుమకొండ అశోక చౌరస్తా దగ్గర బ్యాంకు ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. వరంగల్ జిల్లా బ్యాంకు ఉద్యోగుల సమన్వయ సమితి అధ్యక్షులు కిరణ్ కుమార్ మాట్లాడుతూ బ్యాంకుల్లో పని ఒత్తిడికి సరిపోయే విధంగా ఉద్యోగుల నియామకాలు చేపట్టాలని, ఐదురోజుల పనిదినాలు వర్తింపచేయాలని, ఉద్యోగులకు పనిచేసే ప్రాంతాలలో రక్షణ కల్పించాలని, వర్క్ మెన్ డైరెక్టర్, ఆఫీసర్స్ డైరెక్టర్ పోస్టులను భర్తీచేయాలన్నారు. మార్చి 3న పార్లమెంట్ ముందు ధర్నా, మార్చి 24, 25 రెండు రోజులు దేశవ్యాప్త స మ్మెలో అన్ని బ్యాంకుల ఉద్యోగులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్త శశిధ ర్‌రెడ్డి, రాకేష్, కృష్ణమోహన్, అబి ల్, రఘు, వేణుమాధవ్, దిలిప్ కు మార్, అనిల్, సుందర్ నాయక్, శ్రీనివాస్, సాహిత్య సిహెచ్.శ్రీని వాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆడ పిల్లలను కాపాడండి

నవతెలంగాణ-శాయంపేట

ప్రతి ఒక్కరు ఆడ పిల్లలను కాపాడి మగ పిల్లలతో సమానంగ ఆడపిల్లలను పెంచాలని జిల్లా మహిళ సాధికారిత జెండర్ స్పెషలిస్ట్ స్వర్ణలత అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాల్లో బేడి బచావో-బేటి పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా స్వర్ణలత మాట్లాడుతూ ఆడపిల్లల నిష్పత్తి రోజు రోజుకు తగ్గిపోతుందని ఆడ పిల్లలతో మానవ మనుగడ ఉందని, ఆడపిల్లలను రక్షించుకోవాలని తెలిపారు. అనంతరం గర్భిణీలతో బాలింతలతో బేటి బచావో-బేటి పడావో ప్రతిజ్ఞ చేయించి కేంద్రం ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమం ఐసిడీఎస్ సూపర్‌వైజర్ సునితారెడ్డి అంగన్వాడి టీచర్లు రత్నమాల, జ్యోత్స్న స్వేత మానస తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నమ్మదగ్గ తెలుగు దినపత్రిక
3
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
శనివారం ఫిబ్రవరి 15, 2025

గిరిజన సహకార సంఘానికి 5నామినేషన్‌లు దాఖలు

ఎన్నికల అధికారి శైలజ

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ గిరిజన సహకార మార్కెటింగ్ డైరెక్టర్ కోసం ఈనెల 24న ఎన్నికలు నిర్వహించనున్నారు. శుక్రవారం ఐదు నామినేషన్లు దాఖలైనట్టు ఎన్నికల అధికారి శైలజ తెలిపారు. గురువారం మొదటి రోజు రెండు శుక్రవారం మహాదేవపూర్‌కు చెందిన కె రామయ్య, వెంకట్రాజ్యం, మహ ముత్తారం లక్ష్మయ్య, మాదారం దాఖలు చేశారని, రేపటితో నామినేషన్లు పూర్తవుతాయని ఆమె పేర్కొన్నారు. మొత్తం ఐదు డైరెక్టర్లకు ఈనెల 24న ఎన్నికల నిర్వహించనున్నట్టు ఆమె పేర్కొన్నారు.

ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుంది : మంత్రి సీతక్క

నవతెలంగాణ-గోవిందరావుపేట



అగ్ని ప్రమాద బాధితులైన అశోక్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని మంత్రి సీతక్క అన్నారు. శుక్రవారం మండలంలోని పస్రా గ్రామంలో గత బుధవారం షార్ట్ సర్క్యూట్ అగ్నిప్రమాదంలో శ్రీ విజయ కిరాణం పూర్తిగా కాలిపోవడం జరిగింది. పీఏసీఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డితో కలిసి వచ్చి అశోక్ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. అగ్ని ప్రమాద ఘటన చాలా బాధాకరమని ప్రభుత్వపరంగా అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వ సహాయం తప్పక అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఎల్లారెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలను సందర్శించిన ఎంఈఓ

- నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ-మల్హర్‌రావు

నవతెలంగాణ ఎఫెక్ట్

మండలంలోని రుద్రారం గ్రామపంచాయతీ పరిధి పాత రుద్రారంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు నిల్ అనే కథనం శుక్రవారం నవ తెలంగాణ దినపత్రిక లో ప్రచురించిన సంగతి తెలిసిందే. ఈ కథనానికి మండల ఎంఈఓ లక్ష్మన్‌బాబు స్పందించారు. శుక్రవారం పాఠశాలను సందర్శించారు. గురువారం పాఠశాలకు ఒక్క విద్యాధికారి కూడా రాకపోవడంపై ఆరా తీశారు. విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాలకు పిలిపించారు. ఉపాధ్యాయుడు, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. సమ్మక్క-సారలమ్మ మినీ జాతర నేపథ్యంలో గ్రామంలో తమ ఇలా వేల్పుగా సమ్మక్క జాతర జరిగిన సందర్భంగా పిల్లలను జాతరకు తీసుకెళ్లిన నేపథ్యంలో విద్యార్థులు పాఠశాలకు హాజరు కాలేదని వివరించారు. పాఠశాలలో మొత్తం విద్యార్థులు 12 మంది, ఒక ఉపాధ్యాయుడు ఉన్నట్లు ఎంఈఓ వివరించారు.



సౌకర్యాల కల్పనే ముఖ్యం : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు సౌకర్యాలు కల్పన ఎంతో ముఖ్యమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం ఐడీఓసీ కార్యాలయంలో సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక వసతుల కల్పన, మరమ్మతులు తదితర అంశాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, విద్యా, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్, ప్రణాళిక, ఎస్సీ, బీసీ, మైనారిటీ, కేజీబీవీ, సాంఘిక సంక్షేమ, జ్యోతిబా పూలే సంక్షేమ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆయా శాఖల వసతి గృహాల్లో సౌకర్యాల కల్పనపై అధికారులు అందచేసిన ప్రతిపాదనల నివేదికలు ఇవ్వాలన్నారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పనకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. తాగునీరు, శౌచాలయాలు, మరమ్మతులు, ప్రహరీ, హై మాస్ట్ విద్యుత్తు లైట్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఫుడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేశామని ఆహార నాణ్యత పరిశీలించాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారులు, వసతి గృహాలల్లో మెనూ అమలును తనిఖీ చేస్తూ విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు ఎప్పటి కపుడు తాజా ఆహారాన్ని పెట్టాలని సూచించారు. సౌకర్యాలు, మరమ్మతులు ప్రతిపాదనలు సీపీఓకు అందచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, విద్యాశాఖ అధికారి రాజేందర్, సీపీఓ బాబురావు, పంచాయతీ రాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, బీసీ, ఎస్సీ సంక్షేమ అధికారులు శైలజ, సునిత, గిరిజన సంక్షేమశాఖ అకడమిక్ మానిటర్ రాజరత్నం పాల్గొన్నారు.



పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలి

వేసవిలో మంచినీటి కొరత లేకుండా చర్యలు చేపట్టాలి


మున్సిపల్ కమిషనర్ బిర్రు శ్రీనివాస్

నవతెలంగాణ-భూపాలపల్లి

పట్టణాన్ని పచ్చదనంతో పరిశుభ్రంగా ఉంచాలని భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కార్మికులను ఆదేశించారు. శుక్రవారం భూపాలపల్లి పట్టణంలోని పారిశుద్ధ్య పనులను పరిశీలించి ఆయన మాట్లాడారు. భూపాలపల్లి పట్టణంలో ప్రధాన రోడ్డు డివైడర్‌కు ఇరు పక్కన పేరుకు పోయిన మట్టిని తొలగించాలని శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు. డివైడర్ మధ్యలో ఉన్న చెట్లకు నీళ్లు పట్టి సంరక్షించాలని అన్నారు. రానున్న వేసవి దృష్ట్యా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రధాన రోడ్డు ఇరు వైపులా చెత్తా చెదారం ఉండకుండా చూసుకోవాలని అన్నారు. ఎండా కాలం పట్టణంలో నీటి కొరత ఉండొద్దని ఆదేశించారు. పట్టణంలో నీటి వృథా ఉండకుండా చూడాలని అన్నారు. కులాయికి మోటర్లు బిగించే వారిపై కఠినంగా వ్యవహరించాలన్నారు. టాప్ కనెక్షన్ సీజ్ చేస్తూ వారి మోటర్‌ను జప్తు చేయాలని ఆదేశించారు. పట్టణంలో వీధిలైట్లు సమయపాలనతో వెలిగేలా చూడాలని, మరమ్మతులుంటే వెంటనే బాగు చేయాలని అన్నారు. ఆయన వెంట మునిసిపల్ ఏఈ మానస ఉన్నారు.

పులి జాడపై కెమెరాల ఏర్పాటు

నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం



మహాదేవపూర్ రేంజి పరిధి గ్రామాల్లో పెద్దపులి సంచారంపై భయాందోళనల నేపథ్యంలో అటవీ సిబ్బంది మూడు రోజులుగా అడవిలో క్షేత్రస్థాయి అన్వేషణ కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో గురు, శుక్రవారాలు మహాదేవపూర్, కాటారం రేంజి పరిధి వీరాపూర్, నస్తూర్పల్లి, దామెరకుంట, జాదరావుపేటలో అటవీశాఖ అధికారులు పులి పాద ముద్రల కోసం అన్వేషించారు. నస్తూర్పల్లి, వీరాపూర్ అడవిలో ట్రాప్ కెమె రాలు అమర్చినట్లు తెలిపారు. అటవీ సమీప గ్రామాల ప్రజలను అప్ర మత్తంగా ఉండాలని సూచించారు. కాటారం రేంజి అధికారి స్వాతి, కాటా రం, మహాదేవపూర్, డిప్యూటీ రేంజి అధికారులు సురేందర్, రాజేశ్వర్, సిబ్బంది పాల్గొన్నారు.





మేడారంలో సందర్శకుల రద్దీ

- వనదేవతలను దర్శించుకున్న ఎస్పీ శబరీష్
- ఆదివాసీ మ్యూజియంను సందర్శించిన సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్
- జూనియర్ కాలేజ్, లక్షిట్టెపల్లి విద్యార్థులు
- 3వ రోజు పౌష్టికాహారం పంపిణీ చేసిన ఐసీడీఎస్ అధికారులు

నవతెలంగాణ -తాడ్వాయి

మేడారం మినీ జాతరకు 3వరోజు శుక్రవారం కూడా భారీగా సందర్శకులు మొక్కులు చెల్లించుకున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా సరిహద్దు రాష్ట్రాల నుండి కూడా సందర్శికులు అధిక సంఖ్యలో హాజరయ్యి వనదేవతలను దర్శించుకుంటున్నారు. పూజార్ల సంఘం అధ్యక్షులు సిద్దబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో పూజారులు, ఎండోమెంట్ ఈవో రాజేంద్రం ఆధ్వర్యంలో ఎండోమెంట్ సిబ్బంది దగ్గర ఉండి దర్శనాలు చేయిస్తున్నారు. మొదట జంపన్న వాగులో పుణ్య స్నానాలు ఆచరించి గద్దెల వద్దకు చేరుకుని వనదేవతలకు పసుపు కుంకుమ చీరే సారే సమర్పించి ప్రత్యేక మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అటవీ ప్రాంతంలోకి వెళ్లి వంటా వార్పు చేసుకుని విందు భోజనాలు ఆరగించి, తిరిగి ఎవరి ప్రాంతాలకు వారు వెళ్తున్నారు.

మేడారం మినీ జాతరకు శుక్రవారం ములుగు జిల్లా ఎస్పీ శబరీష్, డీఎస్పీ రవీందర్, క్రైమ్ బ్రాంచ్ డీఎస్పీ కిషోర్ కుమార్, ములుగు సిఐ వి శంకర్, పస్రా సిఐ గద్ద రవీందర్ హాజరై వనదేవతలను దర్శించుకున్నారు. పూజారులు, ఎండోమెంట్ అధికారులు డోలు వాయిద్యాలతో ఆదివాసి సాంప్రదాయాల ప్రకారం ఘనంగా స్వాగతం పలికారు. సమ్మక్క-సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు వనదేవతలకు ప్రత్యేక మొక్కులు చెల్లించారు. అనంతరం ములుగు జిల్లా ఎస్పీ శబరిస్, మిగతా పోలీస్ అధికారులకు పూజారులు, ఎండోమెంట్ అధికారులు సన్మానించారు. ఎస్పీ శబరీష్ మాట్లాడుతూ మినీ జాతరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా జాతర విజయవంతానికి పోలీస్ అధికారులు కృషి చేస్తున్నట్టు చెప్పారు. వచ్చే సంవత్సరం మహా జాతరను కూడా ప్రణాళిక ప్రకారం మెరుగైన సౌకర్యాలు అందిస్తూ జాతర విజయవంతానికి కృషి చేస్తామన్నారు.

అలాగే మంచిర్యాల జిల్లా లక్షిట్టెపల్లి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు మినీ మేడారం జాతర సందర్భంగా ఆదివాసీ మ్యూజియంను సందర్శించారు. ఆదివాసి జీవన విధానం వారు వాడిన వస్తువులు పూర్వ నాగరికతకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. వనదేవతల జీవిత చరిత్ర ఆదివాసి సంస తి సాంప్రదాయాల గురించి నేటి భవిష్యత్ తరానికి ఉపయోగపడేలని అసిస్టెంట్ క్యూరేటర్ కర్సం రవి విద్యార్థులకు వివరించారు. ఉపాధ్యాయులు మ్యూజియం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు పౌష్టికాహారం అందజేత

మినీ మేడారం జాతరలో భక్తులు చిన్న పిల్లలతో మన దేవతల దర్శనానికి రావడంతో, చిన్నపిల్లలు నిరసించి పోకుండా ఐసిడిఎస్ అధికారులు మూడో రోజు శుక్రవారం కూడా పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఇన్చార్జి సీడీపీఓ విజయ, సూపర్వైజర్లు రమా శారద సోషల్ వర్కర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు

జాతంకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చి వనదేవతలను దర్శించుకుని విడిది ప్రదేశాల్లో చెత్తాచెదారాన్ని వదిలేసి వెళుతున్నారు. ములుగు జిల్లా పంచాయతీ అధికారి (డిపిఓ), ఓంటేరు దేవరాజ్ దగ్గరుండి పారిశుధ్యం పనులు నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఎంపీఓ శ్రీధర్ రావతో కలసి మేడారంలో రద్దీగా ఉండే పలు ప్రాంతాలు పరిశీలించి చెత్తాచెదారం కళేబరాలను తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఈగలు, దోమలు వృద్ధి చెందకుండా రసాయనాలను పిచికారి చేస్తున్నారు. గత జాతరలో కంటే ఈసారి మినీ జాతరకు పారిశుధ్య పనులను క్లీన్ అండ్ గ్రీన్‌గా నిర్వహిస్తున్నారు. తాత్కాలిక కూలీల ద్వారా మేడారంలో ప్రత్యేక పారిశుధ్య పనులు ముమ్మరంగా నిర్వ హిస్తున్నారు. మేడారం, రెడ్డిగూడెం, జంపన్న వాగు, ఆర్టీసీ బస్టాండ్ చిలకలగుట్ట, కొంగల మడుగు, గద్దెల ప్రాంగణం, శివరాం సాగర్ ఏరియా, ప్రాంతాలలో రోడ్ల వెంట పిచ్చి మొ క్కల తొలగింపు, సైడ్ కాలువలు క్లీన్ చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, గుడి చుట్టు ప్రక్కల, తాడ్వాయి రోడ్డు మార్గం, కాటేజీలలో కూడా పరిసరాలు పరిశుభ్రం చేయిస్తున్నారు.



ఎన్పీడీసీఎల్, డీఈ పులుసం నాగేశ్వరరావ సందర్శన

మేడారం మినీ జాతరలో వనదేవతలను శుక్రవారం ములుగు జిల్లా ఎన్పీడీసీఎల్ డీఈ, ఆదివాసి ఉద్యోగ సంఘాల రాష్ట్ర నాయకులు, పులుసుం నాగేశ్వరావు సతీసమేతంగా దర్శించుకున్నారు. పూజారులు, ఎండోమెంట్ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. సమ్మక్క- సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు వనదేవతలకు మొక్కు లు చెల్లించారు. అనంతరం పూజారులు ఎండోమెం ట్ అధికారులు సన్మానించారు.

స్థానిక సీఐ గద్ద రవీందర్ సందర్శన

స్థానిక (పస్రా) సీఐ గద్ద రవీందర్ కుటుం బ సభ్యులు, బంధుమిత్రులు ఆయన సర్కిల్లో విధులు నిర్వహించే పోలీసులు, ఇంటెలిజెన్స్ పోలీసులతో కలిసి శుక్రవారం వనదేవతలను దర్శించుకున్నారు. పూజారులు, ఎండోమెంట్ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికి సన్మానిం చారు. సీఐ రవీందర్ మాట్లాడుతూ వనదేవ తల సన్నిధిలో విధులు నిర్వహించడం మహా భాగ్యంగా భావిస్తున్నట్లు తెలిపారు. వచ్చే సంవత్సరం మహా జాతరలో కూడా ఎలాంటి సమస్యలు లేకుండా ప్రజలకు మెరుగైన సేవలందిస్తామని తెలిపారు.







యంత్రాలు వినియోగించి లక్ష్యాలు సాధించాలి

- గైర్ హాజరు శాతాన్ని తగ్గించాలి
- సింగరేణి సీఎండీ ఎన్ బలరాంనాయక్

నవతెలంగాణ -కోల్‌బెల్ట్/గణపురం



భూపాలపల్లి ఏరియాలో యంత్రాల వినియోగాన్ని పెంచి నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించాలని సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరామ్‌నాయక్ అన్నారు. శుక్రవారం వారం సీఎండీ భూపాలపల్లి ఏరియాను డైరెక్టర్ సత్యనారాయణ, డైరెక్టర్ (ఈఅండ్ఎం), ఎల్‌వి సూర్యనారాయణ డైరెక్టర్(ఆపరేషన్స్), కొప్పుల వెంకటేశ్వర్లు డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్)తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యో గులు అందరూ కేటాయించిన విధులను తప్పని సరిగా నిర్వర్తించాలని అన్నారు. లక్ష్యసాధనకు అవ సరమైన వనరులను, ఎస్‌డి ఎల్ యంత్రాలను, పరికరాలను ఏర్పాటు చేస్తామని అన్నారు. సింగరేణి ఆసుపత్రుల ఉత్తమ నిర్వహణకు మిలిటరీ డాక్టర్‌ను నియమిస్తామన్నారు. సంస్థలో మహిళా ఉద్యోగులు పెరుగుతున్న సందర్భంగా వారికి కావాల్సిన అన్ని ఏర్పాట్లను సంస్థ చేస్తుందని అ న్నారు. మహిళా ఉద్యోగులు ఉత్పత్తి ఉత్పాదకతకు కృషి చేయాలని, భూగర్భ గనుల్లో కూడా ఉత్పత్తి ఉత్పాదకు తోడ్పడాలని సూచించారు. సంస్థలో చేరిన మహిళలకు ఈపీ ఆపరేటర్లుగా వెళ్లడానికి అవకాశం ఉందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం నిర్దే శించిన 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి దిశగా కృషి చేయాలని ఆదేశించారు. ఏరియాలోని వివిధ గను లలో కార్మికులతో కలిసి మాట్లాడి వారి సాధక, బాధకాలను విని, వాటికి సానుకూలంగా స్పం దించారు. అలాగే కేటీకే ఓసీ-త్రి గనిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓసీ3 పరిసర గ్రామస్తులతో మా ట్లాడి వారు ఇచ్చిన వినతి పత్రాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి, మనోహర్ జీఎం (సిపిపి), రఘునాథ రెడ్డి జీఎం (యు జి మైన్స్), ఎస్ ఓ టు జి ఎం కవీంద్ర, కేటికే ఓసి టు ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకట రామ రెడ్డి , కేటీకే వన్ గ్రూప్ ఏజెంట్ వెంకట రమణ, కేటీకే -5 మేనేజర్ జాకీర్ హుస్సేన్, గుర్తింపు సంఘం ఏఐటీయుసి జనరల్ సెక్రటరీ కొరిమి రాజ్‌కుమార్, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయుసీ జనరల్ సెక్రటరీ రాజేందర్, ప్రాజెక్ట్ ఆఫీసర్ బిక్షమయ్య, మేనేజర్స్ శ్రీనివాస్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

సీసీఐ కొనుగోలు చేపట్టి రైతులను ఆదుకోవాలి

- రైతు సంఘం జిల్లా కార్యదర్శి చింతల రజనీకాంత్

నవతెలంగాణ-చిట్యాల



సీసీఐ కొనుగోలు నాలుగు రోజులుగా నిలిపివేశారని వెంటనే సంబంధిత అధికారులు స్పందించి చిట్యాల మండలంలోని శాంతినగర్ గ్రామ సమీపంలో ఉన్న ఆంజనేయ ఆగ్రో కాటన్ ఇండస్ట్రీలో సీసీఐ పత్తి కొనుగోలు పునరుద్ధరించాలని తెలంగాణ రైతు సంఘం జయశంకర్ జిల్లా కార్యదర్శి చింతల రజనీకాంత్ అన్నారు. శుక్రవారం మండలం లోని శ్రీ ఆంజనేయ కాటన్ మిల్లును సందర్శించి ఆయన మాట్లాడారు. నాలుగు రోజులుగా ప్రామాణిక ఆధార్, సర్వర్ సమస్యల వల్ల పత్తి కొనుగోళ్లు నిలిపి వేశారన్నారు. సమాచారం రైతులకు తెలి యక కొనుగోలు కేంద్రాలకు వచ్చారని, కూలీల పెట్టుబడితో వచ్చిన పత్తిని తిరిగి తీసుకెళ్లలేక ప్రైవేట్ కొనుగోలుదారులకు తక్కువ ధరకే అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. మాచర్ పేరుతో కొర్రీలు పెడుతూ తక్కువ ధరకే పత్తిని అమ్మాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ప్రభుత్వం సాంకేతిక సమస్యలను పున రుద్ధరించాలని డిమాండ్ చేశారు. సంఘం టేకుమట్ల మండల కార్యదర్శి పోత వేణి కుమార్, అధ్యక్షులు వాయిలాల రమేష్, రైతులు జి శ్రీకాంత్, పి దావేందర్ పాల్గొన్నారు.

ఎస్ఐ ఆర్థికసాయం

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండలంలోని పసర గ్రామంలో గత బుధవారం షార్ట్ సర్క్యూటివ్ అగ్ని ప్మాదంలో సర్వస్వం కోల్పోయిన శ్రీ విజయ కిరాణం షాపు కుటుంబ సభ్యు లకు శుక్రవారం స్థానిక ఎస్ఐ అచ్చా కమలాకర్ రూ.5000 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఆపద లో ఉన్న వారిని ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని అన్నారు.

సందర్శకులకు ఉచిత అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండలం బొమ్మపూర్ గ్రామంలో బుధవారం, గురు వారం శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ మినీ జాతర సందర్భంగా వచ్చిన సందర్శకులకు గ్రామస్తులు, దాతల సహకారంతో పూజారి గద్దె నాగరాజు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం కూడా కార్యక్రమం కొనసాగించారు. మంచినీటి సౌకర్యం ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేశారు.మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు పాల్గొని జాతరను విజయవంతం చేసినందుకు బొమ్మపూర్ గ్రామస్తులకు దాతలకు ఆలయ పూజారికి కృతజ్ఞతలు తెలిపారు.

విజయవంతం చేశాం..

- జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్

నవతెలంగాణ - ములుగు



జిల్లాలోని మేడారం, ఐలాపూర్, కొండాయి, మల్యాల గ్రామాల్లో జరుగుతున్న మినీ మేడారం జాతరను జిల్లా అధికారుల సమన్వయంతో విజయవంతం చేశా మని, రానున్న మేడారం మహా జాతరకు ఇదే తరహాలో ఏర్పాట్లు చేసి భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర అన్నారు. శుక్రవారం తాడ్వాయి మండలం మేడారం గ్రామంలోని సమ్మక్క సారలమ్మను ఆయన దర్శించుకున్నారు. ఆలయ పూజార్లు ఆహ్వానం పలికి గద్దెల ప్రాంతంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఐటీడీఏ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. మినీ మేడారం జాతర ను పురస్కరించుకొని ఇప్పటివరకు ఐదు లక్షల మందికి పైగా భక్తులు అమ్మ వాళ్ళని దర్శించుకున్నారని అన్నారు. మినీ మేడారం జరిగే ప్రదేశాలలో మూడు లక్షలకు పైగా భక్తులు దర్శించుకున్నారని తెలిపారు. జాతరకు వచ్చే భక్తులతో పాటు ప్రతి శనివారం, ఆదివారం కూడా అధిక సంఖ్యలో వస్తున్నారని అన్నారు. రానున్న ఆదివారాన్ని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. మేడారం ఈవో రాజేందర్, జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ఎండీ రఫీక్, డీడబ్లూఓ శిరీష, ఐటీడీఏ ఎస్ఓ రాజ్‌కుమార్, తహసీల్దార్లు జగదీశ్వర్, రవీందర్, సృజన్‌కుమార్ పాల్గొన్నారు.

మార్చి 8న జాతీయ లోక్ అదాలత్

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ ఎస్వీపి సూర్య చంద్ర కళ

నవతెలంగాణ -ములుగు



మార్చి 8న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో అత్యధిక కేసుల పరిష్కారానికి బార్ అసోసియేషన్ సభ్యులు కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ ఎస్వీపి సూర్య చంద్ర కళ తెలిపారు. శుక్రవారం ములుగు బార్ అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. సూర్య చంద్ర కళ హాజరై మాట్లాడారు. రాజీ పడదగు కక్షిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా రాజీమార్గం ద్వారా వారి కేసును పరిష్కరించుకునేలా సహాయపడాలని అన్నారు. లోక్ అదాలత్ పట్ల న్యాయ సలహాల కోసం న్యాయ సేవా అధికార సంస్థ లను ఆశ్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి టి కన్నయ్యలాల్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎమ్ వినయ్‌కుమార్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్,అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాచర్ల రాజ్‌కుమార్, న్యాయవాదులు బాలుగు చంద్రయ్య, కొండి రవీందర్, మానస, రాజేందర్, సూర్యం, తదితరులు పాల్గొన్నారు.

అండర్‌పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-జనగామ



బాణాపురం బైపాస్ రోడ్డుపై అండర్ పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని సీపీఐ (ఎం) శాఖ కార్యదర్శి గుండె మల్లేష్ డిమాండ్ చేశారు. బాణాపురం బైపాస్ రోడ్డు వద్ద సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారంనాటికి 22వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో గిద్దెల స్వప్న, తాండ్ర భాస్కర్, గుండెశాలిని, యాదమ్మ, రేణుక తదితరులకు పూలమాలవు వేసి దీక్షలను గుండె మల్లేష్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందలాదిగా ఈ దారిగుంట ప్రజలు ప్రతిరోజు వెళుతుంటారన్నారు. అండర్ ప్రాస్ బ్రిడ్జి నిర్మించకపోతే అనేక ప్రమాదాలు వాటిలోతాయని అన్నారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక ఎమ్మెల్యే స్పందించి అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. లేకుంటే సీపీఐ(ఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

అధిక ధరల వసూళ్లపై వైన్స్‌షాపుపై ఫిర్యాదు

నవతెలంగాణ-లింగాలఘణపురం

మండలంలోని నెల్లుట్ల గ్రామంలో శ్రీ సాయి వైన్స్ వారు బెల్ట్ షాపులు నిర్వహించే వారికి మద్యాన్ని ఎంఆర్‌పీ రేట్లకు కాకుండా అదనంగా డబ్బులు వసూలు చేస్తూ దోపిడి వ్యవస్థకు కారణమవుతున్నారని కలెక్టరేట్ ఏవోకు మాదిగ సంక్షేమ పోరాట సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఫిర్యాదు చేశారు.

పెద్దమ్మగుడి నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని కేసిరెడ్డిపల్లే లో పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి గ్రామానికి చెందిన సామాజిక సేవాకర్త ఇమ్మడి జితేందర్ రెడ్డి రూ.30వేలు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సేవ కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకొని ,కేసిరెడ్డిపల్లేలో ముదిరాజుల పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి విరాళం అందించానన్నారు. ఈ కార్యక్రమంలో నీలా అంజనేయులు, నీల బాపిరాజు, బుర్రి నర్సింలు, చొప్పరి కృష్ణ, నీల మధు, జక్కుల మల్లయ్య, నీల కుమార్, గోనెల వంశీ, సాయి, కాపర్తి హరిప్రసాద్ పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతి వేడుకలకు తరలిరావాలి

నవతెలంగాణ-పాలకుర్తి



గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా పండుగ వాతావరణాన్ని తలపించేలా నిర్వహించేందుకు ఏర్పాట్లను పూర్తి చేశామని, జయంతి వేడుకలను విజయవంతం చేసేందుకు గిరిజనులు వేదాదిగా తరలిరావాలని సేవాలాల్ ఉత్సావ కమిటీ అధ్యక్షులు జాటోతు హమ్యా నాయక్ గిరిజనులను కోరారు. శుక్రవారం పాలకుర్తిలో హమ్యా నాయక్ మాట్లాడుతూ పాలకుర్తి లో గల సేవాలాల్ మందిర నిర్మాణం వద్ద సేవాలాల్ 286వ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో పాలకుర్తిలో నిర్వహించే జయంతి వేడుకలకు గిరిజన మహిళలు గిరిజన వేషధారణతో వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. సేవాలాల్ జయంతిని రాజకీయాలకతీతంగా ఉదయం 9 గంటలకు భోగ్ బండారో కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యానారాయణ, సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు లావుడియా భాస్కర్ నాయక్, ధరావత్ సురేష్ నాయక్, ధారావత్ రాజేష్ నాయక్, లకావత్ రవి నాయక్, గుగులోతు కిషన్ నాయక్, గుగులోతు యాకు నాయక్, భూక్య శ్రీను నాయక్, బోడ మహేందర్ నాయక్ లతో పాటు గిరిజన నాయకులు పాల్గొన్నారు.

మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

నవతెలంగాణ-పాలకుర్తి



మైనర్లు వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని పాలకుర్తి సిఐ గట్ల మహేందర్ రెడ్డి స్పష్టం చేశారు. మండల కేంద్రంలో ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి వాహనం నడపడంతో శుక్రవారం సిఐ పాఠశాలను సందర్శించి పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులకు, విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మైనర్ విద్యార్థులు వాహనాలు నడిపే సందర్భంగా ప్రమాదాలు జరిగితే ఆప తల్లిదండ్రులే బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. చదువుకోవాలి తప్ప వాహనాలు నడిపి జీవితాలను నాశనం చేసుకోరాదని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులను ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. లక్ష్య సాధన కోసం విద్యార్థిని, విద్యార్థులు విద్యలు రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాయం శోభారాణి, ఉపాధ్యాయులు ఓరుగంటి రమేష్, గుగులోతు బలరాం నాయక్, అన్నావజ్జుల నరసింహమూర్తి, బైకానీ వెంకటయ్య, తమ్మి మధు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ యువజన సంఘం కమిటీ

నవతెలంగాణ-లింగాలఘణపురం



మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం శుక్రవారం నూతన కమిటీ విజయవంతంగా ఎన్నికైంది. నూతన కమిటీ గౌరవ అధ్యక్షులు ప్యాట పక్కీరయ్య, గట్టగల్ల రాములు, అధ్యక్షులు కుంటి రాంచందర్, ఉపాధ్యక్షులు గట్టగల్ల పెద్ద రాజయ్య, ప్యాట రాములు, గట్టగల్ల యాదగిరి, ప్రధాన కార్యదర్శి గట్టగల్ల సంజీవ, కార్యదర్శి రాగల్ల ఎల్లేష్, కోశాధికారి ప్యాట నరేష్, కార్యవర్గ సభ్యులు గట్టగల్ల యాకయ్య, ముత్యాల జహంగీర్, గండి స్వామి, మేడ తిరుమలయ్య, బర్రె మల్లేష్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కొత్త నాయకత్వం సమాజ సేవకు అంకితభావంతో పనిచేస్తుందని ఆశిస్తున్నాం. మీ అందరి సహకారంతో సంఘం అభివృద్ధి కోసం కషి చేస్తామన్నారు.

కులగణన సర్వేలో మున్నూరుకాపులకు అన్యాయం

నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వేలో మున్నూరు కాపులకు అన్యాయం జరిగిందని మున్నూరు కాపు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్ల రాజు ఆవేదన వ్యక్తంచేశారు. శుక్రవారం పాలకుర్తిలో రాజు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జరిపిన కులగణన సర్వేలో 13 లక్షల మంది జనాభా కలిగి ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిందని తెలిపారు. తెలంగాణ జనాభాలో మున్నూరు కాపులు మూడుశాతం ఉన్నారని, 2014 సంవత్సరంలో 18శాతం ఉన్న మున్నూరు కాపులు మూడు శాతానికి ఎలా పడిపోయారని ప్రశ్నించారు. గత ప్రభుత్వం మున్నూరు కాపులు రాష్ట్రంలో 28 లక్షల మంది ఉన్నారని జనాభా లెక్కలు చూపిందని, 2025 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలో మున్నూరు కాపులు సుమారు 42 లక్షల మంది ఉండాలని అన్నారు.

4 కోట్ల 20 లక్షల రాష్ట్ర జనాభాలో మున్నూరు కాపులు 12 శాతం ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వేలో మూడు శాతానికి కుదించిందని ఆందోళనచెందారు. కుల గణనలలో రీ సర్వే చేయించి మున్నూరు కాపులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని రాజు డిమాండ్ చేశారు.

అంతర్జాతీయ కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-పాలకుర్తి



అంతర్జాతీయ కరాటే పోటీల్లో మండలంలోని శాతాపురం క్రాస్‌రోడ్ బాల సరస్వతి కేరళ విజన్ మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభను కనబరిచి మెడల్స్ సాధించారని కరాటే మాస్టర్ బానోతు బాలు కుమార్ తెలిపారు. శుక్రవారం బాలు కుమార్ మాట్లాడుతూ ఇటీవలే హైదరాబాద్ ఎల్‌బీనగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన అంతర్జాతీయ రెడ్‌స్టార్ కుంగ్‌ఫూ కరాటే పోటీల్లో బానోతు వరుణ్ కుమార్, దేవిక బంగారు, వెండి పథకాలు సాధించాలని తెలిపారు. అంతర్జాతీయ కరాటే పోటీల్లో ప్రతి గర్వం కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ సింధు ప్రశాంతి, ఉపాధ్యాయులు ప్రశాంత్, లావణ్య, రంజు షా, అభిం, సల్మాన్ లు అభినందించారు.

ఆహార భద్రత నియమాలు పాటించకుంటే చర్యలు : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో ఆహార పరిరక్షణ, ప్రమాణాల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, డీసీపీ రాజమహేంద్రనాయక్‌లతో కలిసి కలెక్టర్ ఆహార భద్రతపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆహార భద్రతపై ఆహార తయారీ, విక్రయదారులకు ముందుగా అవగాహన కార్యక్రమం చేపట్టాలని ఆహార భద్రత అధికారులకు సూచించారు. ముందుగా యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలని, షెడ్యూలు కూడా ఇవ్వాలని, సంబంధిత అధికారులకు సూచించారు. వినియోగదారులను ఆకర్షించేందుకు ఆహారంలో వినియోగిస్తున్న హానికర రంగులు, నిషేధిత మయనిస్ వినియోగిస్తే జరిగే పరిమాణాలపై విక్రయ దారులకు శిక్షణ కార్యక్రమం కూడా ఏర్పాటు చేయాలన్నారు. ఆహార భద్రత కై సంబంధిత అధికారులతో టాస్క్ ఫోర్స్ బందం ఏర్పాటు కావాలని, విస్తృత తనిఖీలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అధికారులు డాక్టర్ మల్లికార్జున రావు, ఫ్లోరెన్స్ , రామారావు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, జిల్లా అధికారి వినీల్, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు సాధిక్ అలీ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో అభివృద్ధి పనులను పూర్తిచేస్తాం : కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

పాఠశాలల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ అన్నారు. కలెక్టరేట్‌లో వీసీ ద్వారా పీఎంశ్రీ, సమగ్ర శిక్ష పథకాల అమలు తీరుపై శుక్రవారం హైదరాబాద్ నుండి పాఠశాల విద్యా డైరెక్టర్ నర్సింహారెడ్డితో కలిసి రాష్ట్ర విద్యా శాఖ సెక్రెటరీ యోగితరాణా జిల్లా కలెక్టర్‌లతో సమీక్షించారు. ఈ వీసీలో అదనపుకలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ పాఠశాలల విద్యా శాఖ అధికారులతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో పీఎంశ్రీ క్రింద ఎంపిక చేయబడిన 15 పాఠశాలల్లో వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం విడుదల చేయబడిన నిధులు, అలాగే జిల్లాలోని అన్నిపాఠశాలల్లో అభివృద్ధి పనులు సమగ్రంగా నిర్వహించడానికి సమగ్ర శిక్ష క్రింద కేటాయించిన నిధులు, వాటి వినియోగంపై పలు సూచనలు చేశారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన అభివద్ధి పనులు ఈ ఆర్థిక సంవత్సరంలోనే పూర్తి చేయాలని రాష్ట్ర విద్యాశాఖ సెక్రెటరీ అధికారులను ఆదేశించగా పనులు వేగవంతం చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. వివిధ పనులను మంజూరు చేయడం జరిగిందని, నాణ్యత ప్రమాణాలను పర్యవేక్షిస్తున్నామన్నారు. పనులను నిర్ణీతసమయంలో పూర్తిచేసి నివేదిక అందజేస్తామన్నారు. అనంతరం హెచ్‌ఎంలతో కలెక్టర్ సమీక్షించారు. పాఠశాలల్లో చేపడుతున్న అభివద్ధి పనుల ప్రగతి వేగవంతంగా ఉండాలని, సోలార్ ఫెన్సింగ్ చేపట్టాలన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. గ్రీనరి కొరకు మొక్కలు నాటించాలని, ఫుడ్ కోర్ట్‌ఏర్పాటు చేసి కూరగాయల పెంపకం చేపట్టాలన్నారు. పాఠశాలతలుపులు, కిటికీ తలుపులు మరమ్మత్తు చేయించాలన్నారు. హైమాస్ లైట్స్ ఏర్పాటు చేయాలన్నారు. విజ్ఞానాన్ని అందించేందుకు విద్యార్థులతో చరిత్రాత్మక ప్రదేశాలు, ప్రాజెక్టులు, ఉన్నత విద్యాలయాలను సందర్శింప చేయాలన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా విద్యాశాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్‌లతో అనుసంధానానికి ఆమడదూరంలో డీసీఓ కార్యాలయం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలతో జిల్లా కేంద్ర కార్యాలయానికి అనుసంధానం లేకపోవడంతో క్షేత్రస్థాయిలో జరిగే కార్యక్రమాల అమలు, సమస్యలు, ప్రభుత్వ పథకాల వివరాలు రైతులకు అందించేందుకు , సమస్యలను ప్రభుత్వానికి నివేదించడానికి డీసీఓ కార్యాలయం అనుసంధానం కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పీఏసీఎస్‌ల గురించి సహకారశాఖ జిల్లా కార్యాలయంలో కనీస సమాచారం లేకపోవడం, మండల స్థాయిలో ఉన్న సహకార సంఘాలలో ఏమి జరుగుతుందో కలెక్టరేట్‌లోని జిల్లా కేంద్ర కార్యాలయంలో ఉన్న అధికారులకు తెలియడం లేదు. జనగామ జిల్లాలోని 14 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పరిధిలో ఐదు సంవత్సరాల్లో ఎంత మంది రైతులకు రుణాలిచ్చారో, రికవరీ ఏ విధంగా ఉందో, ఎంత శాతం వసూలయ్యాయో డిసిఓ కార్యాలయంలో ఎవరికీ తెలియకపోవడం ఆందోళనను కలిగించే అంశం.

జిల్లాలోని 14 సంఘాల్లో 1,03,630 మంది రైతులు సభ్యులుగా ఉన్నారు. ఒక్కో సంఘంలో పాలవకవర్గంతో పాటు ఒక సీఈవో, ఇతర సిబ్బంది ఉంటారు. ఈ సంఘాలన్నింటినీ పర్యవేక్షణ చేసేందుకు జనగామ కలెక్టరేట్ లో జిల్లా సహకారశాఖ అధికారి ఉన్నారు. జిల్లా కార్యాలయంలో డిసిఓతోపాటు 14 సంఘాల్లో ఆర్థిక లావాదేవీలను పరిశీలించేందుకు ఒక ఆడిటర్, క్రెడిట్, ఎస్టాబ్లిష్మెంట్, నాన్ క్రెడిట్ అనే మూడు సెక్షన్లు, ఒక్కో సెక్షన్ కు ఒక్కో సూపరింటెండెంట్ తో పాటు 15 మంది సిబ్బంది, మరో ఇద్దరు న4వ తరగతి ఉద్యోగులు పనిచేస్తున్నారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల్లో జరిగే కార్యకలాపాలను ఈ బృందం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంది. నిధులు పక్కదారి పట్టకుండా కనిపెట్టడం ఈ బందం బాధ్యత.

కలెక్టరేట్‌లో ఇంత వ్యవస్థీకతమైన కార్యాలయంలో 14సంఘాలకు సంబంధించి ఎలాంటి సమాచారం లేదు. ఆర్థిక లావాదేవీలపై యజమాయిషీ లేదు. అందుకే ఇప్పటికే పలు పీఏసీఎస్ లలో నిధులు పక్కదారి పట్టినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రఘునాథపల్లి మండలం కంచనపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో భారీ కుంభకోణం బట్టబయలైంది. లింగాలగణపురం మండలం కళ్లెం పిఎసిఎస్ లో నిధుల గోల్మాల్‌పై విచారణకు అధికారులు ఆదేశించారు. ఇంకా ఒకటి రెండు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో చేతివాటం జరిగినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.

పిఎసిఎస్‌ల డి సి ఓ కు అనుసంధానమే లేదు

జిల్లాలోని 14 పీఏసీఎస్‌లలో జరుగుతున్న లావాదేవీలకు సంబంధించి 'ఇంటలెక్టివ్' అనే సాఫ్ట్వేర్ వాడుతున్నారు. కానీ ఈ సాఫ్ట్‌వేర్ తో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యకలాపాలను పర్యవేక్షణ చేయాల్సిన కలెక్టరేట్ లో కొలువుదీరిన జిల్లా సహకార శాఖ కార్యాలయానికి అనుసంధానమే లేదు. ఈనెల 7న కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కలెక్టరేట్లో ఆకస్మిక తనిఖీలు జరిపిన సందర్భంగా కూడా అత్యధికంగా అనుమతి లేకుండా గైరాజరైన ఉద్యోగులు ఈ శాఖకు సంబంధించిన వారే ఉండడం గమనార్హం.

అనుసంధానానికి చర్యలు : రాజేందర్ రెడ్డి, డీసీఓ

జిల్లాలోని ప్రాథమిక సహకార సంఘాలతో తమకు ఎలాంటి సమాచార జాప్యం లేదు. ఆయా సంఘాల కార్యకలాపాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూనే ఉన్నాం. పిఏసిఎస్‌ల సాఫ్ట్వేర్ ఇంటలెక్టివ్‌తో డిసిఓ కార్యాలయం అనుసంధానం చేయాలని సాంకేతిక నిపుణులకు చెప్పాం.

అధికారులకు అన్నీ తెలుసు : సీఈఓ, పీఏసీఎస్

పీఏసీఎస్ సాఫ్ట్‌వేర్‌తో డీసీఓ కార్యాలయానికి అనుసంధానం లేదు కానీ అన్ని విషయాల్లో పర్యవేక్షణ చేసేది అక్కడి నుండే అని జిల్లా కేంద్రానికి సమీపంలోని పీఏసీఎస్ సీఈవో తెలిపారు.పీఏసీఎస్ సాఫ్ట్‌వేర్‌తో కేవలం డీసీసీబీ బ్యాంకుకు మాత్రమే సంబంధం ఉంటుంది. కానీ అన్నివిషయాల్లో మా సుప్రీం మాత్రం డిసిఓ కార్యాలయం మాత్రమే. పిఏసిఎస్‌ల్లో జరిగే వ్యవహారాలన్నింటికీ సంబంధించిన రికార్డులు వివరాలు డీసీఓ ఆఫీస్ లో ఉంటాయి.

ఎస్సీ వర్గీకరణ ప్రతిపాదనల నివేదిక ప్రతుల దగ్ధం

నవతెలంగాణ-జనగామ




ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమీషన్ షమీమ్ అక్తర్ ఇచ్చిన ఎస్సీవర్గీకరణ ప్రతిపాదనల నివేదికల ప్రతుల మాల సంఘాల ఆధ్వర్యంలో దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బిఆర్. అంబేద్కర్ చౌరస్తాలో మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాల మహానాడు జనగామ కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ ప్రతిపాదన ల కోసం కమీషనర్ షమీమ్ అక్తర్ ప్రభుత్వానికి అందజేసిన ప్రతిపాదనల ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ టీచర్ మేకల శంకరయ్య సంజీవయ్య ఔన్నత్యాన్ని కొనియాడారు. సంజీవయ్య ని సమాజం మరచిపోతుందని, తనలాంటి నిజాయితీ పరుడు ముఖ్యమంత్రిగా సేవలు చేయడం మాల జాతికి, యావత్ భారత దేశానికీ గర్వకారణమన్నారు.

ఈ కార్యక్రమంలో మాల మహానాడు పట్టణ అధ్యక్షుడు గునిగంటి నరేష్, జిల్లా యువజన అధ్య క్షులు గద్ద సాయికుమార్‌లు పాల్గొని మాట్లాడుతూ రాజ్యాంగ విరుద్ధంగా ఎస్సీ వర్గీకరణకు ప్రతిపాదన నివేదికను తయారు చేశారని విమర్శించారు. ఇది రాజ్యాంగ విరుద్ధంగా, ఆర్టికల్ 341 కు భంగం కలిగించే విధంగా ఉందని తెలిపారు. రాష్ట్రంలోఎస్సీ కమిషన్ వేయాలంటే జాతీయ ఎస్సీ కమిషన్ అనుమతితో వేయాలి తప్పా రాష్ట్రాలకు అలాంటి అధికారం రాజ్యాంగంలో లేదన్నారు. ఇలాంటి కమిషన్ ఇచ్చిన తీర్పును కొట్టివేసి వర్గీకరణ నిలిపివేయాలన్నారు. వర్గీకరణను సీఎం ఆమోదిస్తూ ఇది సోషల్ జస్టిస్ డేగా పరిగణించాలనడం సమాంజసం కాదన్నారు. ఆ రోజు సోషల్ జస్టిస్ డేకాదు.. బ్లాక్ డేగా పరిగణించాలని మాలసంఘాల నేతలు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంల తెలంగాణా మాల సంఘాల నాయకులు గునిగంటి చంద్రశేఖర్, ఎడబాట్ల మహేందర్, నాయకులు మేకల నర్సయ్య,గొల్లపల్లి నర్సింహా, మేకల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సమాజ చైతన్యరుషి సేవాలాల్ మహారాజ్

నవతెలంగాణ-పాలకుర్తి





గిరిజనుల ఆరాధ్య దైవం, ఆదర్శ యువ పురుషుడు, గిరిజన సమాజ చైతన్య రుషి సంత్ సేవాలాల్ మహారాజ్. సేవాలాల్ జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం గిరిజన సమాజానికి స్ఫూర్తిదాయకం. తెలంగాణలో వివిధ శాఖల లో ఉద్యోగులుగా పనిచేస్తున్న గిరిజనులకు ప్రభుత్వం సేవాలాల్ జయంతి సందర్భంగా ప్రత్యేక సెలవు దినాన్ని ప్రకటించింది. తెలంగాణలోనే సేవాలాల్ మహారాజ్,మొదటి ఆలయం పాలకుర్తి మండలంలోని టీఎస్‌కే తండాలోనే ఉండడం విశేషం. 20 ఏళ్లుగా పూజారి ధరావత్ మంగ్యానాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. నేడు సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాలను పాలకుర్తిలో గల సేవాలాల్ నిర్మాణ మందిరంతో పాటు టీఎస్‌కే తండాలో గిరిజనులు సేవాలాల్ జయంతి వేడుకలను నిర్వహించేందుకు ఏర్పాట్లను పూర్తి చేశారు.

ఉమ్మడి రాష్ట్రంలోని అనంతపురం జిల్లాలో గుత్తితండాలో ధర్మాని యాడి, భీమానాయక్ దంపతులకు 1739 ఫిబ్రవరి 15న సేవాలాల్ మహారాజ్ జన్మించాడు. సమాజంలో సాంఘిక దురాచారాలు, వ్యసనాలు రూపుమాపేందుకు యువతను చైతన్య పరుస్తూ స్వయం ఉపాధి అవకాశాల వైపు ప్రయాణించే విధంగా కృషిచేసిన చైతన్య శీలి సేవాలాల్ మహారాజ్. ఆదర్శ గ్రామాలను తయారు చేసేందుకు యువతను ప్రోత్సహిస్తూ పెద్దలను గౌరవించే విధంగా యువత కోసం అనేక కార్య క్రమాలు నిర్వహించాడు. ఎనిమిది దశాబ్దాలుగా నిలుస్తున్న కీర్తిని భావితరాలకు అందించడం సేవాలాల్ స్ఫూర్తి. గిరిజనులను చైతన్య పరుస్తూ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలనే లక్ష్యంతో గిరిజనులకు బాసటగా నిలిచారు. వృక్ష సంపదను కాపాడేందుకు శ్రీకారం చుట్టారు. నీటిని సంరక్షిస్తూ ప్రకతిని కాపాడాలని గిరిజన సమాజాన్ని చైతన్యం చేశాడు. బంజారా భాషా సంస్కృతిని రక్షించి గౌరవించాలని సమిష్టి

జీవన విధానాన్ని, మూఢనమ్మకాలను విడనాడి అభివద్ధి కోసం నిత్యం శ్రమించిన వ్యక్తి సేవాలాల్ మహారాజ్.. సేవలాల్ పోరాటాల స్ఫూర్తితో సేవాలాల్ కళలను అమలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తున్నది. పశు, ఆటవీ సంపద ఆదర్శ గ్రామాలు తదితర అంశాలపై తెలంగాణ ప్రభుత్వం దష్టి కేంద్రీకరిస్తూనే అమలు చేయడం స్ఫూర్తిదాయకం.

అర్ధాంతరంగా నిలిచిన ఆలయ నిర్మాణ పనులు

సేవాలాల్ ఆలయ నిర్మాణానికి సుమారు ఐదు కోట్లు కావలసి ఉండగా గత పాలకులు కోటీ 10 లక్షలు కేటాయించడంతో ఆలయ నిర్మాణ పనులు బేస్మెంట్ వరకే నిలిచిపోయాయి. సరిపడా నిధులు లేకపోవడంతో పనులు అర్ధాంతరంగా నిలిచాయని గిరిజనులు తెలిపారు. సేవాలాల్ ఆలయ నిర్మాణానికి గత ప్రభుత్వం రేకులతో నిర్మాణ పనులు చేయాలని యోచించడంతో ఆలయ నిర్మాణం శాశ్వతంగా ఉండాలని కత నిశ్చయంతో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మూడు కోట్ల వ్యయంతో ఆలయాన్ని నిర్మించాలని ప్రతిపాదనలు పంపారని ఆలయ ఉత్సవ కమిటీ నాయకులు తెలిపారు.

నిధులు మంచి ఊరైన వెంటనే పనుల్లో వేగం పెంచుతామని తెలిపారు. సేవాలాల్ ఆలయ నిర్మాణం కోసం 2022-23లో పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల్లో విరాళాల పేరుతో సుమారు 17 లక్షలు ప్రజల నుండి వసూలు చేసినప్పటికీ ఆలయ నిర్మాణ పనుల్లో పురోగతి కనిపించడం లేదని ఆరోపణలు ఉన్నాయి. 2026 లో జరిగే సేవాలాల్ జయంతి వేడుకల సందర్భంగా ఆలయ నిర్మాణ పనులను పూర్తి చేస్తామని ఉత్సాహ కమిటీ నాయకులు తెలిపారు.

సేవాలాల్ జయంతి వేడుకలకు సర్వం సిద్ధం : తహసిల్దార్ శ్రీనివాస్

సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకల సందర్భంగా స్టేషన్ ఘనపూర్ ఆర్డిఓ డిఎస్ వెంకన్న ఆధ్వర్యంలో ఏర్పాట్లను సర్వం సిద్ధం చేశానని తహసిల్దార్ పొట్టబత్తుల శ్రీనివాస్ తెలిపారు. జయంతి వేడుకలను విజయవంతం చేసేందుకు గిరిజనులు వేలాదిగా తరలి రావాల సూచించారు.

స్థలాలు కోల్పోతున్న వారికి పరిహారం చెల్లించాలి

- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి



నవతెలంగాణ-జనగామ

బైపాస్ రింగ్‌రోడ్‌లో వ్యక్తిగత ప్లాట్లను కోల్పోతున్న బాధితులకు తగిన నష్టపరి హారం చెల్లించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శుక్రవారం ప్లాట్లు కోల్పోతున్న బాధితులు కలిసి స్థానిక కలెక్టరేట్‌లో కలెక్టర్‌కు తమకు న్యాయం చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా బాధితులు కాయకష్టం చేసుకుని పిల్లల భవిష్యత్తు కోసం భవిష్యత్ తరాల కోసం అని కొనుక్కున్న ప్లాట్లలో నుండి ఎన్‌హెచ్ రోడ్లు వెళుతుండడంతో వందలాది మంది నష్టపోతున్నామని బాధితులు బోరున విలిపించారు. ప్రస్తుత మార్కెట్ రేటు ప్రస్తుతం గజానికి రూ. 15వేలు పైగా ఉన్నదని, ఆ విధంగా నష్టపరిహారం ఇవ్వాలని, లేకుంటే తీవ్రంగా నష్టపోతామని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. బాధిత ప్రతినిధి బృందంతో కలెక్టర్ రిజ్వాన్‌బాషా మాట్లాడుతూ ఈనెల చివరి వరకు ప్లాట్లు కోల్పోతున్న బాధితులందరూ మీ వద్ద ఉన్న ఆధారాలు, డాక్యుమెంటు టైటిల్ లను అధికారులకు ఇవ్వాలని త్వరలో అందరి జాబితా విడుదల చేస్తామని అలాగే నష్టపరిహారం కూడా మెరుగైన విధంగా ఇప్పించే ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఒకటికి రెండుసార్లు ప్లాట్లు కోల్పోతున్న బాధితుల జాబితాను పరిశీలిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కనకా రెడ్డి మాట్లాడుతూ బాధిత యజమానులకు గజానికి రూ.15వేలు నష్టపరిహారం ఇచ్చిన తరువాతనే పనులు చేపట్టాలన్నారు.జనగామ పట్టణంలోని హైదరాబాద్ హనుమకొండ ఎన్ హెచ్163 రోడ్డు లింకు చేస్తూ 165/బీ జనగామ నుండి దుద్దెడ వరకు నిర్మిస్తున్న రోడ్డులో జనగామ పట్టణ శివారులోని ఏకశిలా పాత హైదరాబాద్ రోడ్డుకు ఇరువైపులా బాధితులు ప్లాట్లు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బైపాస్ రోడ్డు బాధిత ప్లాట్ ఓనర్ల కమిటీ అధ్యక్షులు బూడిది గోపి, ఉపాధ్యక్షులు ఇమ్మడి దేవేందర్ రెడ్డి, గౌరవ సలహాదారులు జోగు ప్రకాష్, ఎండి దస్తగీర్, కార్యదర్శి వేమునూరు రాజేంద్రప్రసాద్, గూడెల్లి కష్టారెడ్డి నల్ల యాదగిరి, నంద వెంకటేష్, అంబటి చిదంబరం, శ్రీనివాస్, ఐల నవీన్ చారి, బచ్చు విశ్వనాథం, జిట్ట నరసింహ, సదాశివుడు, సోర్తి రాములు, ఎం రమాదేవి, దయామని తదితరులు పాల్గొన్నారు.

గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్



నవతెలంగాణ-పాలకుర్తి

గంజాయిని అక్రమంగా తరలిస్తున్న ఇద్దరి వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం సీఐ విలేకరులతో మాట్లాడుతూ మహారాష్ట్ర థానే జిల్లాకు చెందిన అసిస్‌రామ్‌నాయక్ యాదవ్, రాహుల్‌రామ్‌లఖన్‌లు ముంబైలోని మోతే టెక్ ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తుండగా ఒడిస్సా రాష్ట్రం భువనేశ్వర్ కు చెందిన అన్నుతో పరిచయం ఏర్పడిన అనంతరం సులభంగా డబ్బులు సంపాదించాలనే అత్యాశతో 16 ప్యాకెట్లలో 30 కిలోల గంజాయిని రూ.1.80 లక్షలకు కొనుగోలు చేశారని తెలిపారు. కొనుగోలు చేసిన గంజాయితో ట్రైన్‌లో వరంగల్‌కు చేరుకుని అక్కడ నుండి పాలకుర్తికి బస్సులో చేరుకున్నారన్నారు. పాలకుర్తి బస్టాండ్ సమీపంలో అనుమానాస్పదంగా కనిపించడంతో అప్రమత్తమైన పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని బ్యాగులను తనిఖీ చేయగా రూ.7,92,500 విలువగల 31.700 కిలోలగంజాయి లభ్యంకావడంతో స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కిలోగంజాయి రూ.25 వేలకు విక్రయించేందుకు గంజాయి రవాణా దారులు ప్రణాళిక వేసుకున్నారని తెలిపారు. అక్రమంగా గంజాయిని తరలిస్తున్న వ్యక్తులను చాకచక్యంగా పట్టుకున్న ఎస్సై దూలం పవన్ కుమార్ తో పాటు హెడ్ కానిస్టేబుల్ సోమిరెడ్డి, పోలీస్ కానిస్టేబుల్ రాజకుమార్, సురేష్, రవి, సూర్య ప్రకాష్, యాకయ్యలను జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్ అభినందించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నిషేధిత వస్తువు గంజాయిని విక్రయించిన, సేవించిన నేరమని, అలాంటి వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. గంజాయి సేవించడం వల్ల యువత మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు.

గంజాయి రహిత సమాజాన్ని నిర్మించుకునేందుకు యువత నడుం బిగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై యాకూబ్ హుస్సేన్, ట్రైన్ ఎస్సై జిల్లా రాజేందర్ లతోపాటు పోలీస్ కానిస్టేబుల్ పాల్గొన్నారు.

పాడి పరిశ్రమను పెంపొందించుకోవాలి

నవతెలంగాణ-పాలకుర్తి

పాడి పరిశ్రమను పెంపొందించుకోవడంలో రైతులు ప్రత్యేకంగా దష్టి సాధించాలని జిల్లా పశు వైద్యాధికారి రాధా కిషన్ రైతులకు సూచించారు. శుక్రవారం మండలంలోని ఈరవెన్నులో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా మెగా పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ మేలు జాతి పశుసంతతి ద్వారా అధిక పాల దిగుబడి పొందుతూ ఆర్థికంగా లబ్ధి పొందేందుకు రైతులకు దోహదపడుతుందని తెలిపారు. ఉచిత పశు వైద్య శిబిరంలో గర్భకోశ వ్యాధుల నివారణకు చికిత్స నిర్వహించారని తెలిపారు. దూడల ప్రదర్శనతో పాటు పాల ఉత్పత్తులపై పోటీ నిర్వహించామన్నారు. ఉమ్మడి జిల్లా పశుగణాభివద్ధి సంస్థ జిల్లా కార్య నిర్వహణ అధికారి డాక్టర్ వీరమనేని రఘు బాబు మాట్లాడుతూ కేవలం ఆడదూడలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సార్టెడ్ సేమెన్ అందుబాటులో ఉన్నదని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారులు దేవిరెడ్డిఅశోక్‌రెడ్డి, జి రమ్య, ఎం.అనేష్, ఏరియా గోపాల మిత్ర సూపర్వైజర్ ఎంపటి రాజేశ్వర్ రావు, వెంకట య్య, బి.మధుమోహన్, చిక్కుడు సమ్మయ్య, రాగిరి సమ్మయ్య, గోపాల్, సంపత్, రజిత, దివ్య శివప్రసాద్, పశు మిత్ర వి .రజిత గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

రాష్ట్రవ్యాప్త ఆందోళన విజయవంతం చేయాలి

నవతెలంగాణ-జఫర్‌గడ్

ఈనెల 15న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న ఆందోళన కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఉప్పుగల్లు ఆటో యూనియన్ అధ్యక్షులు పులి ధనుంజయ్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఆటో యూనియన్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆందోళన చేస్తున్నట్లు తెలిపారు. ఆటో యూనియన్‌కు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
మహబూబాబాద్
శనివారం ఫిబ్రవరి 15, 2024 www.navatelangana.com



కులాంతర మతాంతర వివాహాలు ప్రోత్సహించాలి

కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు సాదుల శ్రీనివాస్

ప్రేమ జంటకు సన్మానం

నవతెలంగాణ-మహబూబాబాద్

కుల మతాంతర ప్రేమ వివాహాలు చేసుకోవడానికి ముందుకు వస్తున్న యువతను అభినందించి అండగా నిలవాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సాదుల శ్రీనివాస్ గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గుగులోత్ కిషన్ నాయక్ అన్నారు. కుల మతాంతర వివాహితుల ఆత్మీయ అభినందన సభ శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రం పెరుమాండ్ల జగన్నాథం భవన్‌లో కేవీపిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సాదుల శ్రీనివాస్, గిరిజన సామాజిక చైతన్య వ్యవస్థాపక అధ్యక్షులు గూగులోత్ కిషన్ నాయక్ పాల్గొని ప్రేమజంటను అభినందించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల మతాంతర వివాహాలు ప్రోత్సహించాలని, ప్రపంచంలో ఎక్కడా లేని కుల వ్యవస్థ కేవలం భారతదేశం లోనే ఉందన్నారు. కుల నిర్మూలనకు కులాంతర వివాహాలు బాటలు వేస్తాయని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్పష్టంగా పేర్కొన్నారని అన్నారు. కుల దురహంకార హత్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పాలకులను నిలదీయాలన్నారు.ఈ కార్యక్రమంలో మందుల మహేందర్, చీపిరి యాకయ్య యాకోబు, శేషం ప్రశాంత్, నాగెల్లి సురేష్, సోమవారపు ఎల్లయ్య, పులిపాక నాగరాజు, చేపూరి గణేష్, మచ్చ వెంకటేశ్వర్లు, వివాహ జంటలు ముత్యం బాలకృష్ణ-అశ్విని, తేజావత్ రాజేందర్- రాధిక, కొత్తపెల్లి శ్రావణ్‌కుమార్-మనీషా, కాగితపు అశోక్-అనూష ,వంశీ-సనా పాల్గొన్నారు.



ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలి

ఏపీఎం రమణాచారి

నవతెలంగాణ-పెద్దవంగర

ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఏపీఎం రమణాచారి, అంగన్వాడీ సూపర్వైజర్ విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీతులసి మండల సమైక్య కార్యాలయంలో ఆరోగ్యం పోషణపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆకుపచ్చ రంగులో ఉండే కూరగాయలు తీసుకోవడం ద్వారా మానవ అభివద్ధికి, శారీరక ఎదుగుదలకు ఇంతగానో దోహదపడతాయన్నారు. ఆరోగ్య మహాభాగ్యం ఆహారంతోనే ఆరోగ్యం పోషకాలు నష్టపోకుండా వంట చేసే పద్ధతి పిల్లల పోషణ రక్తహీనత అనే అంశాలపై మహిళలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీసీలు జి. సుధాకర్, సుజాత, పద్మమ్మ బి. సుధాకర్, ఎంఎస్‌ఏ ఆశా లతా, ఆపరేటర్ అనిల్, ఎమ్మెస్ ఓబి లీడర్లు ఎమ్మెస్ కార్యదర్శి భద్రమ్మ కోశాధికారి స్వాతి, వివో అధ్యక్షులు పాల్గొన్నారు.

విద్యార్థుల అంతర్గత మార్కుల పరిశీలన

నవతెలంగాణ-మరిపెడ



మరిపెడ మండలంలో ఉన్న పలు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల అంతర్గత మార్కులను గెజిటెడ్ హెడ్ మాస్టర్ అనంతరావు పరిశీ లించారు. శుక్రవారం బయగాని రామ్మోహన్, ఎన్ పవన్‌కుమార్ అంత ర్గత మార్కుల పరిశీలన టీం సభ్యు లతో కలిసి ఆయన మరిపెడ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుండెపుడి, మహాత్మ జ్యోతిబా పూలే మరిపెడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తానంచర్లలో అంతర్గత మార్కుల పరిశీలన చేశారు. ఇందులో భాగంగా ఆయా పాఠశాలల మార్కులను పరిశీలించి, ఉపాధ్యాయ బృందానికి తగిన సలహాలు సూచనలను ఇచ్చారు. కార్యక్రమంలో మండల విద్యాధికారిణి అనితాదేవి, ప్రధానోపాధ్యాయులు మురళీకష్ణ, అనిత, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



ప్రేమ పాటలను బోధించిన వాకర్స్

నవతెలంగాణ-గూడూరు

మండలం కేంద్రంలో ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో స్థాపితమైన అబ్దుల్ కలాం వాకర్ అసోసియేషన్ వారు ప్రేమికుల రోజు దినోత్సవం సందర్భంగా ప్రేమ పాటలను వినూత్నంగా బోధించారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ ఖాసిం, వాకర్స్ అసోసియేషన్ ప్రచార కార్యదర్శి వాంకుడోత్ గోపీనాథ్ మాట్లాడుతూ ప్రేమికుల రోజు అంటూ ఏదీ కూడా ఒకరోజు ఉండదని, ప్రేమ అనేది ప్రతి మనిషికి పుట్టినప్పటి నుండి గిట్టే వరకు భూమిపై ఉన్న సర్వ ప్రాణులను ప్రేమించాలని సూచించారు. నేటి యువత ఒక అబ్బాయి అమ్మాయిని ఒక అమ్మాయి అబ్బాయిని మాత్రమే ప్రేమిస్తూ ఫిబ్రవరి 14న ప్రేమికుల రోజు జరుపుకుంటూ విదేశీ విష సంస్కృతిని అలవాటు పడుతున్నారని, దీనిని అబ్దుల్ కలాం వాకర్ అసోసియేషన్ వారు తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. మనకు జన్మనిచ్చిన తల్లితండ్రులను, మనం జన్మనిచ్చిన పిల్లలను ప్రతి రోజు అనుక్షణం ప్రేమించాలని అప్పుడు మాత్రమే ప్రేమకు సార్ధకత ఏర్పడుతుందని వాకర్స్ సభ్యులు ఒకరినొకరు పుష్పగుచ్చాలు ఇచ్చుకుని ప్రేమ సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ కలాం వాకర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలికి సత్కారం

నవతెలంగాణ-తొర్రూరు

శతాధిక వృద్ధురాలిని స్థానికులు ఘనంగా సత్కరించారు. చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ నాయకురాలు నడిగడ్డ శైలజ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన దుబ్బాక వెంకటమ్మ (103)ను శాలువాతో సత్కరించి పండ్లు అందించి గౌరవించారు. సుదీర్ఘ జీవన యానం చేసిన వృద్ధురాలి పాదాలను కడిగి దీవెనలు తీసుకున్నారు. దుబ్బాక వెంకటమ్మ ఇటీవల 102 సంవత్సరాలు పూర్తి చేసుకుని 103సంవత్సరంలోకి అడుగు పెట్టింది. ఆమెకు ఇద్దరు కుమారులు, కుమార్తె సంతానం ఉన్నారు.ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ ప్రతి మనిషికి నూరేళ్ల ఆయుర్దాయం ఉంటుందని, క్రమశిక్షణ గల జీవన విధానంతో వెంకటమ్మ 103పడిలోకి చేరిందన్నారు. నేటికీ సొంత పనులు చేసుకుంటూ ఆరోగ్యంగా ఉండటం స్ఫూర్తిదాయకమని తెలిపారు. మంచి ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమతో ప్రతి ఒక్కరూ ఆయుర్దాయం పెంచుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యుడు జలకం శ్రీనివాస్, నాయకులు చిత్తలూరి శ్రీనివాస్, దారం ప్రసాద్, చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రతినిధులు పల్లెర్ల రమేష్, కొండ్లే ఉమేష్, ఎనగందుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



వన దేవతలకు మొక్కులు చెల్లించుకున్న భక్తులు

నవతెలంగాణ-గూడూరు



గత మూడు రోజులుగా కొనసాగుతున్న మినీ మేడారం వట్టిగా సమ్మక్క సారలమ్మ జాతర వద్ద భక్తులు శుక్రవారం భారీ సంఖ్యలో మొక్కులు చెల్లించుకున్నారు. వనదేవతల దర్శించుకునేందుకు వివిధ దూర ప్రాంతాల నుండి భక్తులు పోటెత్తారు. ఆదివాసి సంస్కృతీ సాంప్రదాయాల మధ్య జాతరకు వచ్చే భక్తులకు మొక్కులు చెల్లించుకున్నారు. జాతరలో ఎస్సై గిరిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహిస్తున్నారు. అటవీ శాఖ ఫారెస్ట్ రేంజర్ బి సురేష్ ఆధ్వర్యంలో సిబ్బంది జాగ్రత్త చర్యలు చేపట్టారు. జాతరలో ప్రధాన పూజారులు దారం సిద్దు, కారం లక్ష్మయ్య, తాటి సుధాకర్, దారం సురేష్, జాతర కమిటీ అధ్యక్షులు పెనక నాగయ్య, ఈసం సహదేవ్, వాసం భద్రయ్య, సనప వీరస్వామిలు పాల్గొన్నారు.

సేవాలాల్ మందిరంపై వివాదం

- మాజీ ఎమ్మెల్యే దంపతులను అడ్డుకున్న పోలీసులు
- సేవాలాల్ ప్రాంగణ గేటుకు తాళం
- మందిరం ప్రాంతంలో అగ్ని ప్రమాదం
- 144 సెక్షన్ విధించిన పోలీసులు
- ఎమ్మెల్యే వర్సెస్ మాజీ ఎమ్మెల్యే
- నేడు సేవాలాల్ జయంతి
- ప్రభుత్వ ఆధ్వర్యంలో వేడుకలు



నవతెలంగాణ-మహబూబాబాద్

గోర్ బంజారాల ఆరాధ్య దైవమైన సంత్ శ్రీ సేవాలాల్ 286 జయంతి వేడుకల నిర్వహణ మహబూబాబాద్‌లో వివాదాస్పదంగా మారింది. మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి సమీపంలో అనంతారం గ్రామంలో ఉన్న సేవాలాల్ మహారాజు మందిరంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ వర్గాల మధ్య రచ్చ రగులుతుంది. ఈ నెల 15న శనివారం సేవాలాల్ జయంతి వేడుకలకు కాంగ్రెస్, బీఆర్ఎస్ వేరువేరుగా నిర్వహణ ఏర్పాట్లు చేసుకున్నారు.ఈ మందిరాన్ని గత ఏడేండ్ల క్రితం ప్రభుత్వం భూమి 287సర్వే నెంబర్‌లో మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ నాయకత్వంలో నిర్మించారు అది గోర్ బంజారాల మందిరమని బంజారాలలోని అన్ని వర్గాల పెద్దలకు అందరికీ ఆహ్వానాలు పంపి వేడుకలు నిర్వహించారు. అదే క్రమంలో గతవారం రోజులుగా శ్రీ సేవాలాల్ జయంతి వేడుకలు నిర్వహణపై చర్చ జరుగుతుంది. ఈ క్రమంలో ఈనెల 13న సాయంత్రం మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ తన కుటుంబ సభ్యులతో మందిరంలోకి వెళ్లారు. అక్కడ అగ్నిప్రమాదం జరిగి మంటలు రాగా వెంటనే అగ్నిమాపక అధికారులకు పోలీసులకు సమాచారం అదించగా మంటలను ఆర్పేశారు. అక్కడికి వెళ్లిన పోలీసులు శంకర్ నాయక్ కుటుంబ సభ్యులను మందిరం నుంచి బయటికి పంపించి గేటుకు తాళం వేశారు. దీంతో శంకర్‌నాయక్ ఇది కాంగ్రెస్ రౌడీల పని అని, సేవాలాల్ మందిరం తన సొంత ఖర్చులతో నిర్మించాననని, ఇది తన సొంతమని, తన ఇంటిలో నుంచి తనను పోలీసులు దౌర్జన్యంగా బయటికి గెంటివేశారని విమర్శించి వెళ్లిపోయారు. మర్నాడు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే దంపతులు తన అనుచరులతో సేవాలాల్ మందిరం గేట్ తాళాలు పగలగొట్టి లోనికి వెళ్లడానికి ప్రయత్నించగా పోలీసులు, సీఐ దేవేందర్ ఆధ్వర్యంలో అడ్డుకున్నారు. శాంతిభద్రతల సమస్య వస్తుందని, లోపలికి వెళ్లడానికి వీలు లేదంటూ శంకర్ నాయక్‌ను అడ్డుకున్నారు. వెంటనే అక్కడ 144 సెక్షన్ విధిస్తున్నట్లుగా పోలీసులు ప్రకటించారు.

ప్రభుత్వం ఆధ్వర్యంలో వేడుకలు

సంత్‌శ్రీ సేవాలాల్ జయంతి వేడుకలు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ దేశరాంనాయక్ నేతత్వంలో ప్రభుత్వ ఆధీనంలో నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. జయంతి సందర్భంగా శనివారం మహబూబాబాద్‌లో బంజారాల ఆధ్వర్యంలో ఉదయం 10గంటలకు తాసిల్దార్ కార్యాలయం నుంచి సేవాలాల్ మందిరం వద్దకు భారీ ర్యాలీ నిర్వహించి సేవలాల్ మందిరం వద్ద సభ నిర్వహణకు ఏర్పాటు చేశారు. సభ అధ్యక్షులుగా ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్ అతిథులుగా ఎమ్మెల్యే ప్రభుత్వవిప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, ఎంపీ పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్సీలు సత్యవతిరాథోడ్, తక్కెళ్లపల్లి రవీందర్రావు హాజరుకానున్నారు. పూర్తిగా ప్రభుత్వ ఆధ్వర్యంలో సభ నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. దీనికి సంబంధించి ఆహ్వాన పత్రికలను మహబూబాబాద్ పట్టణంలోని బంజారాల ప్రముఖులకు విద్యావంతులకు మేధావులకు పంపించారు.

ఆ మందిరం సంగతి ఏంటంటే

గోరు బంజారాలో అధికంగా ఉన్న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గిరిజన మేధావులు విద్యావంతులు అందరూ కలిసి సంతు శ్రీ సేవాలాల్ మందిర నిర్మాణానికి పూనుకున్నారు. 2020లో ఎమ్మెల్యేగా ఉన్న బానోత్ శంకర్‌నాయక్‌ను ఆశ్రయించగా ఆయన అనంతరం గ్రామ సమీపంలో ఉన్న ఒక ప్రభుత్వ స్థలాన్ని ఎంపిక చేసుకున్నారు. ఆ స్థలాన్ని అప్పటికే అనంతారం గ్రామానికి చెందిన కొంతమంది సాగు చేసుకుంటున్నారు. శంకర్‌నాయక్ వివాదానికి గురైన ఆ గ్రామస్తులలో ఒకరు ఆత్మహత్యాయత్నం చేసుకున్నారు. ఇదే క్రమంలో బానోత్ శంకర్ నాయక్ తన కుమారుడైన సూర్యచంద్ర పేరుతో ట్రస్ట్ ఏర్పాటు చేశారు. ఆ ట్రస్టుకు శంకర్‌నాయక్ చైర్మన్‌గా, మరో నలుగురిని కమిటీ సభ్యులుగా నియమించి రిజిస్ట్రేషన్ చేయించారు. ఏడాది గడవక ముందే ఆ ట్రస్టుకు చెందిన సభ్యులు ఎందుకో గాని దూరం అయిపోయారు. మొత్తం శంకర్‌నాయక్ తానే నిర్వహిస్తున్నారు. ఈ రేపు జరగనున్న వేడుకల సందర్భంగా కాంగ్రెస్ టీఆర్ఎస్ మధ్య వివాదం రగులుకుంది.

మందిరాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది

మహబూబాబాద్‌లోని అనంతారం గ్రామ శివారులో ఉన్న సంతు శ్రీ సేవాలాల్ మందిరం పూర్తిగా ప్రభుత్వ స్థలంలో ఉందని,ప్రభుత్వ అసైన్డ్ భూమి 287 సర్వే నెంబర్లలో నిర్మించారని,అది పూర్తిగా గోర్ బంజారాలకు ప్రభుత్వానికి చెందుతుందని ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళినాయక్ ప్రకటించారు. మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ అక్రమంగా గ్రామ సర్పంచ్‌ను బెదిరించి సేవాలాల్ మందిరానికి ఇంటి నెంబర్ తీసుకుని తన పేరుతో రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, అది చెల్లదన్నారు. సేవాలాల్ మందిరం పూర్తిగా గిరిజనులకు చెందిందని, అది ఎవరి సొంతం కాదని పూర్తిగా గిరిజనులకే హక్కు ఉంటుందని స్పష్టం చేశారు.

ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్

ఆ సేవాలాల్ మందిరం నా సొంతం

మహబూబాబాద్ పట్టణ శివారు అనంతరం గ్రామాల్లో ఉన్న శ్రీ సేవాలాల్ మందిరం పూర్తిగా తన సొంతమని ఎవరి వద్ద చందాలను తీసుకొని నిర్మించలేదని తన సొంత ఖర్చులతో నిర్మించాననిని, కొంతమంది మందిరంపై వివాదాలు సృష్టించి గిరిజనులకు దూరం చేయాలని చూస్తున్నారని మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు రౌడీలుగా వ్యవహరిస్తూ అగ్నిప్రమాద సృష్టించారని అన్నారు. తాను తన ఇంట్లో ఉండగా పోలీసులు దౌర్జన్యంగా తనను గెంటివేసి తాళం వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మానుకోట పోలీసులు దౌర్జన్యంగా నిరంకుశంగా కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఆ మందిరంపై తాను కోర్టుస్టే తీసుకున్నట్లు ప్రకటించారు.

మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

ఉపాధ్యాయుల డిమాండ్లను పరిష్కరించాలి

గురుకుల పనివేళలు మార్చాలి

ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

నవతెలంగాణ కొత్తగూడ



ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, గురుకుల పాఠశాలల్లోని పనివేళలు మార్చాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలోని గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని గురుకులాలను ఒకే మేనేజ్మెంట్ కిందకు తీసుకురావాలని, గురుకుల పాఠశాలలు, మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయ, అధ్యాపకులకు 010పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, గురుకులాల్లో అసంబద్ధమైన పని వేళలను మార్చాలని, డిప్యూటీ వార్డెన్లను నియమించాలని డిమాండ్ చేశారు. ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలలోని పండిట్ పిఇటి పోస్టులను అప్ గ్రేడ్ చేసి ప్రమోషన్స్ కలిపించాల్న్నాఅన్నరు. కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్ సిఆర్‌టిలకు మినిమం టైమ్ స్కెల్ చెల్లించాలని, కన్ వర్టెడ్ ఆశ్రమ పాఠశాలల్లో రెగ్యులర్ ఉపాధ్యాయ పోస్టులు మంజూరి చేయాలని కోరారు. మోడల్ స్కూల్స్ రెండవ ఫెజ్‌లో నియామకమైన ఉపాధ్యాయులకు సర్వీసును నోషనల్‌గా పరిగణిస్తూ వేతన స్థిరీకరణ చేయాలని డిమాండ్ చేశారు. పదోన్నతులు,కారుణ్య నియామకాలు చేపట్టాలని, కేర్ టేకర్లను నియమించి ఉపాధ్యాయులపై పని భారం తగ్గించాలని కోరారు. కస్తూర్బా ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ చెల్లించాలని, అన్ని రకాల సెలవులు వర్తింపచేయాలన్నారు. ఎన్నికలలో హామీ ఇచ్చినట్టు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఇ కుబేర్‌లో పెండింగ్లో ఉన్న జిడిఎఫ్ రుణాలు మెడికల్ రీయంబర్స్మెంట్ పెన్షన్ బకాయిలు అన్నిటిని వెంటనే క్లియర్ చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఐదు డిఏలను ప్రకటించాలన్నారు. రాష్ట్రంలో నూతన విద్యా విధానాన్ని అమలు చేయవద్దని , ప్రీ ప్రైమరి తరగతులను అంగన్వాడీలో కలపకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి నరసింహరావు, టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల సాంబయ్య, యుటిఎఫ్ మండల అధ్యక్షులు పూణెం రామచందర్, టీఎస్ యుటిఎఫ్ గంగారం మండల ప్రధాన కార్యదర్శి చుంచ శ్రీనివాస్, మల్కం వీరస్వామి,చుంచ. సారయ్య, వాసం. కిషిందర్, సాయిలు, శివక్రిష్ణ వివిధ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

డీసీసీబీ, పాక్స్ పదవీకాలం పొడిగింపు

ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

మానుకోట డిసిసిబి బ్రాంచ్ ముందు సంబరాలు

నవతెలంగాణ మహబూబాబాద్





తెలంగాణ రాష్ట్రంలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ) పాలకవర్గం, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘల (పాక్స్) పాలకవర్గాల పదవీకాలన్ని 6నెలలు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ట్యాక్స్ డిసిసిబిల పదవీ కాలం ఫిబ్రవరి 14తో ముగిసింది.ఈ మేరకు తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఎనిమిది మంది డిసిసిబి చైర్మన్లు, 700మంది పిఏసి చైర్మన్లు తమ పదవులను పొడిగించాలని ప్రభుత్వానికి చేసుకున్న విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. నేటి నుండి నుండి మరో ఆరు నెలల పాటు వారు పదవులలో కొనసాగనున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, డిసిసిబి చైర్మన్లు సత్తయ్య, రమేష్ రెడ్డి,దేవేందర్ రెడ్డి,విష్ణు వర్ధన్‌రెడ్డి, బోజారెడ్డి, వేంకటేశ్వరరావు, టీజీ క్యాబ్ ఎండీ గోపి తో కలిసి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ఉత్తర్వులు అందుకున్నారు. ఈ సందర్భంగా రవీందర్‌రావు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలకు కృతజ్ఞతలు తెలిపారు.

మానుకోట బ్రాంచ్ ముందు సంబరాలు

వరంగల్ డిసిసిబి చైర్మన్ పదవి కాలాన్ని మరో ఆరు నెలలు పొడిగించిన సందర్భంగా మహబూబాబాద్ బ్రాంచి పరిధిలో ఉద్యోగస్తులు టపాకాయలు కాలుస్తూ మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి ఉద్యోగుల రాష్ట్ర నాయకుడు కృష్ణమోహన్, జిల్లా అధ్యక్షులు రజిత పాల్గొన్నారు.

సామాజిక అంశాలపై అవగాహన పెంచుకోవాలి

-ఏటీఎం బి రాములునాయక్

నవతెలంగాణ-మరిపెడ



మహిళలు పొదుపు చేసుకోవడమే కాకుండా సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని ఏపిఎం బి రాములునాయక్ అన్నారు. శుక్రవారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక స్త్రీ శక్తి భవనంలో మండల సమైక్య సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షురాలు అజ్మీర వసంత అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డ్వాక్రా సంఘాల సమావేశానికి రాములునాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలు ప్రతి నెలలో రెండు సమావేశాలు తప్పనిసరిగా నిర్వహించాలని తెలిపారు. సమావేశంలో మహిళలు ఆర్థిక అభివృద్ధి ఎలా సాధించాలి డబ్బును ఎలా పొదుపు చేసుకోవాలని చర్చించుకుని రికవరీ డబ్బులు జమ చేసుకోవాలని పేర్కొన్నారు. రెండో సమావేశంలో ప్రతి నెలలో ప్రతి మహిళ సభ్యురాలు ఆర్థిక సంవత్సరాలతో పాటు సామాజిక బాధ్యతలపై అవగాహన కలిగించాలని స్వయం సహాయక సంఘాలకు, మండల సమైక్య సంఘానికి ఆయన సూచించారు. అంతేగాక మహిళలు రక్తహీనత జబ్బులతో బాధపడుతున్న వారికి అండగా నిలిచి వారికి అవగాహన కల్పించాలన్నారు. తల్లిపాలు పిల్లలకు శ్రేష్టకరమని చిన్నతనంలో తల్లిపాలకు పిల్లలను దూరం చేయకుండా చూడాలన్నారు. అనంతరం హ్యాండ్ వాష్‌పై రాములు మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో మండల సమైక్య అధ్యక్షురాలు అజ్మీర వసంత , ఉపాధ్యక్షురాలు శోభ, కోశాధికారి కష్ణవేణి, సహాయ కార్యదర్శి స్రవంతి, సీసీలు రుక్మిణి, మంగమ్మ, శ్రీనివాసు, యాకూబ్ జానీ, చందు, నాగిరెడ్డి, వివిధ గ్రామాల నుండి హాజరైన స్వయం సహాయక సంఘాల లీడర్లు మహిళలు తదితరులు ఉన్నారు.



ఉక్కు పరిశ్రమ నిర్మించాలని రౌండ్ టేబుల్ సమావేశం

నవతెలంగాణ-బయ్యారం

తెలంగాణ రాష్ట్ర పునర్విభజన బిల్లులో పొందుపరిచిన విధంగా బయ్యారంలో ప్రభుత్వరంగ ఉక్కు పరిశ్రమ నెలకొల్పాలని సీపీఐ(ఎం) కార్యాలయంలో వామపక్షాల ఆధ్వర్యంలో శనివారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర జన సమితి పార్టీ రాష్ట్ర నాయకులు గోపగాని శంకర్‌రావు పాల్గొని మాట్లాడుతూ బయ్యారంలో స్టీల్ పరిశ్రమ ఏర్పాటు చేయాలని, విభజన చట్టంలో ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 24న ఇల్లందు నియోజకవర్గంలో జరిగే రౌండ్‌టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు మండ రాజన్న, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు రామగిరి బిక్షం, సిపిఐ మండల కార్యదర్శి సారిక శ్రీను, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నంబూరి మధు, సిపిఐ ఎంఎల్ ప్రజాపంద మండల కార్యదర్శి బిల్లకంటి సూర్యం తదితరులు పాల్గొన్నారు.



ఎన్‌ఎఫ్‌హెచ్‌సి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ

నవతెలంగాణ-బయ్యారం

ఎన్‌ఎఫ్‌హెచ్‌సి ఫౌండేషన్ మిషన్ విద్య విజ్ఞాన్ సేవ వారి ఆధ్వర్యంలో శనివారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో గురుకుల పరీక్షల పుస్తకాలు ఉచితంగా పంపిణి చేశారు. మండల పరిధిలోని జీకే పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ (ఎన్.ఎఫ్.హెచ్.సి.) ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ వారి మిషన్ విద్య విజ్ఞాన్ సేవలో భాగంగా సంస్థ వ్యవస్థాపకుడు, సైంటిస్ట్ మోహన్ సూచన మేరకు మండలంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు గురుకులం పరీక్షలకు స్టడీ మెటీరియల్, పెన్నులు పంపిణీ చేశారు.

ఇటీవల ఆ పాఠశాలలోని లైబ్రరికి కూడా వివిధ విభాగలా పుస్తకాలు పంపిణి చేసినట్లు ఉపాధ్యాయుడు రవీందర్‌నాయక్ తెలిపారు. ఎంఈఓ పి. దేవేంద్ర చారి, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ పి.వెంకటేశ్వర్లు వారి చేతుల మీదగా విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పాఠశాల లైబ్రరీకి స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దేవేంద్రచారి మాట్లాడుతూ...ఫౌండేషన్ వారు విద్యార్థులకు అందజేస్తున్న సహాయ సహకారాల గురించి కొనియాడారు. ఎన్‌ఎఫ్‌హెచ్‌సి ఫౌండేషన్ 2010వ సంవత్సరం నుండి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ వారి కలలను నెరవేర్చడంలో నిబద్ధతతో, జై విజ్ఞాన్ - జై భారత్ నినాదంతో ముందుకుసాగుతోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిజిటిటిఎఫ్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్ నాయక్, బిచ్చా, కిషన్ రాంజీ, బావు సింగ్, వెంకన్న, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతిని విజయవంతం చేయాలి

నవ తెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలో ఈ నెల 15 వ తారీఖున జరుగు సంత్ శ్రీ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని శనివారం గిరిజన సంఘ నాయకులు మండలంలో ప్రచారం నిర్వహించి, ఆహ్వానాలు అందజేశారు.

జిల్లా కోర్టు ప్రాంగణంలో చలివేంద్రం ప్రారంభం



నవతెలంగాణ - ములుగు

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్వీపీ చంద్రకళచేతుల మీదుగా ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వేసవిలో ఎండ తాకిడి ఎక్కువగా ఉండడం వల్ల కక్షిదారులు తమ యొక్క దాహార్తిని ఈ చలివేంద్రం ద్వారా తీర్చుకోవాలని సూచించారు. ఈ కార్య క్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సీనియర్ సివిల్ జడ్జి కమ్ కార్యదర్శి టి. కన్నయ్య లాల్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జె. సౌఖ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎమ్. వినయ్ కుమార్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాచర్ల రాజ్ కుమార్, న్యాయవాదులు బాలుగు చంద్రయ్య, కొండి రవీందర్,మేకల మానస, ఓ. రాజేందర్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

భక్తులు పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

సీడీపీఓ ప్రేమలత



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

మేడారం జాతరకు వెళ్లే భక్తులు, చిన్నారుల కోసం అందిస్తున్న పౌష్టికాహారాలను సద్విని యోగం చేసుకోవాలని సిడిపిఓ ప్రేమలత అన్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాన్ని సిడిపిఓ సందర్శించారు. మూడు రోజులుగా ఐసిడిఎస్ ఆధ్వ ర్యంలో చిన్నారులకు బాదంపాలు, స్నాక్స్ అందజేస్తున్నట్లు తెలిపారు. భక్తులు, చిన్నారులు, గర్భి ణీలు, బాలింతలకు అంగన్వాడిటీచర్లు, ఆయాలు రెండు గ్రూపులుగా ఏర్పడి వారికి సేవలు చేస్తు న్నట్లు తెలిపారు.అంతేకాకుండా ఎవరు కూడా అనారోగ్య బారిన పడకుండా వారికితగు సూచనలు, సలహాలను ఇచ్చారన్నారు. మరి కొద్ది రోజులు పౌష్టికాహారం అందించే సేవలు కొనసా గుతాయని సిడిపిఓ భక్తులకు సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీటీచర్లు లలితకుమారి, భవాని, ఆయాలు రోజా పాల్గొన్నారు.



గ్రామాలను అధికారుల సందర్శన

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవ్‌పూర్ మండలంలో జరుగుతున్న 21వ పశుగణన, ఇతర జంతు సంరక్షణ విభాగపు కార్యకలాపాలను సమీక్షించేందుకు జిల్లా పశు సంవర్ధక పశువైద్యాధికారి అసోడా కుమారస్వామి, జిల్లా నోడల్ అధికారి డా. జి వెంకన్న పుష్కపల్లి, మజీద్‌పల్లి, కాళేశ్వరం, మెట్‌పల్లి, సురారం గ్రామాలను శుక్రవారం సందర్శించారు. వారి వెంట మహాదేవపూర్ డాక్టర్ రాజబాబు గౌడ్ ఉన్నారు. అనంతరం సురారం గ్రామంలోని సబ్‌సెంటర్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. సిబ్బంది గైర్హాజరు గురించి వాకబు చేశారు. అనంతరం మహాదేవ్‌పూర్ ప్రైమరీ వెటర్నరీ సెంటర్‌లో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి మండలంలోని పశువైద్య సిబ్బందితో కలిసి పలు అంశాలపై సమీక్షించారు. రికార్డులు తనిఖీ చేశారు. వివిధ పథకాలకు సంబంధించిన డాక్యుమెంటేషన్ పరిశీలించారు. పాక్స్ వ్యాక్సినేషన్ డ్రైవ్ అమలు పరిస్థితి, పశువులను వ్యాధుల నుండి రక్షించేందుకు టీకాలు. శాంపిల్ సర్వే పురోగతి, పశువుల ఆరోగ్య స్థితి, తదితర వాటిపై సమీక్షించారు. గ్రామాల్లో మేత, తాగునీరు అందుబాటు వేసవి కాలంలో పశువులకు తగిన మేత, నీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.పౌల్ట్రీ రంగంలో బర్డ్ ఫ్లూ విస్తరణను అరికట్టేందుకు అధిక అప్రమత్తత అవసరమని, అనుమానిత కేసులు ఉంటే వెంటనే సమాచారం అందించాలని సూచించారు. మండలంలో అమలవుతున్న వ్యాధి నిరోధక టీకాలు, పశువుల ఆరోగ్య సంరక్షణ, వ్యాధుల నిర్ధారణ వంటి అంశాలలో ప్రొగ్రెస్‌ను వివరించారు. కాళేశ్వరం గ్రామంలో శాశ్వత వెటర్నరీ కేంద్ర నిర్మాణం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం డాక్టర్ జి వెంకన్న, జిల్లా నోడల్ అధికారి,పశువైద్య సిబ్బందికి పశుగణన డేటా సేకరణ కార్యక్రమాలు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు.

కాళేశ్వరంలో వెటర్నరీ భవనం కోసం...

కాళేశ్వరం : మహాదేవ్‌పూర్ మండలం కాళేశ్వరం, పుసకుపల్లి, కన్నెపల్లిలో జరుగుతున్న 21వ పశుగణన, ముఖ్యమైన జంతు సంరక్షణ విభాగపు కార్యకలాపాలను సమీక్షించేందుకు జిల్లా పశు సంవర్ధక, పశువైద్యాధికారి అసోడా కుమారస్వామి, జిల్లా నోడల్ అధికారి డాక్టర్ జి వెంకన్న పరిశీలన చేసారు.శుక్రవారం కాళేశ్వరం గ్రామంలో ప్రైమరీ వెటర్నరీ సెంటర్‌కు శాశ్వత భవనం సదుపాయం గురించి చర్చించేందుకు గ్రామపంచాయతీ కార్యదర్శి సత్యనారాయణతో చర్చించారు. ఈ కేంద్రం నిర్మాణం వల్ల పశువైద్య సేవల ప్రాప్తి మెరుగుపడటంతో పాటు పశువుల ఆరోగ్య సంరక్షణకు మరింత సహాయపడుతుందన్నారు. కాళేశ్వరం వివిధ గ్రామాల్లో జరుగుతున్న సర్వేలను పరిశీలించి మాట్లాడారు. బర్డ్ ఫ్లూ అనుమానిత కేసులు ఉంటే వెంటనే సమాచారం అందించాలని సూచించారు. వారివెంట డాక్టర్ రాజబాబు తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే నిర్లక్ష్యంతో... రైతులకు నష్టం

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజేందర్



నవతెలంగాణ-రేగొండ

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నిర్లక్ష్యంతో ఎస్సారెస్పీ ఆయకట్టు 9746ఎకరాల రైతులకు తీవ్ర నష్టం జరిగిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్ విమర్శించారు. మండల కేంద్రంలో జరుగు తున్న ఎస్సార్ ఎస్పీ కాలువ పూడిక తీత పనులను శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి యాసంగి నాటుకు ముందే చెరువులను ఎస్సారెస్పీ నీటితో నింపాడని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే సత్యనారాయన రావు మాత్రం రైతులు నారు వేసే సమయం పూర్తయ్యాక ఇప్పుడు నీళ్లు తెస్తున్నానని గొప్పలు చెబుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా పూర్తి స్థాయిలో నీటిని అందిస్తే రైతులు ఇతర పంటలకైన వినియోగించుకునే అవకాశం ఉంటుందని అన్నారు. దమ్ముంటే పూర్తిగా కాలువల్లో పూడిక తీసి చివరి ఆయకట్టు వరకు నీళ్లు అందించాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి, మాజీ రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు హింగే మహేందర్, బీఆర్ఎస్ రేగొండ టౌన్ అధ్యక్షులు కొలెపాక భిక్షపతి, బీసీసెల్ మండల అధ్యక్షులు బండి రమేష్, నాయకులు మైస జీవన్, ఎడ్ల గణేష్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో అక్షరాభ్యాసం



నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని నైన్‌పాక అంగన్‌వాడీ 3వ కేంద్రంలో శుక్రవారం సూపర్వైజర్ జయప్రద పాల్గొని పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. అంగన్‌వాడీ టీచర్ టి కరుణ ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో జయప్రద మాట్లాడారు. పిల్లలకు భోజనం, వ్యక్తిగత శుభ్రత, ఉల్లాసానికి ఆటలు, పాటలతోపాటు తదితరవి తప్పనిసరి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కైరిక కిషన్‌రావు లత 10 పలకలను అంగన్‌వాడీ కేంద్రానికి అందజేశారు. సిహెచ్ సుభద్ర, కె సుజాత, ఆయాలు అస్మత్, సరోజన, వనమాల పాల్గొన్నారు.

జీవన పోరాటం శతకం ఆవిష్కరణ

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పోరాటం శతకాన్ని ఆవిష్కరించారు. సకల గుణాభిరాముడు, మృదు స్వభావి, సాహిత్య ప్రియుడు, సహనశీలుడు టేకుమట్ల మండల విద్యా ధికారి చిదిరాల సుధాకర్, టేకుమట్ల, చిట్యాల, మొగుళ్ళపల్లి తెలుగు భాషా ఉపాధ్యాయులు సన్మానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రామాలయంగుడిలో పునర్ ప్రతిష్ఠ వేడుకలు



నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ గ్రామంలో శుక్రవారం రామాలయం గుడిలో పున ప్రతిష్ఠ వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. 14 నుండి 17 వరకు ఈ వేడుకలు జరుగుతాయని రామాలయ ఉత్సవ కమిటీ తెలిపింది. ఈనెల 17 సోమవారం నవగ్రహ గణపతి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవములు ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలి పారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరుకానున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

కొత్త రేషన్‌కు గ్రీన్ సిగ్నల్.!

సాంకేతిక సమస్యను సరిచేసిన పౌరసరఫరాల శాఖ
మీ సేవ'లో దరఖాస్తులకు అనుమతి



నవతెలంగాణ-మల్హర్‌రావు

కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తుదారులకు పౌర సరఫరాల శాఖ తీపికబురు చెప్పింది. మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. గత ప్రభుత్వం దాదాపు ఎనిమిది ఏళ్లపాటు ఆన్లైన్లో లో దరఖాస్తు చేసుకునే వీలు లేకుండా మీ సేవ పోర్టల్ నుంచి రేషన్ సర్వీసును తొలగించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది తర్వాత దరఖాస్తులు సమర్పించేందుకు సర్వీసును పునరుద్ధరించింది. మొదట ఈ నెల 7న ఆన్లైన్ దరఖాస్తులకు ఆమోదం తెలిపిన పౌర సరఫరాల శాఖ ఒక్క రోజు సర్వీ సును కొనసాగించి మళ్లీ నిలిపివేసింది. ఎన్నికల కోడ్తోనే సర్వీసును నిలిపివేశారని అంతా భావించారు. కానీ, ఎన్నికల కోడ్ ఈ సర్వీసుకు వర్తించదని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. దీంతో సాంకేతిక సమస్యలను సరిచేసి ఈనెల 10 నుంచి ఆన్లైన్లో దరఖాస్తుకు అవకాశం కల్పించింది.

ఎంపిక చేసిన గ్రామాల్లోనే కార్డుల పంపిణీ..

పదేళ్ల నిరీక్షణ తర్వాత కొత్త రేషన్ కార్డుల జారీని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరంభించినా పూర్తిస్థాయిలో అమలు జరగకపోవడంపై అనేక సందేహాలు వ్యక్తమయ్యాయి. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జనవరి 26న ఒక్కో మండలంలో ఒక గ్రామంలోనే నాలుగు పథకాలకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీ లను అందజేశారు. అందులో భాగంగానే మండలంలోని నాచారం గ్రామంలో 61 కుటుంబాలకు కొత్తరేషన్ కార్డులను జారీచేశారు. వాస్తవానికి కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజాపాలనలో 1.578 దరఖాస్తులు అందాయి. కానీ, ఎంపిక చేసిన గ్రామాల్లోనే కార్డులను అందించడంతో రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ఆరంభ శూరత్వం గానే మిగిలిందనే అభిప్రాయం వ్యక్తమయ్యింది. తాజాగా మీ సేవ పోర్టల్లో రేషన్ కార్డుల సర్వీసును పునరుద్ధరించడంతో కొత్తగా పెళ్లైన యువతుల పేర్ల నమోదు, పుట్టిన వారి వివరాలను అదనంగా చేర్చేందుకు అవకాశం ఏర్పడింది. ఇదిలా ఉండగా ప్రజాపాలనలో దరఖాస్తులు అందించిన వారు మళ్లీ ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునే అవసరం లేదని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్
ఎస్ఎఫ్ఐ జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక
అధ్యక్ష కార్యదర్శులుగా బొడ్డు స్మరణ్, కుమ్మరి రాజ్ కుమార్





నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా బొడ్డు స్మరణ్,కుమ్మరి రాజు కుమార్ లను ఎన్నుకున్నట్లు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామర కిరణ్ తెలిపారు. ఎస్ఎఫ్ఐ నాలుగో మహాసభల ముగింపు కార్యక్రమం గురువారం లో జిల్లా కేంద్రంలోని సీతారాం ఏచూరి ప్రాంగణం ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా జిల్లా నిర్మాణ బాధ్యులు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ దామెర కిరణ్ హాజరై నూతన కమిటీ ప్రకటించారు.నుతన జిల్లా కమిటీనీ 15మందితో మహ సభ ఎన్నుకుంది. అనంతరం వారు మాట్లా డుతూ... జిల్లా లో అద్దె భవన్లో నడుస్తున్న ఎస్ ఎం హెచ్ వసతి గ హాలకు స్వంత భవనాలు నిర్మించి బీఈడీ కలశాల ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులకి పరీక్షలు సమీపిస్తుండటంతో అధిక ఫీజుల వల్ల ప్రవేట్ విద్యాసంస్థల ఓత్తిడితో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. పెండింగ్ మెస్, కాస్మొటిక్ చార్జీలు విడుదల చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సంక్షేమ వసతి గృహాల్లో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులకి స్పెషల్ ట్యూషన్ నిర్వహిస్తున్న వసతి గ హాల్లో విద్యార్థులకి నాణ్యమైన భోజనం అందించాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. లేదంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహిస్తమని హెచ్చరించారు. ఈ మహాసభలో 15మంది జిల్లా కమిటీ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. శ్రావణి, రాకేష్, శ్రవణ్, నిర్మల్, సాగర్, వికాస్, యశ్వంత్, గణేష్, అజయ్ కుమార్, స్వామి, కోటేష్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ రంగ సమస్యలు పరిష్కరించాలి

తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నలువాల స్వామి



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నలువాల స్వామి తెలిపారు. శుక్రవారం తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పర్యవేక్షక ఇంజనీరింగ్ ఆపరేషన్ సర్కిల్ కార్యాలయంలో సూపరింటెండెంట్ ఎస్ ఈ మాల్సూర్ నాయక్ చేతుల మీదుగా యూనియన్ డైరీ క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం కార్మికుల సమస్యల పై ఎస్ఈతో చర్చించారు. ఎస్ఈ సాను కూలంగా స్పందించినట్లు తెలిపారు. అనంతరం భూపాలపల్లి సిఐటియు ఆఫీ సులో జిల్లా అధ్యక్షులు కోసరి భాస్కర్ అధ్యక్షతనగా జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నలువాల స్వామి,కంపెనీ ప్రధాన కార్యదర్శి వెంకట్ రాజు, కంపెనీ అదనపు కార్యదర్శి యాళ్ల సురేందర్ రెడ్డి లకు భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూరు కోటి,జిల్లా కమిటీ తరపున శాలువా కప్పి సన్మానం చేశారు.అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నలువాల స్వామి మాట్లాడారు. విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణను రద్దు చేయాలని,విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు కన్వర్షన్ చేయాలని తెలిపారు. 1999 తర్వాత నియమితులైన విద్యుత్ ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసి ఆర్టిజన్ ఓఅండ్ఎం ఉద్యోగులపై పని ఒత్తిడిని తగ్గించాలనీ అన్నారు. విద్యుత్ ఉద్యోగులందరికీ అన్ లిమిటెడ్ మెడికల్ క్రెడిట్ కార్డు సౌకర్యం కల్పించాలని కోరారు.2011 బ్యాచ్ కి సంబంధించిన ఏరియర్స్ చేర్పించాలని కోరారు.అన్మానుడు కార్మికులను సంస్థలో విలీనం చేసుకోని సంస్థలో బిల్ కలెక్టర్లకు కనీస వేతనం అమలు చేయాలనికోరారు.ఈ సమస్యలన్నిటిమీద రాబోయే రోజుల్లో కార్యచరణ ప్రకటిస్తామని కార్మికులను ఉద్దేశించి పిలుపునిచ్చారు. ఆర్టిజన్ జేఏసీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 20న చలో విద్యుత్ సౌధ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు డివిజన్ కమిటీ సభ్యులు డివిజన్ ప్రెసిడెంట్ బత్తుల రాజేందర్,మహిళా ఉద్యోగులు ధనలక్ష్మి, మానస, దాసు, రామయ్య, రామ్మెంకి సమ్మయ్య,తులసిగురి సమ్మయ్య, వడ్డేపల్లి రాజు,చందు,నరేష్,రవీందర్, సురేష్ జన్న రవీందర్,రాము,తదితరులు ఆర్టిజన్స్ అన్ మ్యాన్ కార్మికులు పాల్గొన్నారు.

వేధింపులకు పాల్పడుతున్న హాస్పిటల్స్ పై చర్యలు తీసుకోవాలి

డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ప్రైవేటు ఆసుపత్రులలో పనిచేస్తున్న కార్మికుల పై వేధింపులకు గురి చేస్తున్న ప్రైవేటు హాస్పటల్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆకుకూరి శ్రీకాంత్ శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు కలిసి వినతి పత్రం అందజేశారు.అనంతరం శ్రీకాంత్ మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు ఆసుపత్రులలో అనేకమంది నిరుపేద నిరుద్యోగ యువకులు చదివిన చదువులకు ఉద్యోగాలు లేక ప్రైవేట్ ఆస్పత్రుల్లో కార్మికులుగా చేరిన పరిస్థితి ఉందని,ఇదే అదునుగా ప్రైవేటు యాజమాన్యాలు వెట్టి చాకిరీ చేయిస్తూ వేధింపులకు గురి చేస్తు చేస్తున్న పనికి కనీస వేతనం ఇవ్వకుండా హీనంగా చూస్తున్నారని అన్నారు.ప్రైవేట్ ఆస్పత్రిలో పనిచేస్తున్న కార్మికులందరికీ కనీస వేతనం అందించి యాజమాన్యాల వేధింపుల నుంచి ఆరోగ్య భద్రత, రక్షణ కల్పించాలని తెలిపారు.ప్రైవేటు హాస్పిటల్ లో పని చేసే ఏ కార్మికుడికి ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే పూర్తిస్థాయిలో కార్మికుడికి వైద్యం అందించే విధంగా యాజమాన్యమే భరించేటట్లు చర్యలు తీసుకోవాలని,ఈఎస్ఐ పీఎఫ్ లు వర్తింపజేసేటట్లు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.లేని పక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్త ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు భూక్య నవీన్,జిల్లా ఉపాధ్యక్షురాలు బంధు సుజాతలతో పాటు పాల్గొన్నారు.

వైద్యులను నియమించాలి

జిల్లా కలెక్టర్‌కు ఎమ్మార్పీఎస్ వినతి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

చిట్యాల ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిలో డాక్టర్లను నియమించాలని కోరుతూ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మశుక్రవారం ఎమ్మార్పీఎస్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎలు కటి రాజయ్య మాదిగ వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం రాజయ్య మాట్లాడుతూ గతంలో చిట్యాల ఆస్ప త్రిలో అనేక డెలివరీ కేసులు, అత్యవసర కేసులకు చికిత్స అందించే వారన్నారు. నేడు దయనీయ పరిస్థితిలో ఉందని వాపోయారు. మొత్తంగా 18 మంది డాక్టర్లు ఉండాలని, కానీ, ఆరుగురు డాక్టర్లతో తూతూ మంత్ర ంగా వైద్య సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. వైద్యుల కొరత వల్ల అనేక ఎమర్జెన్సీ కేసులు గర్భిణులు భూపాలపల్లి, పరకాల, హనుమకొండ వంటి పట్టణాలకు వెళ్లే క్రమంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కొన్ని సార్లు సమయానికి వైద్యం అందక ప్రాణాలను సైతం కోల్పోతు న్నారన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి పూర్తి స్థాయిలో గైనిక్,, అనస్తీషియా,, పీడియాట్రిక్ డాక్టర్లను నియమించాలని కోరారు. లేదంటే హాస్పిటల్ ముందు పెద్దఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి శాస్త్రాల తిరుపతి మాదిగ, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి శీలపాక హరీష్ మాదిగ, మండల అధ్యక్షులు మంత్రి రాజబాబు మాదిగ పాల్గొన్నారు.

సహజ వనరులను కాపాడాలి

బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పొన్నం బిక్షపతి గౌడ్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

సహజ వనరులను కాపాడాలని బిఎస్పి జిల్లా అధ్యక్షుడు పొన్నం బిక్షపతి గౌడ్ కోరారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో అనుమతులు లేకుండా చిట్యాల, టేకుమట్ల మండలాలలో జరుగుతున్న ఇసుక రవాణా ఎర్రమట్టిగుట్టలు మొరం అక్రమ రవాణా పై చర్యలు తీసుకోవాలని శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు వినతిపత్రం అందజేశారు. అనంతరం అధ్యక్షులు బిక్షపతి మాట్లాడుతూ.. యథేచ్ఛగా సాగుతున్న ఇసుక,మొరం దందాను అరికట్టాలని లైసెన్స్ లేని డ్రైవర్లు మైనర్లు ట్రాక్టర్లను నడుపుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని,ఇసుక మట్టి అక్రమ రవాణా ద్వారా భూగర్భ జలాలు అడుగంటి రైతుల పొలాలు ఎండిపోతున్న నిమ్మకు నీరెత్తనట్టు వ్యవహరిస్తున్న అధికార యంత్రాగంపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరారు.తప్పుడు సమాచారం అందించిన టేకుమట్ల ఎమ్మార్వో పై చర్యలు తీసుకోవాలని సంబంధిత కాపీలను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మేకల ఓంకార్,నియోజకవర్గ ఇన్చార్జి వెల్పుగొండ మహేందర్,తదితరులు పాల్గొన్నారు.



డీఎన్ఆర్ ట్రస్టు సేవలు అభినందనీయం

జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని

నవతెలంగాణ - ములుగు

ములుగు ప్రాంతంలో విద్యా వెలుగులు నింపుతున్న డిఎన్ఆర్ ట్రస్టు సేవలు అభినందనీయమని జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్లంపల్లి ప్రాంగణంలో ప్రధానోపాధ్యాయులు వజ్జ తిరుపతి అధ్యక్షతన శుక్రవారం డిఎన్ఆర్ ట్రస్ట్ అధినేత దొడ్డ ప్రతాపరెడ్డి సారథ్యంలో నిర్వహించిన ట్రస్ట్ ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ములుగు మండలంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతిభావంతులైన పిల్లలను ఆర్థికంగా ప్రోత్సహిస్తూ ఆర్థిక చేయూతనిస్తున్న ట్రస్టును అభినందించారు. డిఎన్ఆర్ ట్రస్ట్ అధినేత దొడ్డ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ములుగు ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, ప్రభుత్వ పాఠశాలల ప్రతిభావంతులైన విద్యార్థులను అన్ని రకాలుగా ప్రోత్సహిస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి పానిని తో పాటు ములుగు మండల విద్యాశాఖ అధికారి సామల శ్రీనివాస్, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు కాటం మల్లారెడ్డి, అర్షం రాజు, గొల్లపల్లి సాంబయ్య, సైకం శ్రీనివాసరెడ్డి, డాక్టర్ కందాలరామయ్య, గుండెబోయిన మల్లయ్య, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్పిలు, తల్లిదండ్రులు, అవార్డు గ్రహీతలు, యువకులు, విద్యాభిమానులు పాల్గొని ట్రస్ట్ సేవలను కొనియాడారు.

ఘనంగా తొలి దళిత సీఎం సంజీవయ్య జయంతి



నవతెలంగాణ-చిట్యాల

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య జయంతి వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్ అద్యక్షతన శ్రీ దామోదర సంజీవయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య హాజరై మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య బహుముఖ ప్రజ్ఞాశాలి, దేశం గర్వించదగ్గ మహనీయుడన్నారు. దళితులు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్, మండల నాయకులు పాముకుంట్ల చందర్, శనిగరపు భద్రయ్య (బాబ్జీ), శనిగరపు మొగిలి, దాసారపు సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు శారీరక దృఢత్వానికి దోహదపడతాయి

బీఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక ద ఢత్వానికి దోహదపడతాయనీ, విద్యార్థులు చదువుతోపాటు క్రీడలో రాణించాలనీ బీఆర్ఎస్ జిల్లా నాయకులు, చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు భూక్య జంపన్న తెలిపారు. శుక్రవారం మండలంలోని కొండాయి గ్రామంలో గోవిందరాజుల, నాగులమ్మ జాతర సందర్భంగా జరుగుతున్న మెగా వాలీబాల్ క్రీడా మహోత్సవాలకు ముఖ్య అతిథిగా భూక్య జంపన్న హాజరయ్యారు. కొండాయి రాజీవ్ యూత్ టీమ్స్‌కు టీశర్ట్స్‌ను అందజేశారు. గోవిందురాజులు,నాగులమ్మ,సారలమ్మ దేవతలను సందర్శించి దర్శనం చేసుకున్నారు. అనంతరం జంపన్న మాట్లాడుతూ యువత, విద్యార్థులు బాలభారత పౌరులుగా ఎదిగి సమాజంలో మంచి గుర్తింపు పొంది, తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించి పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏంపల్లి రాజు , పడిదల మహేందర్, మందసాగర్ , భూక్య రాజేష్, కుమార్, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

'జాకారం గ్రామ కుటుంబాలు' దత్తత సర్వే



నవతెలంగాణ - ములుగు

ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం చదివే వైద్య విద్యార్థుల పాఠ్యాంశములలో భాగంగా కుటుంబ సర్వే దత్తత కార్యక్రమంలో భాగంగా ను జాకారం గ్రామంలో వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్లాల్ ఆధ్వర్యంలో శుక్రవారం సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఇంటింటికి తిరిగి వారి కుటుంబ ఆరోగ్య, తాగునీటి వసతి, గ హపరిసరాల పరిశుభ్రత, మొదలగు విషయాలను సేకరించారు. ఇట్టి కార్యక్రమంలో వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మి , ఎస్పిఎం డిపార్ట్మెంట్ డాక్టర్ శివాని, డాక్టర్ భవాని, ఆరోగ్య విద్యా బోధకులు, బి. తిరుపతయ్య, సిహెచ్ .భాస్కర్ వైద్య విద్య మొదటి సంవత్సరంవిద్యార్థులు , స్థానిక ఆరోగ్య సిబ్బంది స్థానిక గ్రామపంచాయతీ సిబ్బందిపాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత ఒకరిపై కేసు

నవతెలంగాణ-చిట్యాల

ఎలాంటి అనుమతి పత్రాలు లేని అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రవణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం తమ పోలీస్ సిబ్బంది మండలంలోని జడలపేట క్రాస్ రోడ్ వద్ద వాహన తనిఖీ చేపట్టారు. కాల్వపల్లి వైపు నుండి వస్తున్న ఒక లోడ్ ఇసుక ట్రాక్టర్ వస్తుండగా ట్రాక్టర్ ను ఆపి తనిఖీ చేశారు. నేరేడుపల్లికి చెందిన డ్రైవర్ తిమ్మానవేణి రాజనీకాంత్‌ను అదుపులోకి తీసుకుని విచారించారు. ట్రాక్టర్ ఓనర్ మెట్టు రాజనీకాంత్ ఆదేశాల మేరకు కాల్వపల్లి నుండి భూపాలపల్లికి అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్టు వెల్లడించాడు. కేసు నమోదు చేసి, అక్రమంగా ఇసుక తరలిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని ఎస్సై హెచ్చరించారు.

బందుకు పిలుపునిచ్చిన మాలలు

నవతెలంగాణ-టేకుమట్ల

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరే కంగా తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు బందుకు పిలుపు నిచ్చింది. శుక్రవారం టేకుమట్ల మండల మాల మహానాడు ఆధ్వర్యంలో మాల మహానాడు టేకుమట్ల మండలా ధ్యక్షులు కొండ్ర ఓదెలు అధ్యక్షతన బందుకు వ్యాపార సంస్థలు సంపూర్ణ మద్దతు ఇచ్చారు. మండలంలోని వివిధ విద్యాసంస్థలను కూడా బంద్ చేయడం జరిగింది. కొండ్ర ఓదెలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పేరుతో ఎస్సీ లను మోసం చేస్తుందని, ఒకే వర్గానికి చెందిన వారికి న్యాయం చేసే విధ ంగా వర్గీకరణను సూచిస్తుందని అన్నారు. కానీ వర్గీకరణను శాస్త్రీయంగా చేయకుండా మాలలకు ఐదు శాతం రిజర్వేషన్ ఇవ్వడం అన్యాయమన్నారు. మాలలకు 8 శాతం రిజర్వేషన్ను కల్పించాలని కోరారు. మాల మహానాడు నాయకులు బందుల నరేష్, బట్టల మొగిలి, గంధం కృష్ణయ్య, గంధం సారయ్య, భూపెల్లి రవీందర్ ఈద భాస్కర్ పసరగుంట లక్ష్మణ్ గంధం కుమార్ మహేష్, సమయ్య పాల్గొన్నారు.

అకాడమీ సెలక్షన్ కమిటీ సభ్యునిగా కేదాసి మోహన్

నవతెలంగాణ కాశిబుగ్గ



బహుజన సాహిత్య అకాడమీ అవార్డు రాష్ట్ర సెలక్షన్ కమిటీ సభ్యునిగా వరంగల్ నగర సమీపంలోని బొడ్డు చింతలపల్లి గ్రామానికి చెందిన కేదాసీ మోహన్ నియమితులయ్యారు. శుక్రవారం బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ కేదాసి మోహన్ గత కొన్ని సంవత్సరాలుగా బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పని చేస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు, దళితరత్న అవార్డు సాధించడంతో పాటు దళిత సామాజిక వర్గం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించేందుకు తనవంతు చేస్తున్న కృషిని గుర్తించి సాహిత్య అకాడమీ అవార్డు సెలెక్షన్ కమిటీ సభ్యునిగా నియమించడం జరిగిందన్నారు. అనంతరం కేదాసీ మోహన్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో సెలక్షన్ కమిటీ సభ్యునిగా అవకాశం కల్పించిన రాధాకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. మార్చి 25న మహారాష్ట్రలోని పూణేలో నిర్వహించే 18వ నేషనల్ కాన్ఫరెన్స్‌లో అవార్డులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. మహాత్మ జ్యోతిబాపూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏపీజే అబ్దుల్‌కలాం సేవారత్న సాహిత్యరత్నతో పాటు అనేక రంగాల ద్వారా సామాజిక ఉద్యమకారులు, సంఘ సేవకులు, కవులు, రచయితలు, గాయకులు దరఖాస్తు చేసుకొనుటకు అర్హులన్నారు. మరిన్ని వివరాలకు సెల్ : 9701296568నంబర్‌ను సంప్రదించాలన్నారు.



జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

- ఏఐసీసీటీయు రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఈ నెల 24నుండి 26వ తేదీ వరకు ఢిల్లీలో జరుగుతున్న ఆల్ ఇండియా సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ (ఏఐసీసీటియు) 11వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అక్కెనపల్లి యాదగిరి పిలుపునిచ్చారు. శుక్రవారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ వద్ద ఏఐసీసీటీయూ జాతీయ మహాసభల కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమానికి అక్కెనపల్లి యాదగిరి ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులు తమ హక్కులను సాధించుకోవాలంటే ఏఐసీసీటీయూ కార్మిక సంఘాన్ని బలోపేతం చేయాలని కోరారు. రాబోయే కాలంలో దేశవ్యాప్తంగా కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై జాతీయ మహాసభలలో చర్చించి తీర్మానాలు చేయడం జరుగుతుందన్నారు. కార్మికుల సమస్యలనే ఎజెండగా తీసుకొని యావత్తు కార్మిక లోకాన్ని ఐక్యం చేసి వారి హక్కుల సాధన కోసం పోరాటాలు రూపొందించేందుకు నూతన కమిటీని జాతీయ మహాసభలో ఎన్నుకుంటామన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రవిరాకుల ప్రసంగి, పట్టెం మొగిలి, సదయ్య, శంకరాచారి, సంపత్, మాలతి, మనీలా, కానుగంటి రాజు, ఓదెలు, ప్రేమ్‌కుమార్, రాజు, కందాల నీలమ్మ, సునీత, ఓంకార్, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే నాగరాజును కలిసిన మహేష్

నవతెలంగాణ-కాశిబుగ్గ

పీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర మాజీ కోఆర్డినేటర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అడుప మహేష్ శుక్రవారం తన పుట్టినరోజు సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా మహేష్‌ను ఎమ్మెల్యే నాగరాజు శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లా డుతూ పుట్టినరోజు సందర్భంగా వృథా ఖర్చులు చేయకుండా అనాథలకు, పేదలకు సహాయ పడాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిమ్మని శేఖర్ గౌడ్, సయ్యద్ ఇంతియాజ్, పస్తం శంకర్, మచ్చర్ల స్టాలిన్, ఈర్ల రాజేందర్, ఏకంబ్రా చారి, కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఎర్రబెల్లి.. ఏమరపాటు వీడేనా..!

- మూడు ముచ్చట్ల లీడర్లతో క్యాడర్ దూరం
- నష్టం చేసిన లీడర్లపైనే ఇష్టం ఎందుకు..?
- వారితోనే అసమ్మతి వర్గం ఏర్పాటు
- అభద్రత భావనలో అజాత శత్రువు
- పార్టీ మారనున్న మరికొంతమంది నాయకులు
- స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు బిగ్ షాకేనా..?



నవతెలంగాణ-రాయపర్తి

నాలుగు దశాబ్దాల రాజకీయ ప్రస్థానం.. తరగని ఆత్మవిశ్వాసం.. చెరగని చిరునవ్వు..అలుపెరుగని ప్రజాసేవ.. జీవితం ప్రజాసేవకే అంకితం అన్నటువంటి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదరాభిమానాలు ప్రజల్లో సన్నగిల్లుతున్నవి. ముందు వరసలో కూర్చొని గుసగుసలాడే లీడర్ల బూటకపు కథల ఊబిలో ఎర్రబెల్లి ఇరుక్కుపోయి తమను పట్టించుకోవడం లేదని గ్రామస్థాయి, మండల స్థాయి లీడర్లు పార్టీ వీడుతూ మొఖం చాటేస్తున్నారు.

ఎర్రబెల్లి 1983 సంవత్సరంలో వర్ధన్నపేట నియోజకవర్గం నుంచి తొలి సారి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడపోయాడు. 1987 సంవత్సరంలో వరంగల్ డిసిసిబి అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు. 1994లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలు పొందాడు.. నాటి నుంచి ప్రస్తుత 2025 వరకు ఎర్రబెల్లి దయాకర్‌రావుకు రాయపర్తి మండల ప్రజలకు ఆప్యాయత అనురాగాలతో విడ దీయలేని బంధం ఏర్పడింది. వర్ధన్నపేట నియోజకవర్గమైన, పాలకుర్తి నియోజకవర్గమైన రాయపర్తి మండల ప్రజలకు ఎర్రబెల్లి ఒక్కడే లీడర్. మండలంలోని 41 గ్రామాల్లో చిన్న పిల్ల వాడి నుండి మొదలు పండు ముసలి వరకు ఎర్రబెల్లి దయాకర్‌రావు అంటే తెలియని వారు ఉండరు అనేదాంట్లో ఎలాంటి అతిశయోక్తి లేదు. మండల ప్రజలతో అలాంటి బంధం ఉన్న దయగల దయన్నకు గత రెండు సంవత్సరాల నుండి చాప కింద నీరులా అసమ్మతి పెరిగిపోయింది .

గ్రామ సర్పంచులైన, ఎంపీటీసీలైన, మండల శ్రేణి నాయకులైన ఎర్రబెల్లి దయాకర్‌రావు దగ్గరికి వెళ్లి పని చేయించుకోవాలన్నా, గ్రామానికి అభివృద్ధి ఫలాలు తెచ్చుకోవాలన్న, చివరికి గోడు వెల్లబుచ్చుకోవాలన్న ప్రస్తుత మండల మాజీ ప్రజా ప్రతినిధులు ఉండాల్సిందే. లేకుంటే ఎర్రబెల్లితో చెప్పుకున్న విషయాన్ని వారు మూడు ముచ్చట్ల తోనే భస్మం చేస్తారని సొంత పార్టీ నాయకులే బాహాటంగా మాట్లాడుకోవడం గమనార్హం. ముందు దగా వెనుక దగా అనే లీడర్, జీరోతో రాజకీయం మొదలు పెట్టిన మరో లీడర్ తలచుకుంటే ఎర్రబెల్లి అల్లుడైన మండలాన్ని వీడి పోవాల్సిందే అనేది నగ్నసత్యంగా కనిపిస్తుందని బీఆర్ఎస్ పార్టీ లీడర్లే బహిరంగంగా చర్చించుకుంటున్నారు. వీరి తీరుతో గత అసెంబ్లీ ఎన్నికల్లో గ్రామస్థాయి లీడర్లు పూర్తిస్థాయిలో పని చేయలేదు అనేదానికి కాంగ్రెస్ పార్టీకి వచ్చిన మెజార్టీనే ప్రత్యక్ష సాక్ష్యం. ఇలా సదరు లీడర్ల తీరుతో ఓటు బ్యాంకు ఉన్న లీడర్లు గత రెండు సంవత్సరాలుగా బీఆర్ఎస్ పార్టీ నుండి విడిపోతూనే ఉన్నారు. వార్డు మెంబరుగా గెలవలేని లీడరుకు ఉన్న ప్రాధాన్యత తమకు లేదు అని కొంతమంది మౌన వేదనకు గురవుతున్నారు. వీరి తీరుతోనే రోజురోజుకు మండలంలో అసమ్మతి వర్గం పెరుగుతుంది.

రాయపర్తి మండల ప్రజలకు అజాత శత్రువుగా ఉన్న ఎర్రబెల్లి అభద్రత భావనతో ఇరకాటంలో పడ్డట్లు తెలుస్తుంది. ఒకానొక సమయంలో రాయపర్తి మండల ప్రజలకు పార్టీలతో సంబంధం లేదు ఎర్రబెల్లి ఏ పార్టీ అయితే ప్రజలది ఆ పార్టీనే అలాంటిది ఎవరి తీరుతో మండల ప్రజలు అసహ్యించు కుంటున్నారో మాస్ లీడర్ ఇప్పటికైనా గుర్తించాలని సొంత పార్టీ నాయకులే అంటున్నారు. పార్టీకి నష్టం చేస్తున్న లీడర్లపైన ఎర్రబెల్లి మక్కువ చూపించడం గ్రామస్థాయిలో ఓటు బ్యాంకు ఉన్న కార్యకర్తల పట్ల హాయ్.. బాయ్.. అన్నట్లుగా వ్యవహరించడంతో తీరా గత అసెంబ్లీ ఎన్నికల్లో కార్యకర్తలు సైతం అలానే వ్యవహరించడంతో ఘోర పరాభావం పొందాడు. ఇప్పటికైనా మూడు ముచ్చట్ల లీడర్లను పక్కనపెట్టి ఓటు బ్యాంకు కలిగిన క్యాడర్‌కు ప్రాధాన్యత ఇస్తే రానున్న స్థానిక ఎన్నికల్లో కొన్ని గ్రామాల్లోనైనా పార్టీ జెండాను ఎగరవేయవచ్చని ఉన్న లీడర్లు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

పార్టీ మారనున్న మరికొంతమంది నాయకులు..

గత అసెంబ్లీ ఎన్నికల నుండి బీఆర్ఎస్ పార్టీ నుండి యువకుల నుండి మొదలు మండల పార్టీ నాయకుల వరకు విడి పోతూనే ఉన్నారు. ఇప్పటి వరకు మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, లీడర్లు బీఆర్ఎస్ పార్టీ నుండి విడిపోయి ఇతర పార్టీల్లో చేరిన విషయం విధితమే. గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటిసి ఎన్నికలు సమీపించడంతో గ్రామాల్లో ఓటర్ల నుండి మొదలు లీడర్ల వరకు బీఆర్ఎస్ పార్టీకి బై బై చెప్పనున్నట్లు విశ్వసనీయ సమాచారం. మూడు ముచ్చట్ల లీడర్ల తీరుతో కొండంత బలం ఉన్న దయన్నే ఓడిపోయాడు గ్రామస్థాయి లీడర్లం మనమెంత అని వారి మనోభావాలని ఒకరి ఒకరు పంచుకుంటున్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకలా లిస్టులో తమ పేర్లు రావాలంటే ముందస్తుగానే కాంగ్రెస్ జెండా పట్టుకుంటే చాలు అనే చర్చ కూడా మండలంలో కొనసాగుతోంది. ఇలా అనేక కారణాలతో బిఆర్ఎస్ క్యాడర్ పార్టీ వీడనున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా సదరు లీడర్లు నిజాలు చెప్పే వారిపై మండి పడకుండా ఆత్మ విమర్శ చేసుకోవాలని బిఆర్ఎస్ కార్యకర్తలు హితబోధ చేస్తు న్నారు. ఎర్రబెల్లి ఏమరపాటు వీడాలని మం డల ప్రజలు కోరుకుంటున్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి జోరుగా విరాళాలు

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని గోపనపల్లిలోని దూడల మల్లిఖార్జున స్వామి ఆలయ అభివృద్ధి, పునర్నిర్మాణం కోసం ఆ గ్రామానికి చెందిన సూర బుగులయ్య-సరోజన కొడుకు కోడలు అనిల్-లావణ్య దంపతులు శుక్రవారం రూ.10,116 విరాళంగా అందజేశారు. అదే గ్రామానికి చెందిన నరుకుడు రమేష్, ఐలయ్యల జ్ఞాపకార్థం కొడుకు కోడలు నవీన్-శైలజ రూ.10,116, గ్రామానికి చెందిన వార్కాల ఉప్పలమ్మ-నర్సయ్యల జ్ఞాపకార్థం వారి కొడుకు సారయ్య-విజయ దంపతులు రూ.లు 5,116 లు, అదే గ్రామానికి చెందిన క్రీ.శే. సిరికొండా యాదమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు పంతంగి సాయిలు-రమణరసమ్మ వారి కొడుకు కోడలు అశోక్-జ్యోతి 10,116 విరాళంగా అందజేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ బెల్లం రాధిక రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో అత్యంత వైభవంగా నిర్వహించనున్న ధ్వజస్థంభం ఏర్పాటు కార్యక్రమం వున్నందున విరాళాలు అందజేసే దాతలు ముందుకువచ్చి ఆలయ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని చైర్మన్ కోరారు.

సమస్యల పరిష్కారం కోసం 18న చలో రైల్ నిలయం

నవతెలంగాణ-నెక్కొండ

రైల్వే కార్మికుల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 18న నెల 18న చలో రైల్ నిలయం కార్యక్రమం నిర్వహించనున్నట్టు రైల్వే కార్మికులు తెలిపారు. వరంగల్ బ్రాంచ్ వైస్ చైర్మన్ సుధాకర్, రామకష్ణ నెక్కొండ స్టేషన్ పరిధిలోని అన్ని డిపార్టుమెంటు కార్మికులతో కలిసి పోస్టర్ విడుదల చేశారు. ఈ సంద ర్భంగా రామకష్ణ మాట్లాడుతూ సికింద్రాబాద్ జోన్లో ఉన్న అన్ని డివిజన్ స్టేషన్ నుంచి 1000 మందికి పైగా కార్మికులు తరలి రానున్నట్టు తెలిపారు. సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోని అన్ని బ్రాంచ్‌ల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పౌష్టికాహారంతోనే పిల్లల ఎదుగుదల : ఏపీఎం

నవతెలంగాణ-శాయంపేట



పౌష్టికాహారంతోనే ఎదుగుదలతో పాటు ఆరోగ్యకరంగ ఉంటారని ప్రతి ఒక్కడు తప్పనిసరిగా తమ పిల్లలకు పౌష్టికాహారం అందించాలని ఏపీఎం శ్రీధర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని సురేఖ మండల సమఖ్య కార్యాలయంలో శుక్రవారం వివోఏలకు వివో అధ్యక్ష, కార్యదర్శులకు వివో హెల్త్ సబ్ కమిటీ సభ్యులకు ఆహారం, పౌష్టికాహారం, ఆరోగ్యం, వాష్ కార్యక్రమలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా మహిళ సాధికారత జెండర్ స్పెషలిస్ట్ సర్జలత, ఐసిడీఎస్ సూపర్ వైజర్ సునీత రెడ్డి, విజయ్ కుమార్, ప్రభాకర్, హేమలత, ఎంఎస్ కోశాధికారి మణ్య వినోష, వీవోల అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

కౌలు రైతుకేది సాగు భరోసా





నవతెలంగాణ-ఎల్కతుర్తి

ఎన్ని ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన, కౌలురైతు కేది భరోస. అహర్నిశలు కష్టపడి పండించిన పంటలకు సరియైన మద్దతు ధర లేక సరి అయిన పంటలు పండక రైతన్న నిరాశలో కూరుకు పోతున్నాడు. నూతన ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడుసున్నప్పటికీ, ఏడాదికి ఎకరాకు 15వేల రూపాయలు రైతు భరోసా కల్పిస్తానని చెప్పిన ప్రభుత్వం ప్రస్తుతం 12000 వేస్తుంది. ఇప్పటివరకు రైతు ఖాతాలో మూడు ఎకరాల వరకు పడ్డాయి. గత ఖరీఫ్ సీజన్ మే నెలలో ప్రారంభమై, రబీ సీజన్ పూర్తవుతున్న, ఏకౌలు రైతు ఒక్కరి ఖాతాలో రైతు భరోసా పడలేదు. అదే కాకుండ వర్షాకాలం సరైన వర్షాలు కురువక పత్తి అంతంత మాత్రమే ఉంది. వరి పంట కూడా మామూలుగానే ఉంది. మండలంలో 19 గ్రామ పంచాయతీలు ఐదు అనుబంధ గ్రామాలు ఉన్నాయ్ .వ్యవసాయ సాగు యోగ్యమైన,21258 ఎకరాల భూమి ఉంది, మొత్తం రైతులు 12622 ఉన్నారు. అందులో కౌలు రైతులు 1348 ఉన్నారు. 15476 ఎకరాల్లో వరి పంట 3696 ఎకరాల్లో పత్తి,280 ఎకరాల్లో మొక్కజొన్న, 496 ఎకరాల్లో మామిడి,183 ఆయిల్ ఫామ్, 120 ఎకరాల్లో కూరగాయల పంటలు పండిస్తున్నారు. రైతు కుటుంబం ఒకపంటకు 180 రోజులపాటు కష్టపడితే వచ్చేది మాత్రం అంతంత మాత్రమే, పెట్టుబడి పోను కూలి కూడా గిట్టడం లేదు. అందులో ఇంకా కౌలు రైతుల పరిస్థితి దారుణంగా ఉంది. ఎకరాకు 15వేల నుండి 25వేల వరకు యజమానికి ఇచ్చి పంట పండించుకోవాలి. అందులో సుమారుగా ఎకరాకు 35 వేల రూపాయల నుండి 45 వేల వరకు పెట్టుబడి అవుతుంది. ఒక ఎకరాకు ఎంత కష్టపడి పంట పండించిన సుమారు 30 బస్తాల వరి ధాన్యం, 21 క్వింటాళ్ల వరకు వస్తుంది. క్వింటాకు 2200 చొప్పున మద్దతు ధర ఉంది. అన్ని అనుకూలించి సరిగా పంట పండితే ఎకరాకు 46 200 వస్తాయి. అందులో రైతు శ్రమ కౌలు పోను ఏమీ మిగులుతాయి. యూపీఏ ప్రభుత్వ హయాంలో వామ పాక్ష పార్టీల మద్దతుతో స్వామినాథన్ కమిటీ వేశారు . కమిటీసిఫారసు మేరకు పండించిన పంటకు సరైన మద్దతు ధర కల్పించిన నాడే రైతన్న మొహంలో ఆనందం కనిపిస్తుందని అప్పుడే చెప్పారు. అయినా ఏ ప్రభుత్వం వచ్చినా రైతులకు మాత్రం మద్దతు ధర కల్పించడంలో పూర్తిగా విఫలమవుతున్నారు.

బహుళ జాతి కంపెనీలకు వేలాది కోట్లు మాఫీ చేస్తున్నప్పటికీ, రైతులకు మాత్రం పట్టించుకోవడంలో పూర్తిగా విఫలమవుతున్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నకే మద్దతు లేకపోతే రైతన్న ఎలా బతుకుతాడు. ఇదే కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పినప్పటికీ 43 శాతం రైతులకు మాత్రమే వేశారు. ఇంకా రెండు లక్షల అప్పు ఉన్నవారు రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. చింతలపల్లి గ్రామానికి చెందిన రైతు హింగేఅశోక్ తెలంగాణ గ్రామీణ బ్యాంకులో రెండు లక్షల 24 వేల రూపాయలు అప్పు ఉంది. అందులో 24 వేల రూపాయలు అప్పు చెల్లించాడు. ఇంకా రూ.2 లక్షలు రుణమాఫీ కాలేదు. ఆయన ఇటీవల గుండెపోటుతో మరణించాడు. అయినప్పటికీ వారి కుటుంబ సభ్యులు బ్యాంకు చుట్టూ తిరుగుతున్న ఇంకా రెండు లక్షల రుణమాఫీ కాలేదు. అధికారులను అడిగితే పైనుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదు. వారు డబ్బులు వేయగానే మీ ఖాతాలో జమ చేస్తాం అంటున్నారు. దేశానికి ఎలా అన్నం పెడతారు. ఏది ఏమైనా ఎద్దు ఏడ్చిన వ్యవసాయం రైతు నేడిపించిన ప్రభుత్వాలు సాగించవని అంటారు.

వ్యవసాయాన్నే నమ్ముకున్నాం : ఇరువాల సతీష్ రైతు



నేను 5 ఎకరాలు భూమి కౌలు తీసుకుని చేస్తున్నాను. ఎకరాకు 15 వేల రూపాయలు యజమానికి చెల్లించి వ్యవసాయం చేసుకుంటున్నాను. ఒక ఎకరాకు వరికి 35 వేల నుండి 40 వేల వరకు పెట్టుబడి అవుతుంది కవులు కలుపుకొని. 55 వేల రూపాయలు అవుతుంది. సుమారు ఎకరాకు 40 బస్తాల వరి ధాన్యం దిగుబడి అయితే, 28 క్వింటాలు వరి ధాన్యం వస్తుంది. క్వింటాలుకు 2360 రూపాయలు ధర చొప్పున, 66,000 వస్తుంది. ఇందులో పెట్టుబడి పోను ఎకరాకు 10 నుండి 15 వేల రూపాయలు మిగులుతాయి. వెనుకటి నుండి వ్యవసాయాన్ని నమ్ముకుని వ్యవసాయమే చేస్తున్నామన్నాను . రాబోయే పరిస్థితుల్లో వ్యవసాయం చేసే అవకాశం కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎరువుల బస్తాల ధరలు మాత్రం ఇబ్బంది ముబ్బడిగా పెరిగి, వరి ధాన్యం ధర మాత్రం సంవత్సరానికి 50 రూపాయలు పెంచుతున్నారన్నారు.

అడుగంటిన జలాలు.. ఎండుతున్న పొలాలు





నవతెలంగాణ-బచ్చన్నపేట

భూగర్భజలాలు అడుగంటి పొలాలు ఎండిపోతున్నాయి. సాగునీళ్ల అందక బీటలు వారుతున్న పంటలను చూసిన రైతులకు కన్నీళ్లే దిక్కవుతు న్నాయి. రిజర్వాయర్లలో నీళ్లున్నా విడుదల చేయకపోవడంతో చెరువులకు నీరు రాక ఎండిపోయి వరి చేలల్లోకి పశువులను మేతకు వదలాల్సిన పరిస్థితు లు నెలకొన్నాయి. మళ్లీ పాత రోజులొచ్చాయని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాల్వ నీటిని విడుదల చేయడంతో అధికారులు అధికారులు జాప్యం చేస్తుండడంతో పంటలు ఎండుతున్నాయి. మండలం అంతటా బోర్లు భూగర్భ జలాలు లేక అడుగంటుతున్నాయి. నీళ్లలేక వరి పొలాలు బీటలు వారుతున్నాయి. మండలంలోని సదాశివపేటకు చెందిన తలారి చంద్రయ్య ఐదు ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా, మూడు ఎకరాల్లో వరి వేశాడు. అర ఎకరంలో పశువుల కొరకు చొప్ప సాగు చేశాడు. సాగునీటి కోసం 5 బోర్లు వేశాడు. గతేడాది ఓ బోరు 350 ఫీట్లు వేయగా, ఈ ఏడాది 550 ఫీట్ల వరకు వేశాడు. రెండు బోర్లలో నీళ్లు పడలేదు. దీంతో తాను వేసిన మూడు ఎకరాల వరి పొలం బీటలు వారి ఎండుతున్నది. చొప్ప పంట కూడా ఎండిపోతుండడంతో చంద్రయ్య కన్నీళ్లు పెట్టుకుంటున్నాడు. గతంలో పదేళ్ల క్రితం పంటలు ఎండి కరువును చూశాం. ఈ ఏడాది కూడా పంటలు పండక కరువును చూస్తున్నాం. భూగర్భ జలాలు అడగంటడడంతో బోర్లలో చుక్క నీరు లేని పరిస్థితి దాపురించింది. గతంలోముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఈ ప్రాంతమంతా సస్యశ్యామలంగా ఉండేదని రైతులు చెబుతున్నారు. అలాగే మండల కేంద్రంలోని గుడి చెరువులో కూడా నీరు పూర్తిగా ఇంకిపోవడంతో చెరువు కింద రైతుల వరి పొలాలు నెర్రెలు బారుతున్నాయి. చెరువులో నీరు లేక భూగర్భజలాలు పూర్తిగా అడుగంటాయి. బోర్లు కొన్ని సెకండ్ల వరకే నీళ్లు పోస్తున్నాయి. దేవాదుల నీరు విడుదల చేసి చెరువులు నింపుతారన్న నమ్మకంతో వరినాట్లు పెట్టామని, తీరా నీరు రాక పంటలు ఎం డుతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. నవంబర్ నెల లో నీరు వదలగా చెరువులకు చేరిందని, దీంతో బోర్లు పోశాయ ని, అదే నమ్మకంతో యాసంగి వరి నాట్లు వేసినట్టు ఆయకట్టుదారులు తెలిపారు. తీరా ఫిబ్రవరి వచ్చినా నీరు వదలకపోవడంతో పనులు ముందుకు సాగడం లేదన్నారు. చెరువు కింద 60 ఎకరాల తరి ఆయకట్టు ఉండగా, బోర్లు అడుగంటి పెట్టినకాడికి ఎండే పరిస్థితి వచ్చింది. ఇప్పటికైనా ఎమ్మెల్యే చొరవ చూపితే కొన్ని పంట పొలాలైనా చేతికి వస్తాయని, ఆలస్యమైతే పుట్టి మునుగుడేనని రైతులు ఆవేదన చెందుతున్నారు.

కాపాడుకునేందుకు అరిగోస..

రైతులు వరి నాట్లు వేసే సమయంలో బోరు బావులు, బావు ల్లో నీరుంది. పంట చేతికొచ్చే సమయం వరకు నీరు సరిపోతుందని, కాల్వల ద్వారా గోదావరి జలాలు విడుదల చేస్తారనే నమ్మకంతో సాగు మొదలుపెట్టారు. బోరు బావులు అడుగంటి, కాల్వల నీరు వదలకపోవడంతో పంటలు ఎండపోతున్నాయి. ఒకవైపు వరినాట్లు వేస్తుండగా, మరోవైపు వేసినవి ఎండిపోతున్నాయి. రైతు భరోసా రాక, పూర్తిగా రుణమాఫీ కాక అప్పులు తెచ్చి సాగు చేసిన పంటలను కాపాడుకోవడానికి రైతులు అరిగోస పడుతున్నారు. 800 నుంచి వెయ్యి ఫీట్ల లోతు వరకు బోర్లు వేసినా చుక్క నీరు బయటకు రావడం లేదు. అప్పులు తెచ్చి రైతులు బోర్లు వేస్తుండడంతో మరింత ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. బొమ్మకూర్ రిజర్వాయర్ నుంచి కాల్వల ద్వారా గోదావరి జలాలను అధికారులు విడుదల చేయకపోవడంతో వరి పొలాలకు నీరందక, బోరు బావులు అడుగంటి పంటలు కళ్లముందే ఎండిపోతున్నా కాపాడుకోలేక రైతులు కన్నీరు పెడుతున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకొని కాల్వల ద్వారా నీరు విడుదల చేసి ఆదుకోవాలని వేడుకుంటున్నారు. ఒకరిపై ఒకరు నేనే అభివృద్ధి చేస్తున్న నేనే అభివృద్ధి చేస్తున్నామంటూ కాలం గడుపుతున్నారు తప్ప స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెల్యే కానీ ఎమ్మెల్యే పోటా పోటీగా నియోజకవర్గ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు రైతులకు నీరు అందించడంలో మాత్రం వీరిద్దరికీ సోయి లేకుండా పోయిందని రైతన్నలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు...

మూడెకరాలు ఎండిపోయింది : తలారి చంద్రయ్య, సదాశివపేట

నాకు 5.20 ఎకరాలు భూమి ఉంది. అందులో 3.20 ఎకరాల్లో వరినాటు , చొప్ప వేసిన. 20 గుంటల మేర నీరు పారుతుండగా మిగిలి న మూడెకరాలు ఎండిపోయింది. గతంలో నాటు పెట్టిన పొలం ఎప్పుడూ ఎండిపోలేదు. పక్కనే గోదావరి కాల్వ ద్వారా నీరు రావడంతో పొలం మొత్తం నాటు వేసెటోళ్లం. నాకు ఐదుబోర్లున్నాయి. అందులో రెండు ఎండిపోయినవి మరో బోరునీటిని పశువులకు, తాగునీటికి వాడుకొని మిగతాది పొలానికి పారిస్తున్నా. ఇప్పటికైనా కాల్వల ద్వారా సాగునీరందించి రైతులను ఆదుకోవాలి. అధికారులు, ప్రజాప్రతినిధులు పంటలు ఎండిపోకుండా చూడాలి...

కండ్ల ముందే వరిపొలం ఎండుతున్నది : ఎలగందుల కృష్ణమూర్తి, రైతు

రెక్కాడితే డొక్కాడని బతుకులు మావి. వ్యవసాయం చేస్తేనే కడుపులోకి నాలుగు మెతుకులు.. కండ్ల ముందే పంటలు ఎండుతున్నా యి. గుండెలు అవిసిపోతున్నాయి. నాకు ఐదు ఎకరాల భూమి ఉంది. ఎకరన్నరలో వరి వేశాను. నాకు రెండు బోర్లు ఉన్న వి. ఓ బోరు 550 ఫీట్లు, ఇంకో బోరును 350 ఫీట్లు వేశాను. రెండు బోర్లలో చుక్కా నీరు లేదు. కండ్ల ముందు వరి పొలం ఎండుతుంటే కన్నీళ్లు ఆగడం లేదు. గతంలో గోదావరి జలాలతో చెరువులు, కుంటలు నిండాయి. బోర్లల్లో ఫుల్ నీళ్లు ఉండేవి. సక్కని దేవుణ్ని పోగొట్టుకున్నాం. కష్టాలు పడుతున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది.. కరువు వచ్చింది. చెరువులు కుంటలు ఎండాయి. బోర్లలో నీళ్లు లేకుండా పోయాయి. వరి పోతే ఉరితప్పదు. ప్రభుత్వం ఇప్పటికైనా గోదావరి జలాలు విడుదల చేయాలి.

ప్రైవేట్ వీడియో ఆల్బమ్ విడుదల

నవతెలంగాణ-పరకాల

గళ్లు గళ్లు గజ్జ కట్టవా అనే ప్రైవేట్ వీడియో ఆల్బమ్ ని పరకాల సిఐ క్రాంతికుమార్ శుక్రవారం విడుదల చేశారు. పరకాల పట్టణానికి చెందిన యువకులు బొచ్చు హరీష్ సారథ్యంలో హెచ్‌డీ యూట్యూబ్ ఛానల్ లో ఈ వీడియోను అప్లోడ్ చేశారు. హరీష్ లిరిక్ రైటర్, డైరెక్టర్ గా వ్యవహరింగా, యాక్టింగ్, కొరియోగ్రాఫర్ గా అనిల్ కుమార్, యూట్యూబ్ స్టార్ నీతు కష్ణ సహనటిగా చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ కాంతికుమార్ మాట్లాడుతూ యువకులు యూట్యూబ్ అవసరం చేసుకొని అనేక రకాలుగా తమ నైపుణ్యాన్ని సమాజంలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. సమాజ చైతన్యానికి ఉపయోగపరమైన కలలు మరింత ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇనుగాల సందీప్, ఎర్ర సుధీర్, కళ్యాణ్, ప్రసాద్, శ్రీనాథ్, మనోజ్ బన్నీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు

నవతెలంగాణ-లింగాలఘణపురం

మండలంలోని చీటూరు వాగులో అక్రమంగా ఇసుక తరలించకుం డా ఉండేందుకు జెసిబి సాయంతో గుంతలు తీయించడం జరిగిందని ఎస్ఐ శ్రవణ్ కుమార్ శుక్రవారం తెలిపారు. చీటూరు వాగులోనుండి అక్రమంగా ఇసుక తరలిస్తే ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నా మని ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేసే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.